Tel 645

ORIENTAL MANUSCRIPTS LIBRARY
27 FEB 1929
MADRAS

A COLLECTION OF OFFICIAL DOCUMENTS IN THE TELUGU LANGUAGE,

CONSISTING OF URZEES AND OTHER PAPERS FILED IN COURTS OF JUSTICE,

FOR THE USE OF CANDIDATES FOR THE INDIAN CIVIL SERVICE.

COMPILED BY ORDER OF THE RIGHT HONORABLE THE SECRETARY OF STATE FOR INDIA.

BY

MAJOR T. G. M. LANE,

TELUGU TRANSLATOR TO THE GOVERNMENT OF MADRAS.

MADRAS:

PRINTED FOR THE GOVERNMENT OF MADRAS,

BY CALEB FOSTER,

AT THE FOSTER PRESS, 23, RUNDALL'S ROAD, VEPERY.

1868.

Tel 645

MAGISTERIAL PAPERS.

No. 1.

కృష్ణా డిష్ట్రిక్టు మేజస్ట్రేటు వారయినటు

మహారాజశ్రీ॥ జే॥ థార్న్ హిల్ దొరవారి

సముఖానకు

కయికలూరి డివిజన్ సబ్ మేజస్ట్రేటు పత్రి వెంకటరమణా య్య వ్రాసుకొన్న అర్జీ

డివిజన్ యిలాకా వరహాలపట్నం గ్రామమునసబు పరవ నేని కోదండరాముడు తాను స్వంతపనిమీద రేపే ఊరికి వెళ్ల రాగలందులకు కామినేని వెంకన్న బదిలీమీద 8 రోజులకు సె లవు కావలెనని కోరి క్రిందటి నెల తే 25 ది రిపోర్టు ద్వారా తె లియచేసుకొన్నాడు కాబట్టి ఆ నెల తే 28 దిలగాయతు వా ని దరఖాస్తు ప్రకారం 8 రోజులకు సెలవు యిప్పించడమయినది గనుక యీ సంగతి విన్నపించుకొన్నాను-

ది 4 యేప్రిల్ ౧౮౬౬ సం॥ — తమ విధేయుడు

మకాం అయ్యవారి రుద్రవరం — పత్రి వెంకటరమణయ్య

దస్తూరి యూసఫ్ రామునవల్లి — సె॥ సబ్॥ మేజస్ట్రేటు గుమాస్తా

No. 2.

గోదావరి డిస్ట్రిక్టు కలక్టరు వారగు మహారాజ
శ్రీ ఆర్థరు పరివేసు యిస్క్వయరు దొరవారి సము
ఖానకు

ఎర్నగూడెం తాలూకా హెడ్ పోలీసు జవాను సింగు శెట్టి సుబ్బారాయుడు వ్రాసుకొన్న అర్జీ విన్నపములు

యిదివరకు ౧౪ సంవత్సరములనుంచి నేను సర్కారు నవకరీలో నెల ౧౩-రుపాయల మెప్పున జీతము పుచ్చుకొని యేవిధమయినత ప్పాపతులు లేకుండా యుక్తముగా సంచరిస్తూ వున్న సంగతిలో యీ తాలూకా అరాంజ్ మెంటులో నానవుకరీ నిలిపివేయి అన్నము లేక బాలా యిబ్బంది పడుతూ వున్నాను - నేను కొంతకాలము వ్రాయగలను - చదవగలను గనుక దయచేసి వ్రాసుకొనేటి యేమంతే - యిప్పుడు ఖాళీగావున్న తాడిమళ్ల గ్రామ మునసఫు పేయాడా నాకు దయచేయిస్తే సర్కారు పనులు యుక్తముగా నెరవేర్చుకొంటూ వున్నాను - గనుక ఖావందులవారు రక్షించవలెనని ప్రార్థిస్తూ వున్నాను

దివ్య చిత్తానకు తేవలెను

ది ౧౧ జనవరి ఆన ౧౮౬౩ డో సం॥

సుబ్బారాయుడు వ్రాలు అనివున్నది

No. 3.

గోదావరి డిస్ట్రిక్టు మేజస్ట్రేటు దొరవారి
సముఖానకు

రాజమహేంద్రవరం తాలూకా సెకండుక్లాసు సబార్డినేటు మేజస్ట్రేటు ఆకునూరి రామస్వామి వ్రాసుకొన్న అర్జీ విన్నపం-

యేప్రిల్ ది 28 డో తారీఖున నెం ౬౩ రంన తమరు దయచేయించిన హుకుం ప్రకారం తాలూకే మజుకూరు యిలాకా మగ్గుల్ల గ్రామములో కట్టించవలసిన సత్రండుకు అయ్యే సొమ్మును గురించి యిష్టిమేటు తయారు చేయించి యిందులో సముఖముకు పంపించుకొంటిని - దాఖలు చిత్తగించి ఆ సొమ్మును కలవు యివ్వడమును గురించి చిత్తానుసారం ఆజ్ఞ దయచేయించ వలెనని ప్రార్థిస్తూ వున్నాను

దివ్యచిత్తానకు తేవలెను

ముకాం మంత్రి కమిటీవేల్ — ది/14 సొం యేప్రిల్/1862సం॥

గురువే సాము లక్ష్మయ్య — ఆ- రామస్వామి

గుమాస్తా. — స-మే

No. 4.

విశాఖపట్టం జిల్లా మహారాజశ్రీ ఆ

క్టింగ్ ప్రిన్సిపాల్ అసిష్టాంట్ గవర్నర్

ఏజంట్ దొరవారి సముఖానకు-

భీమునిపట్టం డివీజను హెడ్డుపోలీసు మద్దిరాల సుంద రరావు వ్రాసుకొన్న అర్జీ విన్నపము — ౧౮౬౦ మొదటిసం వత్సరం జనవరు ది 27 రోజు — భీమునిపట్టం

డివీజను మజుకూరు దఫేదారు కాడి గురవయ్య తమ్ముడు ది3 దేహాములో కాయిలాగా వున్నది గనుక అతన్ని చూచి రాగలందులకు నెలరోజులకు శెలవు కావలెనని తెలియపరి నాడు — యీ దఫేదారు సంవత్సరము లోగా శెలవు పుచ్చుకొని వుండలేదు — యితని గైరుహాజరులో డివీజను మజుకూరు వంగిపూడి గురవయ్య చేత యీ దఫేదారి పని ఉన్నా

కాడి అప్పడుగే చేరూజుగారు చేత బంట్రోతు పను లున్న సరఫరా చేయుచున్నాను గనుక దఫేదారు దరఖాస్తుప్రకారం నెల రోజులకు శెలవు దంతు చేయించవలసినదని గురించి యిత్తానుసారం బాధ్యున పలుకుం దయ చేయించ కోరుతున్నాను ఫిబ్రవరు నెల దిగ తారీఖునుంచి శెలవు కావలెనని దఫేదారు కోరినాడు గనుక వివర పరచినాను-

దిత్య యిత్తానుకుతెపాను

మద్దిరాల సుందరరావు

హెడ్డుపోలీసు

No. 5.

మహారాజశ్రీ కృష్ణా డిష్ట్రిక్టు మేజిస్ట్రేటు

వారి సముఖానకు

గుడివాడ తాలూకా సెకండుక్లాసు సబార్డినేటు మేజిస్ట్రేటు రాజనాల నాగభూషణం నాయుడు వ్రాసుకొన్న అర్జీ —

తాలూకే మజుకూరు యిలాకా రామాపురం గ్రా

మకములో యీనెల ది 19 తేది రాత్రి 1 ఘంటవేళ తెలగన్న 2 కో టూరు నవారీవృతు యీ యిద్దరి యిండ్లకు దొంగలు కన్న ములు తవ్వుతూ వుండగా యింటివాండ్లకు మెళకువవచ్చి కేకలు వేశేటప్పటికి దొంగలు పరారి అయినారనిన్ని సొ మ్ము యేమీ పోలేదనిన్ని దొంగలు యెవరయినది తె లియలేదనిన్ని ఆగ్రామపు కరణం రిపోర్టు ద్వారాం తె లియచేసి వున్నాడనిన్ని తాను ఆప్రదేశములకు వెళ్లి విచా రించి విశద పరచుకొంటూ వున్నానని గుడివాడ స్టేషన్ హెడ్డు కానిస్టేబిల్ యీనెల ది 22 తేదిగల సమాచారం ద్వారా తెలియచేసి వున్నాడు — సదరహీ ఆసాములను పోజరు పరుక్ష కోని విచారించి క్రమప్రకారం జరిగించవలసివున్నా న్నది — గనుక యీసంగతి ఖావందుల చిత్తానకు విశదం కాగలందులకు మనవి వ్రాసుకొన్నాను —

ది 26 యేప్రిల్ ఆ౯ ౬౬ సం||

మకాం గుడివాడ — తమ విధేయుడు

దస్తూరి మొకాబిలా చేసినది — రాయునాగభూషణం

జడ్డు లక్ష్మణశాస్త్రి గుమాస్తా — సెల సబ్ మే||

No. 6.

మహారాజశ్రీ గోదావరి డిస్ట్రిక్టు మేజస్ట్రే

టు వారి సముఖానకు

ఆలమూరి డివిజన్ ఆక్టింగ్ సెకండక్లాసు సబార్డినే ట్ మేజస్ట్రేటు జగపతిసోండ్రి వ్రాసుకొన్న అర్జీ

కావేరు కాపరస్తుడయిన పల్లారి పెదసుబ్బన్న తా యీరు పెరటి తలుపు గొళ్లెం వద్ద దొంగలు కొంచెము కన్న ము చేసి అందుగుండా లోపటి గొళ్లెం తీసి ఆవరణము లో ప్రవేశించి గాదెలక్షలు కొంత ధాన్యం యెత్తుకున్నాడం గిలించుకుంపోనే పరారి అయినారని ఆపేజి మేజస్ట్రే టు కరణములు చటరు ద్వారానున్ను ఆలమూరు స్టేషన్ హెడ్డు కానిస్టేబిల్ చార్జిషీట్ ద్వారానున్ను తెలియచేసి నారు ఫిర్యాదిన్ని పోజరలు సదరు ప్రకారమే వ్రాయిం చినారు యీనేరము జరిగిన నేరస్తులు పట్టుబడ్డప్పుగానే క్రమప్రకారం జరిగించబడవలసివున్నది గనుక యీసంగతి వి శదం నిమిత్తం విన్నపం వ్రాసుకొని యిందుల రికార్డు కా గితములు 3 న్ని సముఖమునకు పంపించుకొంటిని — దాంబి

లు విత్తగించిన కర్తలు

ది 12 జూలయి 1862 సం॥ — తమవిధేయుడు

మొకాబిలా మల్లాది — జనవరి మొండిక్ అవి

వెంకట్రామయ్య — పారసీ దస్తు ప్రవృద్ధి

గుమాస్తా

No. 7.

మహారాజశ్రీ ఆక్టింగ్ ప్రింసిపాల్

కలెక్టర్స ఏజంటు జిల్లా విశాఖపట్ణం

గారి సముఖానకు

గుడివాడ తాలూకా హెడ్డు ప్యోలలుయిసు సత్యనారాయణయ్య అనేక సలాములు చేసి 1860 సంవత్సరం నవంబరు ది 17 రోజున తాడితుర్రు మకాంనుంచి వ్రాసుకొన్న అర్జీవిన్నపములు

తాలూకా మజుకూరిలో పని చెలాయించెగలండులకు యేర్పాటు అయి వచ్చివున్న వేపారకారి జవానులలో పకదయిన తాళ్ల అప్పుడు అనేవాడు అనేక

సంగతులలో చాలా అక్రమంగా సంచరిస్తూ వున్నందున తేటు హెడ్ ప్యోలలుయిసు అమలులో చేసిన రిపోర్టు పయిని కొంతకాలము సస్పెండు కాబడి వున్నదిన్ని యిది వరకున్ను యుక్తముగా సంచరించక వున్నాడనే మొదలయిన సంగతులతో గడచిన యేప్రిల్ ది 2 రోజున నెం॥ 47 రున తమ హుజూరుకు అర్జీ వ్రాసి పంపిస్తే వానికి ఆ దఫాకు రు 1-0-0 జుల్మానా నిర్ణయించినామన్ని యిటు పయిని యిల్లా జరిగిస్తే తగిన శిక్ష చేయిస్తామని తాకీదు చేయించినామన్ని ఆనెల ది 7 తారీఖున నం॥ 43 రున ఖామందులు నాపేర హుకుం జారీ చేయించి వున్నారు యీ అప్పుడు-యీ మధ్యకాలములో అదేప్రకారం పకపని మీద పంపిస్తే ఆ ఆధారం పయిని మరికొన్ని రోజులు స్వేచ్ఛగా తిరిగి వస్తూ రావడం కలుగుతూ వచ్చినప్పుడికి కూకలు వేసి తాకీదు చేస్తూ రావడ మయినది-యిప్పుడు ఆ జవాను ఖజానా రికార్డు వగయిరా పహరామీద యీ నెలలో నిర్ణయించబడి వుండి అతని సాకిన్ విజయనగరం గ్రామమునకు యెవరితోను చెప్పకుండా వెళ్లిపోయినట్టు తలి [illegible] పహారా జవానుల వల్ల తనకు తెలియ వచ్చినట్టు

గా రాణో తఫేదారు యీనెల ది 16 తారీఖున నాపేరవ్రా
సుకొన్న అసలు రిపోర్టు యిందుతో తమ హుజూరు
కు పంపించుకొన్నాను దాఖలు చిత్తగించి యీరాజవాల్
విషయములు చిత్తానుసారం హుకుం దయచేయించవ
లెనని కోరుతాను — దివ్యచిత్తానకు తేవలెను

సత్యవాడ రామయ్య

హెడ్డు పోలీసు

No. 8.

గోదావరి డిస్ట్రిక్టు మహారాజశ్రీ మే
జస్ట్రేటు దొరవారి సముఖానకు

తుని డివిజను సబ్ మేజస్ట్రేటు మహమ్మదు అబ్దుల్
రహిమాన్ వ్రాసుకొన్న అర్జీ

కిందటి నెల ది 9 తారీఖున నెంబరున లేములవారు
జారీ చేయించిన తాఖీదు ప్రకారం 38 వ రిజిమెంటు
నేటివ్ యిన్ఫాంట్రి తాలూకు లవురొంపియరు అ
ఫీసర్లు వగయిరాలు కిందటి నెల ది 15-16 తారీఖులను

తునిలోను ఉన్నది 17 తారీఖున అన్నవరం లోను ఉన్న మకాం
చేసి ముందు మకాం అయిన ధర్మవరం వెళ్లినారు వారికి కా
వలసిన తిను బండారం సామానూ వగయిరాలు సాహెబ్బ
రీదులకు సదరు రెండు మకాములలోను స్పష్టే చేయించి
యున్నాను గనుక యీ సంగతి శ్రీమందుల చిత్తానకు జా
హీరు నిమిత్తం మనవి వ్రాసుకొన్నాను — దివ్యచిత్తాన
కు తేవలెను

సెల్వసుబ్బారావు — ది 5 డిశంబరు అనగా

మఖ్తదారు — తమ విధేయుడు

No. 9.

మహారాజశ్రీ॥ప్ర॥ఆ॥మేజస్ట్రేటు
వారి పేరను వ్రాసిన అర్జీ నకలు

1885 సంవత్సరం జూలయి 1 రోజు మకాం తన్నికోట ప
స్తి మజుకూరు కాపరస్థుడయిన బెజర్ల సుబ్బారాయుడి తా
లూకు రు-30-లు-కిమ్మతు గల జత యెద్దులను కన్నంబో
తి కాపరస్థులయిన శల్ల అప్పుడు వగయిరాలు చోరీ

చేసి గొలుగొండ తాలూకా యిలాకాలో అమ్మకము చేసుకున్నట్టున్న ఆ తెండ్లను గొలుగొండ యిలాకా గాది కన్నెలరు అనే మనిషి దగ్గర గుర్తు పట్టి తోల తెచ్చుకున్నా నన్నే మొదలయిన సంగతులతో నాలుగుదట ఫిర్యాది వాజ్యాలం వ్రాయించినందున దిల్లీ మజుకూరు నెం ౧౬౧ను ఫలకులు చేసుకొని దొంగల నిమిత్తము వారంటు జారీ చేసి గొలుగొండ పోలీసు అమీను తేదీన జరిగి యీ న్నదొంగ దితాలిద్దు సహితంగా తెలిసి దేవరుదమునకు గొలుగొండ తాలూకా హెడ్డు పోలీసు గారి పేర యీ దాఖ్తున్నవాలకి ఫిర్యాదీ వాజ్యాలమునకు నకలు యిండు తోం మలుప్రాపు చేసుకున్నాను దాఖలు ఇత్తిగించ కత్తులు -

యీ మొకద్దమాలో దొంగలు పట్టు బడ్డట్టు గానే క్రమ ప్రకారం విమర్శించి ఖాయిదా ప్రకారం జరిగించు కుంటూ వున్నాను దివ్య చిత్తానకు తెలియ వలెను

దస్తు మహమ్మదు పాట్రావు హెడ్డు పోలి

యిసు అని వ్రాసినది — నకలు

కశింకోట డివిజన్ హెడ్ పోలీసు

కచ్చేరి ఫయిలు ౧౮౫౧ మొ॥ సంఖ్య

నెం ౧౬౨ బకుకేజు

No. 10.

మహారాజశ్రీ॥ ఆ॥ ప్రి॥ అ॥

గవర్నమెంటు ఏజంటు జిల్లె విశాఖ

పట్నం గారి సముఖానకు

గుడివాడ తాణా హెడ్డు పోలీసు పనిలునె లారయిస్తూవున్న కుప్పిలి డివిజన్ హెడ్డు పోలీసు సత్యవాడ రామలింగ్యా అనేక సలాములు చేసి 1860 సం॥ మే 1 రోజున తాజితుల్లు మకాం మనిపి వ్రాసుకొన్న అర్జీ విన్నపము లు॥ తు॥

తాలూకా మజుకూరు జివార్ గాలం చెంకన్న అనేవాడికి తమకూరు జౌర్యం కనపడ్డట్టున్నుగాని కొబిలకు కలవు కాపాతనాన్ని సదరు వెంకన్న నేడు కోబి

న భీమునిపట్నమునుంచి ఉప్పాడద్వారా నావేర ప్రాశపం పించిన ప్రత్తరం యుందుతో హుజూరుకు పంపించబడవలెనది

యీ జవాబుకు ముఖాంతరం కనపర్చేహేతువను పట్టి 15 రోజులకు కలవు దలరు చేయించడం జరూరే గనుక వాండి దరఖాస్తు ప్రకారం వాండి పనిలో నేటి రోజున తాపను రాముడు అనేపేరాజు గారును ఆటుగా నిర్ణయించినాను — గనుక తాలూకా జవాను దరఖాస్తు ప్రకారం అతనికి 15 రోజులకు కలవు దలరు చేయించ వలెనన్ని అసలు జవాను హాజరయ్యే వరకు ఆ ఒప్పుకొన వాండివల్ల పని పుచ్చుకొనవలెను సాంక్షన్ యిప్పించ వలెనన్నికోరుతాను

యీ ఆ ఒప్పందే వాండు హుషారి కలవాండయినట్టు తాసీల్ దఫేదారు నాతో శిఫార్సు చేశినందున నేను అంగీకరించి ఖామందుల హుజూరుకు యీ వయినం జాహీరు చేశినాను అసలు జవానుకు లవ్పనేటి రోజుల గాయితు ది 15 రోజు వరకు అప్పుడు

స్వాధీ గనుక ఎన్నపం చేశినాను — దిర్వ్యబత్తానకు తేవతెను.

యిరుగ్గాషినేట్ సత్యవాదరామయ్య

మాంకేళ్లమల్లయ్య పేంఙ్ఞపోలయిపు

పెంతిసు ముద్దర్నారు

No. 11.

ముహారాజశ్రీ గోదావరి డిస్ట్రిక్టు

జాయింటు మేజస్ట్రేటు వారి

సముఖానకు

రామచంద్రపురం తాలూకా సబ్ మేజస్ట్రేటు కామఖవరప్ప నేషయ్య వ్రాసుకొన్న అర్జీ—

అలమూరు సబ్ మేజస్ట్రేటు కోరినప్రకారం కలాలు ఖానా బట్టల వయినం తెలిశే జాపితా యక్స్ప్రెస్సు వెంటనే పంపించక ఆలశ్యము చేయుటవలన కారణం తెలియ చేయ వలశినదని తిండటి నెల ది 25 తారీఖున నెం 307 రున తేటు సబ్ మేజస్ట్రేటు వేర హుకుంనామరు చేయించి వున్నారు

యుండడను గురించి విచారిస్తే సదరహీం చూపితాంగ యిరు విలిలనూం పడకవేత పెత్తితించి కనుక్కోని ది 13 ఆగష్టు తేదిని లియుక్‌స్ట్రాత్తు వార్లయుంచి పంపించ బడ్డట్టున్న అందువల్ల సెంబెం త్రాలశ్యాకు యినట్టున్న తెలియువస్తున్నది గనుక యీసంగతి విశదం నిమిత్తం మనవి వ్రాసుకొన్నాను — దివ్య చిత్తానకు తేవలెను

ది 27 అక్టోబరు 1860 సంలు   కాలు సేషయ్య

మకాం త్రానక్షారావు   సెలసల మేజిస్ట్రేటు

కాలు వెంకటప్రాళ

శిరస్తాదారు

No. 12.

కృష్ణాడిస్ట్రిక్టు మేజిస్ట్రేటు దొర

వారి సముఖానకు

కల్లూరు డివిజను శకండు క్లాసు సబు మేజిస్ట్రేటు పత్రి వెంకటు రమణాంయ్య వ్రాసుకొన్న అర్జీ—

డివిజను యిలాకా ప్రాంతు మత్రిశి వారు ఫరా

వందుని పేటలో యీనెల తే 23 ది రాత్రి కోమటి కనగర్ల కామన్న తాలూకు దుకాణపు గది యింటి తూర్పున యిద్ద గోడకు గణం పైరుగు, పాతికె గజం లోతు, కలకన్నం తవ్వి చోరులు వెళ్లి ప్రాయింవట్టున్న, లోపలకి ప్రరాగా కన్నం పడనట్టున్న, సెంద్దు రేమి పోనట్టున్న కామన్న భార్య ప్రదంతాణ చూస్తే కన్నం కనపడ్డందుకు తమతో చెప్పితే పరీక్షింవగా కన్నం లోపలకి పడనందున యింట్లోకి దొంగ వచ్చి సెంద్దు పట్టుకొని పోనట్టు తెలుస్తున్నదని అగ్రారు మునసపు న్ను పోలింయిసు ఆఫీసరున్న సమాచారం తెలియు చేశి వున్నారు,

మాలుకు దారు కామన్న బందరుకు వెళ్ళి వున్నట్టు తెలుస్తున్నది కాబట్టి రప్పించి విచారించి వెనుక మంచి విశద పరుచు కొంటూ వున్నాను—

మకాం కైకలూరు   తమ విధేయుడు

ది 29 జనవరి — ౧౮౬౦ సంలు   పత్రి వెంకట రమణాంయ్య

మొకాబలా   సెలసబుమే-

లకుఫ్ రాఘవ పిళ్లా
గుమాస్తా

LIBRARY

No. 13.

మహారాజశ్రీ విశాఖపట్నంజిల్లాఅసి
స్టాంటు మేజస్ట్రేటు వారి సముఖానకు—

కొత్తల గ్రామ పోలీసు కరణములు వ్రాసుకున్న
రిపోర్టు

కొత్తల ౧వారు పోలిరెడ్డి పాలెం కాపురస్థురాల
యిన శివమోంతి కన్నాయి భార్య అప్పమ్మ బలవన్మర
ణమును పొందిన మొకద్దమాలో ఖయిదే అయిన సద
రు కన్నాయి యొక్క ప్రవర్తన యెటువంటిది అయిన
ది తెలియచేయు వలసినది అని సర్వసిద్ధి తాలూకా
అస్టింగు హెడ్డు పోలీసు వారు సెలవు యిచ్చి
నందున మేము మనవి వ్రాసుకునేది యేమనగా—

సదరు కన్నాయి సుమారు యిది వరకు—
౧౫ సంవత్సరముల క్రిందట దుప్పితూరు గ్రామమునుంచి
పోలిరెడ్డి పాలెం గ్రామమునకు కాపురం వచ్చి అలగా

యుతు వున్నాడు వీడు వేజపాలెం వగయిరా గ్రామాందు
లలో వడ్ల కమ్మర పని చేసుకొని అందువల్ల కాలక్షేపం చే
స్తూ వున్నాడు గాని దుర్మార్గ ప్రవర్తన కలవాడై అ
యుక్తపు సంగతులు యిదివరలో యెప్పుడు జరిగించి వుం
డలేదు కనుక యీ వయినం చిత్తానకు విశదం నిమిత్తంము
నవి వ్రాసుకొన్నాము చిత్తగించవలెను

దినం ౧౫ మే ౧౮౭౮ సం॥ మిరాశీదారు—గాందెనరసిం
హులవారలు—గ్రామపోలి
యసు ౧గా ౧వెంకటాద్రి(సంతకం) యిసు-కాళ్ల-వెంకునాయుడు నిశాని
మద్దిరారు దిల్ ఖాస్—శేషగిరిరావు
ఆ—కౌంత్ పోలీసు

No. 14.

మహారాజశ్రీ ౧ అ ౧ ప్రి ౧ అ ౧ గవర్నరు
మేజంటు జిల్లా విశాఖపట్నం గారి సము
ఖానకు —

గుడివాడ రాణా హెడ్డు పోలీసు పనులు చె

లాయిపుస్తా ప్రస్న కుప్పిలి వివీర్జ పేండ్యు ప్రోలయి
సు సత్యవాడ రామయ్య అనేక సలాములు చేశి 1860సం
॥ మే 31 రోజున మకాం తాడితుర్రు నుంచి వ్రాసుకొన్న
అర్జీ విన్నపము —

తమ కోర్టుకు కష్టల్లు రాబడిన కాగ్ని మజ
కూరు నయిన్ 1860 సం॥ నెం 86/87 బలన్ కేసులతో
పంపించినటువంటిన్ని కాగ్ని మజుకూరులో నవ్వుకర్తే చేస్తూ
వుండటానకు యేర్పాటు అయిన వేపాడ కాగ్ని జవా
నులలో వరదయినటువంటిన్ని మహమ్మదుపాషాశేను అనే అ
సామి - తతిమ్మా జవానితో కూడా కాగ్నిలోకి రావల
శిన పనికి ఆ తెప్పున రాలేదు - వాడు యేమయినాడనిన్ని
సంబళ్లతో వెళ్లి తిర్గి హాజరయిన గుడ్డాల రామస్వా
మిని దర్యాప్తు చేశ సంతల్లో ఆ జవాను ఖామందు
ల హుజూరున పని చేసుకొని వారం రోజులకు శ
లవు పుచ్చుకొన్నట్టు తనతో చెప్పి వెళ్లి పోయినాడ
న్ని యీ సంగతి నిజమయినట్టు తమ ఆఫీసు తఫేదారు
సైతు జాఫరు కూడా చెప్పినట్టున్ను, నాతో జవాబుచె

ప్పినాడు,

యీ ప్రకారం ఖామందులు శలవు దయచేయిం
చినమాటు వాస్తవమయిన మొదల యిందుకు హుకుం ద
యచేయించి వుండురనిన్ని, ఆ తెప్పున హుకుం కా
నందున యీ జవాను చెప్పిన దయినమందు వాస్తవము గా
దనిన్ని ఖావిందుల హుజూరుకు జాహీరు చేశినా
ను, యిత్తాను పొంకం హుకుం సర్కారియించ కర్తలు వి
న్యయిత్తానకు తేవలెను

యిం॥ మార్కెళ్ల మల్లయ్య　　సత్యవాడ రామయ్య
ప్రోలేసు మద్దిశ్వార　　పెండ్యాల ప్రోలయిసు

No. 15.

మ॥రా॥ కృష్ణా డిస్ట్రిక్టు మేజస్ట్రేటుదొ
రవారి సముఖానకు

బందరు తాలూకా సెకండు క్లాసు సబార్డినేటు మే
జస్ట్రేటు పేటరు జింహు వ్రాసుకొన్న అర్జీ —

తాలూకా యిలాకా మోపిదేవి కాపరస్థులయి

న మహాదాసు సుబ్బన్న యింటికి వుత్తర వయిపున వెడ్తెల్లా

వుమ్మతేడి నరసాయి కట్టుకున్న తాటి ఆకుల యిల్లు

యీనెల ది 16 తారీఖున సాయంత్రం 3 గుంటల వేళ తగ

లపడి పైరాయిన దన్ని వుమ్మతేడి అప్పు తగలపెట్టినట్టు

వ్రాసు ఫానముగా వున్నదని ఆ గ్రామమునసబు రిపో

ర్టు వ్రాశి ముద్దాయీని తనతావుకు పంపించినందున తా

ను విచారించినంతలో అది తగలపెట్టినట్టు రుజువు కను

పడ లేకున్నది ఆ యింటిలో రు 16—12—0 ల కిమ్మతుగ

ల సామాను పైరాయిన దన్ని వల్లపల్లి స్టేషన్ ఆఫీసరు

రిపోర్టు ద్వారా తెలియవచ్చినాదు గనుక యీ సంగ

తిని విశద పరచుకొన్నాను — దివ్యచిత్తానకు తేవటమైనది

ది 28 యేప్రలు 1866 సం౹౹ తమ విధేయుడు

మకాం బందరు పి - డీంసు

మొకాంబిలా బల్లర లక్ష్మయ్య సెషనుమే

గుమాస్తా

నెం౹ ౨౨౩ **No. 16.**

సర్కారు రాజశ్రీ గోదావరి డిస్త్రిక్టు ఆ

క్టింగు జాయింటు మేజిస్ట్రేటు దొరవారి

సముఖానకు—

రామచంద్రపురం తాలూకా సెకండు క్లాసు సబు

మేజిస్ట్రేటు రామచంద్రపు శేషయ్య వ్రాసుకొన్న అర్జీ—

తాలూకా మేజిస్ట్రేటువల్ల తీర్మానించబడే కేజు

లలో ముద్దాయీలకు విధించే ఖయిదు 5 రోజులకు

పయిగా వున్నట్టయితే అటువంటి ఖయిదీలను జిల్లా

జయిలుకు పంపిస్తూ వుండే లాగు ఆన 1862 సం౹౹

యేప్రిల్ ది 28 తేది గల 113 నెంబరు హుకుంలో వుదహ

రించబడి వున్నది

అందుకు దరిమిలాను ఆన 1862 సం౹౹ జూలా

యి ది 21 తేది 1150 నెంబరున గౌర్నమెంటువారు జారీచే

సిన వుత్తరువల్ల నెల రోజుల లోపల ఖయిదు విధించే

నేరస్థులను తాలూకా జయిలులోనే వుంచడముకు

అభ్యంతరం లేనట్టు తెలియవస్తూ వున్నది షరేకదాం

ట్లా ఖయిదీలను వుంచడముకు తగిన ప్రవేశం అనగా
కొట్టు యీతాలూకా కచ్చేరిలో వుంచి వున్నది గనుక స
దరు గౌర్నమెంటు ఆర్డరు ప్రకారం నేను అములు జ
రిగించ వలసినదో లేక సాబిక్ //3 నెంబరు హుకుం అ
భిప్రాయమునే అనుసరించ వలసినదో ఆ వివరం హు
కుం ఫర్మాయించగల కర్తలు   ఖత్తానకు తేవతెను—

మకాం ద్రాక్షారామం   కాకుళవరపు శేషయ్య
ది 30 అక్టోబరు ౧౮౬౫ సం॥ సె॥ స॥ మేజిస్ట్రేటు
(సం) జూలూరు వెంకట్రావు
శిరస్తాదారు

No. 17.

మహారాజశ్రీ కృష్ణా డిస్ట్రిక్టు మేజిస్ట్రే
టు వారి సముఖానకు

బందరు తాలూకా సెకండు క్లాసు సబార్డినేటు మే
జిస్ట్రేటు పీటర్ టీంసు వ్రాసుకొన్న అర్జీ—

యింజినీరు యిలాకాను కూలి పనులు చేసే జ

నమున్ను వాండ్ల పనిముట్లు వగయిరాలనున్ను వల్లూరు
జమీందారుగారి యిలాకా మనుష్యులు అక్రమముగా తీ
సుకొని పోయినారని యింజినీరు శాఖవారు వ్రాయుటి
న విషయములో విచారించి రుజువును అనుసరించి అము
లు జరిగించి పర్యవసానం రిపోర్టు చేయవలసినదని పో
యిన సంవత్సరం ది 9 ఫిబ్రవరి తారీఖున దయచేయించిన
నె 23రు హుకుం ప్రకారం ఫిర్యాదీలు సాక్షులు ము
ద్దాయీలను విమర్శించి నంతలో యీదావాకు రుజువు
లేనందునతో కేవలం అయిందా సరకారు పనులకు అభ్యం
తరం కలగ చెయ్యకూడదని ముద్దాయీలకు తాకీదు చే
యించినాను గనుక యీ సంగతిని విశద పరచుకొన్నాను—
—దివ్య ఖత్తానకు తేవతెను—

ది 28 ఏప్రిల్ 1866 సం॥   తమ విధేయుడు
మకాం బందరు   పి. టీంసు అని ఇంగ్లీషు దస్తరువున్నది
దస్తూరి బిల్లర లక్ష్మయ్య   సె॥ స॥ మే—
గుమాస్తా

No. 18.

మహారాజశ్రీ గోదావరి డిస్ట్రిక్టు మేజస్ట్రే
టు వారి సముఖానకు-

రామచంద్రాపురం తాలూకా సెకండు క్లాసు సబ్ మేజస్ట్రేటు కాళ్ళ శేషయ్య వ్రాసుకొన్న అర్జీ—

యీ తాలూకా వాకాడ కాపురస్థుడయిన మారెళ్ల ముసలడు నా యెదటికి హాజరయి తనవల్లనున్ను వెంటి పాటి పాపిగాడి వల్లనున్ను ఆగ్రామ మేజస్ట్రేటు అడబాల సత్యలింగ్యా పదిహేను రోజులకింద రు/½ జురిమానా కింద పుచ్చుకొని వున్నట్టు ఫిర్యాదు చేసినందున రికార్డు చేసి. పెహరిస్తు ప్రకారం ఆ బాబతు కాకితములు యిందుతో పంపించు కొన్నాను దాఖల్ చిత్తగించ కర్తలు—

అందువల్ల చూస్తే మాలవాండ్లు వాండ్లలో వాండ్లకు కల సంబంధములయిన వివాదముకల్ల వుండుట చేత ఆయిలాకాలో గ్రామ మేజస్ట్రేటు ప్రవేశించి రు-1-8-0 జురిమానా కింద వసూలు చేసినట్టున్ను ముసలడు నావద్ద ఫిర్యాదు చేసిన తరింవలాను ఆ పయికం బకీలుతో నా కచ్చేరికి

పంపించినట్టున్ను కనుపడుతున్నది - తాను అక్రాజము చేసినదికద్దని విల్లేజి మేజస్ట్రేటు ఒప్పుకొంటు అప్రతూం తనతెలివి తక్కువకు క్షమించమని కోరినాడు ఫిర్యాది ముసలడు రు-0-8-0-న్ను పాపిగాడు రు-1-0-0 న్ని దాఖలు చేసి వున్నారు - తన పయిందాకం సంబంధములేనిపనిలో గ్రామ మునుజుమాని ప్రవేశించడం కూడని పనిగా వున్నది గనుక ఆ విషయములో యి- అతనికి రు-2-0-0 న్ను మాహే విధించుటకున్ను నా కచ్చేరికి రాబడియున్న రు/½ మొదటు చెల్లించి వున్న వాండ్లకు వాపసు చేయించుటకున్ను హుకుం ఫర్మాయించ కర్తలు

విల్లేజి మేజస్ట్రేటు బుద్ధి తక్కువచేత యీ పయికం వసూలు చేసినాడేగాని స్వప్రయోజనం నిమిత్తం పుచ్చుకొన్న పయికం మునివట్టు నాకు తోచలేదు గనుక విశదం నిమిత్తం వ్రాసుకొన్నాను -

ముకాం ద్రాక్షారామం   తమ విధేయుడు

ది 30 నవంబరు 1862 సంవత్సరం   కాళ్ల శేషయ్య అని వున్నది

బా|| వెంకటాద్రి దస్తూరి   సెకండ్ సబ్ మేజస్ట్రేటు

No. 19.

మహారాజశ్రీ కృష్ణా డిస్ట్రిక్టు మేజస్ట్రేటు

వారి సముఖానకు

కైకలూరు డివిజను 2 క్లాసు సబార్డునేటు మేజస్ట్రేటు పత్రి వెంకట రమణాయ్య వ్రాసుకొన్న అర్జీ-

పెరికెగూడెం కాపురస్థులయిన గోపల కులస్థులు కట్టా శేతి- వరసా అప్పి, అనేవాండ్లను అప్పి పెనిమిటి అయిన వరసా లక్ష్మిగాడు యీనెల తే 20 దిని కోత కత్తితో పొడిచి నరికినాడనిన్ని ఆనేరం ఆ తారీఖు సాయంత్రం 4 ఘంటల వేళ జరిగించి లక్ష్మిగాడు పారిపోయినాడనిన్ని ఆ తారీఖున వ్రాశిన ఆగ్రామమునసబు యొక్క రిపోర్టు తే 25 ది సాయంత్రం 3 ఘంటలకు చేటు జవాను 72 వ నెంబరు గాలబుఖాను వల్ల నాకు అందినందున తక్షణం నేను బయలుదేరి పెరికెగూడెం గ్రామముకు వెళ్లి గాయములు తగిలిన శేతిని, అప్పిని, యిరువాఙ్మూలములు పుచ్చుకొన్నాను - శేతికి యెడమవైపున మెడమీద అంగుళం పొడుగు అర అంగుళం లోతు గాయం 1

తలమీద ఆవైపునే అంగుళం పొడుగు అర అంగుళం లోతు గాయం 1 అయినది. అప్పికి కుడిభుజంమీదనరుకు అంగుళం పొడుగు అర అంగుళం లోతుగలది తగిలినది- కట్లు కట్టి వున్నవి విప్పిస్తే తిరిగీ కట్టేవారు లేరు అయితే విప్పించక జరగదు - గనుక ఆసుపత్రికి తీసుకొనివెళ్ల వలశినందుకు తెలియచేశి మనుష్యులను యిప్పిచ్చినాను - నేరంచేశిన లక్ష్మిగాడికి వారంటు చేశినాను. యింకా పట్టుబడలేదు - పట్టుబడగానే విచారించి పర్యవసానం జాహీరు చేసుకొంటున్నాను ఫిర్యాదీలు అయిన శేతి, అప్పి, యొక్క గాయముల స్థితినిగురించి సర్టిఫికేటు పంపించవలశినందుకు హూడాప్సరు గారికి తెలియచేశినాను. గ్రామమునసబు రిపోర్టు ఆలస్యంగా పంపించిన సంగతినిగురించిన్ని నేరస్థుణ్ణి వెంటనే పట్టుకొనక పోయిన సంగతినిగురించిన్ని విచారించి విశద పరుచుకొంటూ వున్నాను

1866 సం॥ ది 26 యేప్రల్ — తమ విధేయుడు

కైకలూరు — పత్రి వెంకట రమణాయ్య

సె॥ స॥ మేజస్ట్రేటు

నెం 99

No. 20.

మహారాజశ్రీ విశాఖపట్ణం జిల్లా ప్రింసిపల్

అసిస్టంటు గవర్నర్స్ యేజెంట్ వారి సముఖానకు

వేపాడ తాలూకా కేంశ్మ ప్రొంతేసు దుగిరాల కొండయ్య అనేక సలాములు చేసి 1860 సంవత్సరం నవంబరు ది 11 తారీఖున లక్ష్మవరప్పకోట మకాంనుంచి వ్రాసుకొన్న అర్జీ విన్నపములు

తాణా యిలాకా కాశీపురం గ్రామములో యెమ్మిరెడ్డి పల్లి నరసరాజు యింట్లో యీ లోపలయినంజరగబడ్డదన్న కన్నపు దొంగని గురించి తాణా యిలాకా వేపాడ గ్రామములో మకడాన బినప్రాంతిగాడి యిల్లు శోధా కాలమందు వాడి యింట్లో దొరకబడ్డ మూడు మూళ్లు జానెడు పొడవు గల నీకు తావి పంచముక్క ఆఫీసులో వుంచిఉంచరయున దనిన్ని అప్పట్లో సదరు పోతిగాడు పట్టుబడ లేదనిన్ని పట్టుబడగానే క్రమప్రకారం జరిగించెద మన్నతూ వున్నదనే మొదలయిన సంగతులతో యీ నెల ది 1 తారీఖు గల నెం 132 అర్జీ ద్వారా చా

హారు చేశియున్నాను - సదరు బిన పోతిగాడు యీ నెల ది 9 తారీఖు సాంయంత్రముకు హాజరయి నందున వాణ్ణి విమర్శించినంతలో నేరముకు యికరారు పడలేదు

అయితే పంచముక్క తనది అయినందుకు సాక్షులను కోరి ఫిర్యాది వాఙ్మూలము వ్రాయించ గలందులకు హాక్షదారు అయిన సదరు నరసరాజుకు తక్షణం సమ్మను చేసి సాతేర్ల గ్రామముకు తాణా జవాను గండి లక్ష్మయ్యను పంపించినంతలో సదరు నరసరాజు సాతేర్ల గ్రామములో హాజరు లేదనిన్ని గ్రామాంతరం వెళ్లినాడనిన్ని యే గ్రామముకు వెళ్లినది తెలియు లేదనిన్ని వారి యింటి వద్ద తెలిశినది యీ నెల ది 10 తారీఖున సదరు కాశీపురం గ్రామం కరణం నాయుడులు వ్రాసుకొన్న చీటీ సదరు జవాను దాఖలు చేశినాడు -

ఫిర్యాది హాజరు లేనిది అనంతర గ్రంథం జరిగించడముకు వల్లనయి వుండలేదు - పైభోగట్టా వల్ల సదరు ఫిర్యాది హుజూరుకు వచ్చి వున్నట్టు ఆలోచించగా తెలిశినది గనుక అజ్ఞావచ్చిన యెడల ఆ అసామీ త్వరగా

నా ఆఫీసుకువరబరతర్ఫ్ లాగు తాకీదు చేయించి పంపిం
చగలందులకు ప్రార్థిస్తున్నాను—

౧౮౭౦ వెన్నూరు రామయ్య, దివ్యలింగ్త్రానకు దేవతాను
ఆ॥ పోలీసు మత్తర్దారు, దస్తతు కొండయ్య పేష్కు
పైంలయిసు - అనిస్పష్టి

No. 21.

మహారాజశ్రీ కృష్ణాడిస్ట్రిక్టు మేజస్ట్రే
టుగారి సముఖానకు

కాంకుమాను డివిజన్ సెకండుక్లాసు సబార్డినేటు
మేజస్ట్రేటు అనికింగరాజు రామశాస్త్రులువ్రాసుకొ
న్న అర్జీ—

డివిజన్ యిలాకా పొన్నూరు కాపురస్థుడయి
న అవ్వారి బాపిశెట్టి యింటిలో యీసంవత్సరం-
మార్చినెల ది 19 తారీఖున చోరులు కన్నం వేసి-రు-
870-4-౯ల కిమ్మతుగల సామాను చోరీ జరిగించి
నట్టు అక్కరకు రిపోర్టు వగయిరాలు రాబడ్డవి—

అందుకు పైంలయిసు వాడు పట్టి హాజరు చేసిన యీనా
ది వాండ్లయిన ఎరుకలి, పానకాలు, సుబ్బి, వేరి, బాపట్ల ల
క్ష్మడు,అనే సదరహీనలుగురిలో వేరి అనేది తన కొడుకు అ
యిన వీరాసామిగాడు, ఎరుకలి,అంకడు, యంచేటి వెంకట
సామి, బాపట్ల లక్ష్మడు, వీండ్లు నలుగురున్ను సదరహీ బా
పిశెట్టి యింట్లో చోరీచేసి వస్తువులు దొంగిలించినట్లు చెప్ప
డమే గాక యీచోరీ జరగక పూర్వం అయిదు రోజు
ల క్రిందట రేపల్లె తాలూకా యిలాకా చందవ్రోలు
కివారు రెడ్డిపాలెంలో వకరెడ్డి సంసారి యింట్లో వక
రోజు రాత్రి జొరబడి కంచు కంచము వకటిన్ని, యిత్తడి
లబ్బిచెంబు వకటిన్ని, తెత్తుకవచ్చినట్టున్ను యీవస్తువు
లు యేమి, పెన్నూరులో చోరీచేసి తెచ్చిన సొమ్ము యేమి,
నిడుమోలు కాపురస్థుడయిన పావులపాటి అబ్బాయి అనే
తని యిచ్చినట్టున్ను రెడ్డిపాలెంలో దొంగిలించుకవచ్చిన కంచు
కంచెంకింద అబ్బాయి రెండు రూపాయీలు యిచ్చినట్టు
న్ను వ్రాయించినది,

సదరహీ అబ్బాయి యిల్లు శోధాచేస్తే బాపిశెట్టి తాలూ

కు చోరీపోయిన వస్తువులలో కొన్ని రవిక గుడ్డలున్ను, రెడ్డి
పాలెంలో చోరీ అయిన బాబతు కంచెం, చెంబున్ను పట్టు
బడ్డవి. రెడ్డిపాలెం అనే బవనంవారి పాలెం కాపరస్థుడయిన
కలమొంట కొంటప్ప అనే రెడ్డి సంసారి పరిజరయి తన యిం
ట్లో రాత్రివేళ తలుపు దగ్గిర వేశివుంచగా చోరులు త
లుపు నెట్టి యింట్లోకి చొరబడి రు-9-4-0 ల కిమ్మతుగల
సదరహీ కంచెం, చెంబు, యెత్తుకపోయినారని, యిప్పు
డు పట్టుబడ్డ కంచెం, చెంబు, తనవేనని వ్రాయించి రుజువు
న్ను యిచ్చినారు. యీ నేరం చేశినందుకు యిప్పుడు హా
జరు వున్న చాపల్లె లక్ష్ముడనే యెరూనాది వారు తామున్ను
పొన్నూరులో చాపిశెట్టి యింటికి కన్నంవేశిన ఎకశిరి, వెంకడు,
తుమ్మా వీరాసామి, రొండేటి వెంకటసామి, కలిశి చోరీచే
శినట్టు యొకరారయి వున్నారు- యీనేరం జరిగిన స్థల
మేమి, సొమ్ము పట్టుబడ్డ స్థలమేమి, రేపల్లె తాలూకా యిలా
కా, అయినందున యిది ఖామందుల వారు ఫయిసలు
చెయ్య తగిన దయివున్నది-

అయితే యీకేసు పొన్నూరులో జరిగిన చోరీనే

రం విచారణలో బయలుపడ్డది. యీ రెండు నేరములు
న్ను సదరహి యెరూనాదుల వల్లనే జరగబడ్డట్టు కనుపడు
తున్నది. పొన్నూరులో జరిగిన నేరము సెషన్ కోర్టుకు కమి
టు చెయ్యవలశినదయి వున్నందున దానితో కూడా స
దరహి బవనంవారి పాలెంలో జరిగిన చోరీనేరం కేసు కూ
డా పూర్తి చేశి కోర్టుకు కమిటు చెయ్యవలెనో, లేక ఖా
మందుల వారి విచారణా నిమిత్తం యీకేసు విడదీశి సముఖ
మునకు పంపించవలెనో సంశయం కలగ చేస్తున్నది గనుక
తమరు కటాక్షించి యేప్రకారం జరిగించవలశినందుకు
న్ను ఆజ్ఞ దయచేయించవలెనని ప్రార్థిస్తున్నాను- ది
వ్యచిత్తానకు తేవలెను---

ది 26 యేప్రల్ 1866 — తమ విధేయుడు

ముకాం॥ పొన్నూరు — అ॥ రామశాస్త్రులు

మొకాబిలా — సె॥ సబ్॥ మేజిస్ట్రేటు

యిం॥ పద్మనాభయ్య

గుమాస్తా

No. 22.

మహారాజరాజశ్రీ కడపజిల్లా మేస్త్రేటు వెబ్స్టర్

బర్కు దొరవారి సముఖమునకు

శిద్ధవట్టం తాలూకా హెడ్డుపోలయిసు పేనుగొండ రామరావు వ్రాసుకొన్న మనవి—

తాలూకా మజుకూరు బుక్కాయపల్లె గ్రామం పోలయిసు నాకపత్తెడి అనేవాడు యీరోజు పగలు ౫ ఘంటలకు నాకు అందచేసిన రిపోర్టులో యీశు-౧౦లకు సరి, అయిన ఆగస్టు నెల తా ౨౯ తేది రాత్రి మజూరు ౧౨ ఘంటల కాలమందు తనయింటికి ౩౦ మంది గుంపు దొంగలు దివిటీలు పట్టుకొని వచ్చి తన్నున్ను తన మేనమామను ఆడవాండ్లను కాళ్లు కొట్టి కట్టివేసి తన యింట్లో వున్న యావదాస్తిని దోపు చేసుకొని తీసుక పోయినారనే మొదలయిన సంగతులు సమూదు చేసుకొనవుండేటందున ఆరిపోర్టు యొక్క నకలును యిందులో వుంచినాను యీనేరస్థులను పట్టుటకు గాను తాలూకా మజుకూరు సరిచేస్తున్న పోలయిసు దఫేదారు షంషద్దీను వగయిరాలను తక్షణము

రవానా చేసి యిందుల విమర్శ నిమిత్తం నేనున్ను ఆగ్రామానకు వెళ్లుతున్నాననే సంగతి ఖత్తానకు వేడ్కొంటాంగలందుకు మనవిచేసుకొంన్నాను. నేను ఆగ్రామానకు వెళ్ల దోపుడు పోయిన మొత్తం వగయిరా సంగతులను గురించిన్ని ఆనేరస్థులు లేతటయిపులపారు అయ్యిందిన్ని నీర్యాది వగయిరాలను దొంగలు కాల్చినందువల్ల అయిన గాయములను గురించిన్ని వివరముగా మనవిచేసుకొంటున్నాను— ఖత్తగించవలెను

౧౮౬౦ సంవత్సరం ఆగస్టు ౨౯ తేది

మకాం. శిద్ధవట్టం

No. 23.

మహారాజరాజశ్రీ కడపజిల్లా అ౹ సిస్టేంటు మేస్త్రేట పక్షర బర్కు దొరగారి సన్నిధికి......

కదిరి తాలూకా అ౹ సిస్టెంటు పోలయిసు నీలకంఠరావు అనేక సలాములు చేసి వ్రాస్తున్న అర్జీ యేమంటే—

తాలూకా మజుకూరు యినగలూరు మజరా మిట్ట

పల్లెలో వుండే సంగాల రామజీ అనేవాణ్ని ఆగ్రామం
లో వుండే కోమటి ఛత్రసాల వెంకన్న వగయిరా 6 గురు
కలిశి ఆగ్రామ యిలాకా పెద్ద కొండపల్లి ఖూనీ చేశి క
ళేబరం రూపు తెలియకుండా కాలబెట్టారనే సంగతిలో వి
దే విచారణావల్ల సదరు చినవెంకన్న వగైరా 6గురి పై
ని యీనేరం రుజువు వున్నట్టు తోచి క్రమ ప్రకారం ఆ
సాములను లవాజిమాతో కూడా కడప సబుక్రిమినేల్ కో
ర్టుకు రవానా చేశి ఆ బాబతు లవాజిమానకళ్లున్ను ఆ౹
జాయింటు మేజస్ట్రేటు వారి వద్దికి పంపించి సంగతి చిత్తాను
కు వేడ్కొని మెరకు ఆ బాబతు రిపోర్టు నకలు యిందులో
బిడాయించుకున్నాను చిత్తగించవలెను —

బితారీఖు చందు 7 మాహె జూనై
1860 సంవత్సరం కదిరి— రు జువ్వేలకంఠరావు
ఆ౹ హెడ్డుపోలీసు
అని మహారాష్ట్రులనిలో వున్నది—

No. 24.

కడప జిల్లా మేజస్ట్రేటుగారి సముఖమునకు—

కడప తాలూకా మేజస్ట్రేటు మేస్తరు ఆర్ జివారదు
సాహెబు వ్రాసుకున్న అర్జీ యేమనగా—

తాలూకా మజుకూరు తాడిగొట్ల గ్రామస్థులు త
త్రేరిశి అంపించివున్న జేవాకసు బింగ కొమ్ములు తెను
ముసు గురించి వాయిదా తోటి యిస్తిహారును యిప్పిం
చినందుకు ఆ వాయిదా ప్రకారం దాని మాంతకులు
హాజరు కాక పోవుటచేత సదరు తెనుములను యేలం
వేయించడంలో తాలూకు మజ్కూరు చినమాచంపల్లె
వెంకటసామి అనేవాడు రు 6 లకు జాస్తి సవాలు చేశినం
తట సదరు తెనుములను బాలతె నెలను / తేదిన వానికి
యిప్పించి ఆయివజు వసూలు చేశి మేతఖర్చు సం
మృంధం రు-0-8-6 తొమ్మిది అణాల ఆరుపైసాలు పో
గా తతమ్మా రు 5-7-6 లు గవ్వనరు మెంటు వారి జమ
కు సదరు తేదిన దాఖలు చేయించి వున్నాను—

యీనెల చం 4 తేదిన పాతకర్జుమిసల్ దాఖలా

కిధకటం నాగిరెడ్డి కచేరికి వాలిజలయి సదరు తెమనకు
వనది అయినట్టు దావా వరుస్తూ తెమనమును తాస్తూ
వున్న శెట్టి గురువప్ప మాల వెంకటపతిగాడు యీ యిద్దరి
సాక్ష్యం కోరి సదరి హాకింవల్లమహాజరు చేశినందున్ను వార్లను
విచారించడంలో సదరు తెమను ఫిర్యాది నాగిరెడ్డిది
అయినట్టు దృఢంగా వారు చెప్పినందున్ను సంగతి చిత్తా
నుకు కృతం మొదలు మనవి చేస్తూ యిందుకు సమ్మంధించి
న ఫిర్యాది నాగిరెడ్డి వగైరాలు వ్రాయించిన వాంగ్ము
లాలు 3 యింన్ను చిత్తాయింటు కున్నాను. కాబట్టి
గవునరు మొంటువారి జమకు దాఖల్ చేయించి వుండే
రు 5-7-6లు యీ దావావారుకు యిప్పించే విషయం
లో ఆజ్ఞ అయిన ప్రకారం వర్తిస్తూ వున్నాను—

తం 14 మారెంబరు న్న 1862 సం॥రం
మొకాం కడప—————————

త॥ సైరాంసుబ్బరాయ గుమస్తా

No. 25.

మహారాజశ్రీ కడపజిల్లా మేజస్ట్రేటు గారికి.

ముఖ్యమునకు

రాజంపేట తాలూకా అసిస్టెంటు మేజస్ట్రేటు రామశింగు అనేక సలాములు చేశి వ్రాసుకున్న అర్జీ తేమంటే—.

తాలూకా మజుకూరు మాతెమా ప్రకారం గ్రామ ముకనపుయీ తేదివరకు వ్రాసుకున్న వుత్తరంలో ఆ గ్రామం మజరా బోకె పల్లె మాలవాండ్లలో వుండే బోపల్లె క్రిష్ణది కొడుకు గంగులుగాడు / మొంట పోతుల గంగి / యీ యిద్దరి యిండ్లకు బాలతే నెల ౩ తేది రాత్రి మషాల్ దొంగలు సుమారు 10 మంది జనం కంపు కూడి వచ్చి బాహల్ టు బలవంతం తోడ సదరు యిద్దరి ఫిర్యాదీల యిండ్లలో ని వాండ్ల తాలూకు రు 17-14-0 లు మొబల్గు ఆశా బాబులను లూటీ చేస్కుని పోయినట్టున్నూ ఫిర్యాదీలు సదరు దొంగలకుందు గుర్తించినట్టు చెప్పేగుమానేలను పట్టి తుహకీ కయిరా అమల్ జరిగించడంలో 2వొ గుమా

న పెంటెలు యింట్లో దొరికిన రాగులున్ను 3 గుమాంనే యింట్లో దొరికిన వెదురుకఱ్ఱ - యీరెంటినిన్ని ఫిర్యాది గంగడు తన్నదని గుర్తించినాడనిన్ని కనపరుస్తూ ఆగు కూరనేలను దొరికిన సదరి అజబాబులతోటి కన్నేటికి బదివేల్ డివిజను కనిష్టేబిల్ ద్వారా హాజరుచేశి నందున సంగతి విశద పరుస్తూ బజ్జనీసు బాబు, అజబాబు పట్టి షఖ్సు రెండుకతాల తాలూకు నకళ్లు యిందుతో సన్నిధికి రవాణా చేశినాము

యింత మాత్రం దొరికినదనే అజబాబున్ల నేరం తెలుక్క పత్తా తృప్తి కరంగా అగు పడనందున నిల్పిన అజబాబులతోంటి అసల్ నేరస్తులను కనుపర్చుకొనే విషయంలో ఆగ్రామమునసఫు కున్ను బదివేల్ డివిజన్ కనిష్టేబిల్ కున్ను ప్రత్తరువు చేయడం అయ్యిని

కన్నైవారికి చేయబడియుండే సదరు గ్రామమునసఫు రిపోర్టు దాఖలా గుమానేలు వగైరాలను గురించి విచారణా చేశి అందువల్ల తెలియబడే వయినం వెనకనుంచి విశద పరుస్తూ వున్నాను

1861 సం॥ జూలై నెల వ 5 ది	}	దస్తగింప వరతెసు
మొకాము బదివేల్		రామసింగు అసిసటు మేజస్ట్రేటు

No. 26.

మహారాజరాజశ్రీ కడపజిల్లా ఆ॥ మేజస్ట్రేటు

వారి సముఖమునకు

సిద్ధవట్టం తాలూకా హేడ్డు పోలియసు పెనుగొండ రామరావు వ్రాసుకొన్న మనవి—

మాదపూరు గ్రామపోలియసు యీరోజు పగలు 1 ఘంటకు నాకు అందచేశిన రిపోర్టులో తాను సముద్రం మజరా వరదరాజు పల్లెకు ఆనుకొని వున్న కెల్లిపాండ్ల పల్లెలో వుండే కోమటి నోల శెట్టి గరుడప్ప యింటికి యీ బహుళ 10 లకు సరి అయిన సెప్టెంబరు నెల 10 తేది రాత్రి దొంగల గుంపు స్తోమములై వచ్చి రాళ్లు వగైరాలు వేశి నందున, వెంటనే ఆగ్రామ నవుకర్లున్ను మజరా గ్రామాల నవుకర్లున్ను జనంజమ అయి గలభా చేశి వాండ్ల వయిన పిమ్మటు జరిపించే వరకు ఆనేరస్థులు దోపు చేయడమునకు వసతి

తేక వెళ్లి నట్టు వకూలు చేసుకొని వున్నాడు గనుక ఆరిపో
ర్టు నకలు యిందులో వుంచినాను

కాలం జెట్టుగా వుండడం వల్ల యిటు గుంపు దొంగలు,
తెలరేగి చోరీలు చేయడమునకు యత్నిస్తున్నారు- అట్లాచేశి
ఆయా గ్రామస్థులు వగయిరాలు వార్లకు భయపడు
యిల్లాటకు వసతి బక్కా నియ్యక హిమ్మతు జరిపి వెళ్లకొట్టు
తున్నారు- యింతకు ముందు యీగ్రామమునకు 7 మయిళ్ల
లో వుండే తమ్మళ్లగొంది అనే గ్రామములోనున్న జొన్నవ
రం గ్రామములోనున్న గుంపు దొంగలు వచ్చి దోపుడు యత్నిం
చడంలో గలభాచేశి వారిని పారతోలినారు యీలాగు
దొంగలు తెలరేగి వుండేటందున వారిని పట్టుటకు పోలయి
సు దఫేదారు, జవానులు వగయిరాలను నియమించి పంపిం
చినదేగాక, ఆపాయకట్టు మెండ పొంగి మరుగు స్థలము
లు వగయిరాలు పరిశోధించడమునకు నేనున్ను యిప్పుడేవె
ళ్లుతున్నానని సంగతి విశదం నిమిత్తం మనవిచేశినాను—

యీగుంపు దొంగల రాకడ అటిగే వరకు శగిలస్తి
ర్గా కొంత పొంగి గ్రామాలలో కొంత కాలం అంటేసవా

ర్లు వుండినంతట ఆనేరస్థులను పట్టుటకున్ను హిమ్మతుచే
యుటకున్ను సహాయంగా వుండును గనుక అంటేసవార్ల
పయిని 8 మందిని పంపించేలాగున వుత్తర్వు కావలెనని కోరు
తున్నాను—

1860 సంవత్సరం సెప్టెంబరు
నెల 12 తేది సిద్ధవట్టం } చిత్తగించవలెను

No. 27.

మహా·రాజరాజశ్రీ కడపజిల్లా ఆ4మే
జస్ట్రేటు వారగారి సముఖమునకు—

సిద్ధవట్టం తాలూకా హెడ్డు ఫైాలయిసు పెనుగొండ
రామరావు వ్రాసుకొన్న మనవి—

తాలూకా మజుకూరు జక్కాయపల్లెలో వుండే గ్రామ
పోలయిసు నారప రెడ్డి యిండిలో ఆగస్టు నెల 26 తేది రాత్రి
గుంపు దొంగలు. వచ్చి వారి యిల్లు దోపు చేసుకొని పోయి
నారనే సంగతిలో విచారణ నిమిత్తం ఆగ్రామానికి వెళ్లుతా
ననే మొదలయిన సంగతులను నె 49 అర్జీ వల్ల విశద. పరుచుకొ

నివుంచిన- ఆప్రకారం ఆగష్టు 31/తేది యీంగాల పంచేరి
ఫిర్యాది వగయిరాల గుండా వాంగ్మూలాలు పుచ్చుకో
గా యిప్పుడు నెల్లూరు జిల్లా వుదయగిరి తాలూకా
భాట అనే గ్రామంలో చేరి వుండే ముతరాచ గురవడు
అనేవాడు తన యింటినేరంలో చేరిన వాడని ఫిర్యాది చె
ప్పినందువల్ల వానిపేరట వారంటు జారీ చేశి పోలీసు
డఫేదారు షంషిర్ఖా వగయిరాలను నేమించి తక్షణంకవా
నా చేశి వున్నాను- ఆవారంటు డాఫేదారుకు తగు న్యాయము
యిన సహాయమును ఆకయిది పట్టుబడే పట్లు చేయవల
శి వుంటున్నదని నెల్లూరు జిల్లా మేజస్ట్రేటు గారికి జరూ
రైన తాకీదు వ్రాయించవలెనని ప్రార్థిస్తున్నాను- ఆగురువ
డికి వ్రాయించిన వారంటుకు నకలున్ను దోపుడు పోయి
న సొత్తుల పట్టీకి నకలున్ను యిందులో వుంచి వున్నాను-
ఫిర్యాది వ్రాయించడం వల్ల తన తాలూకు వెండి బంగారు
రు 5190-4-0 లక్రయం గల సొత్తులు దోపుడుపోయిన
ట్టు కనుపడుతున్నది- యీనేరం జరిగించిన అందరుకయి
దీలను అజమాయిషితోటి పట్టి తెచ్చే పట్లు తగు పోలయి

సులను నేమించి వేసున్ను అదే తరహ్యూందులో కృషి చేస్తు
న్నాననే సంగతి చిత్తానకు వేడ్క్యో తాగలందులకయి విన్న
పించుకొన్నాను- వారంటు దాఖిలా కయిదిన్ని తక్కి
న నేరస్థులున్ను పట్టుబడుతూనే క్రమానుసారం వర్తిస్తు
న్నాను—

దొంగలు రూకలు చూపమని ఫిర్యాది నారపరెడ్డిని
న్ని ఆతని కొమారుడయిన నరసరాంపు రెడ్డిన్ని దివిటీల
తో కాల్చినందువల్ల అయిన పుండ్లకు తగు అవుషధము
వేయించడమయినది- శానామట్లుకు గుణం పడుతూనేవ
స్తున్నది - గనుక విశద పరచినాను

1860 సంవత్సరం సెప్టెంబరు } చిత్తగించవలెను.
1/తేది మకాం జక్కయపల్లె }

No. 28.

కడప జిల్లా మేజస్ట్రేటు దొరవారి సముఖానకు
మదనపల్లె తాలూకా మేజస్ట్రేటు నేమల అప్పారా
వు వ్రాసుకున్న అర్జీ—

తాలూకా మజుకూరు తెట్టు యిలాకా బ్రాహ్మ
ణాల వద్ద పల్లెలో వుండే బచ్చమ్మ అనేదాని యింటికి మషాల్
దొంగలు వచ్చి దోచుకుని పోయినట్టు వర్తమానం తెలిశి వెం
టనే హెడ్డు కానిష్టబల్ రంగసామినిన్ని కొందరు కొపాయీ
లనున్ను పిలుచుకుని ఆగ్రామానకు వెళ్లి ఫిర్యాదీ బచ్చమ్మ
నున్ను ఆమె కుమారుణ్ణి దొంగలు కొట్టిన దెబ్బలు
వగైరాలను గురించి విచారించినందుకు యీ ఫిర్యాదీయీ
మె కొమారుడు- యీ యిద్దరూ వేరే వేరే యిండ్లల్లో పం
డుకుని వుండగా నవంబరునెల చందు ౪ గో తేదీ రాత్రి ౧౨
ఘంటల కాలమందు మషాల్ వెల్తురుతో ౫|౬ గురు దొం
గలు వచ్చి ఫిర్యాదీనిన్ని ఫిర్యాదీ కొమారుణ్ణిన్ని కట్టెలతో
కొట్టి గలభా చేసేవరకు ప్రాబలా బాబలా పల్లెవాండ్లు వ
చ్చినంతల్లో దొంగలు పారిపోయినట్టున్ను ఆ యింట్లో
రు- ౧౫ రుయంగల గుడ్డలు వగైరా అజబాబులు వారు చో
రీ చేసుకుని పోయినట్టున్ను ఆ కాలమందు వారు యెవ్వ
రిని గుర్తు పట్టనట్టున్ను తెలియ వచ్చినదే గాక ఆ నేరస్థు
లు పోయిన జాడలు కెంత దిష్టి సార్జంటునున్ను కొందరు కొ

పాయీలనున్ను గ్రామమునసబునున్ను పంపించి యీవర్త
మానము తాలూకా పోలయిసు యిన్స్పెక్టరుకున్ను పట్ట
తి ప్రకారం సరిహద్దు తాలూకాలకున్ను తెలియచేశి ప్ర
స్నను కాబట్టిన్ని వివరం కొరకు మనవి వ్రాసుకున్నాను-

చందు 2 నవంబరున్ను
1861 సంవత్సరం---
మకాం మదనపల్లె

చిత్తగించవలెను
తమ విధేయుడు
వెమల, అప్పారావు-మేజస్ట్రేటు

No. 29.

మహారాజశ్రీ కడపజిల్లా హెడ్డు అశిష్టాం
టు గారి సముఖానకు

శిధవటం తాలూకా హెడ్డు పోలయిసు పెనుగొండ
రామారావు సలాంచేశి వ్రాసుకున్న మనవి యేమంటే-

తాలూకా మజుకూరు వుప్పుటూరు గ్రామం
లో వుండే కొదండయ్య పెద్దభార్య అయ్యి పిచ్చెమ్మ అ
నే ౩౦ సంవత్సరముల వయస్సు గలది- భావిలో పడి చని
పోయ్యినది ఆ గ్రామపు పోలయిసు రిపోర్టు చేసినందున్ను అం

ముల విమర్శ నిమిత్తం కొంతకాలంఫి-కె--సబాఫీసరు రామా
రావుగారు రిఫరు చేశివుండగా ఆయిన విమర్శ జరిపి పంపించి
న లవాజమాలో కొంతలో పంపుండినందున ఆ హాంశ
ములను నేమున్న విమర్శ జరిపి ఆబాబతు రిపోర్టును షేరి
స్తు ప్రకారం యిందువెంట సన్నిధికి రవానా చేశినాము-

యీరిపోర్టువల్ల చూడగా పదరపోంచని
పోయిన్న పిన్నమ్మ అనేదానికి పెండ్లి అయినది మొదలు
తన్ను తన మగడు వల్లనందున దాని పుట్టింటి యిలాకా
దారుడయిన చిట్టెమ్మ పల్లెలో వుండే ఆదెం చిన్నప్ప అ
నే వాడి యింటికి సుమారు ౪/౫ నెలల కిందట పోయి
వుండి అప్పటినుంచి తిరిగి తన యింటికి రావలెనని వస్తూ
సాధారణముగా పెనిమిట్లు తమ భార్యల యెడల ప్రీతి
గా వుండలేదనే వ్యసనం చాలకనేమో, లేక నీళ్లు తాగబో
యేన్నో ఆబావిలో పడి చని పోయివున్నట్లున్ను తెలుస్తు
న్నది గాని దాని చావు నేరగ్రస్తమయ్యివున్నట్టు కనపడనందు
న నె 2 రు స్టేట్మెంటు దాఖలానె 4 రు పోండ్లు అనగా
స్వహత్యం కింద దర్జ పర్చడ మయ్యినది-

చుట్టూ గోడ లేనట్టు సబాఫీసరు వుత్తరంలో వ్రాయ
డు చెయ్యబడి వున్న ఆ బావి షామంతు యిటీవ
ల వారి మొదట యిచ్చిన వాగ్యాలంలో తాను గట
ట పెట్టించినట్టు చెప్పి వున్నారు గనుక సంగతి విశద
పరచినాము

1860 సంవత్సరం — చిత్తగించవలెను
జూన్ 30 తేది — పె-రామారావు
మొకాం పెరాంబళం — హెడ్డుపోలియుసు

No. 30.

మహారాజరాజశ్రీ కడపజిల్లా ఆగుపే
జెస్ట్రీటుగారి సముఖానకు

కదిరి తాలూకా ఆగు హెడ్డుపోలియుసు నీలకంఠ
రావు అనేక సలాములు చేశి వ్రాసుకొన్న అర్జీయేమంటే.

బళ్లారి జిల్లా పెనుగొండ తాలూకా పాముదు
ర్తి రెడ్డి అయ్యి బయ్యపురెడ్డి అనేవారు వ్రాసు
కొన్న అర్జీలో గుంటూరు జిల్లా జలయపు నుంచి

పరార్ అయ్యే కయిది చోరుముద్దగాండ్ని తాంమక
గయిరాలు పట్టినందుకు అకయిదికిగాను నిర్ణయం చే
య్యి యినాం అయినాను తమకు ముట్టి వుండలేదు,
యిప్పించవలెనన్నే మొదలయ్యె సంగతులు వుదహరిం
చుకొని వున్నందున యీ సంగతిలో యేప్రకారం జ
రిగి వుండేది యీ విషయంలో జారీకాబడిన వు
త్తర్వుల నకళ్లతోటి సంగతి వివరంగా రిపోర్టు చే
యవలసినదని యీనెల 5 తేది హుకుంగల నె 2రు బాబు
హుకుం సాదరయినందున్ను యీ విషయంలో రికా
ర్డు పరిశోధిస్తే, సదరు కయిది ముందుగా పట్టు
బడినప్పుడు అప్పటి హెడ్డుపోలీసు అయ్యేకం
జాఫరు రామస్వామి గారు దొరవారి పేరట వ్రా
స్తున్న నె 487 బాబు అర్జీ నకలు 1న్ని అశిష్టాం
టు మేజస్ట్రేటువారు సాదరు చేయించిన పోలీసు సం
వత్సరం మేనెల 10 తేది గల నె 44 రు బాబు హుకుం
నకల్ 1, అంతు రెండు కత్తాలున్ను కనపర్చుండున వి
ర్యాదీ అర్జీ సహితం యిందులో బిడాయించి

సన్నిధికి రవానా చేసినాను యింతే మీరు చూస్తే,

1 సదరు హోముదుత్తర్ పెద్ద బలివృద్ధి-

1 పేరియులా కామరాజ ఖాంశింగారు-

1 బోయసుబ్బడు - - - - - - -

$\frac{1}{4}$ దొరు జవాను సుబ్బ శేషమ్మడు

యీ జవాబు సదరు కయిదిని పట్టినట్టుగా
లుస్తున్నది సదరు కయిదీకిగాను రు 25 రూపాయీ
లు యినాం యివ్వేలాంగన్ను నిష్కర్ష అయ్యేట్టు
తెలుస్తున్నది గనుక సంగతి చిత్తానకు వేడ్కోం కొరకు వి
న్నవించుకున్నాను చిత్తగించవలెను

బతారీఖు 14 మాహే మే 1860 సం॥ కదిరి

మహాంకాళ్ళ సయిను వున్నది

No. 31.

అఖండిత లక్ష్మీ సహాప్రసన్నులయ్యే
రాజమాన్యరాజ శ్రీ హితులయిన
మహారాజశ్రీ గుండూరు తాలూకా

కొంక్క పోలయిసు వారి నకులు ఖానకు—

అక్కన్నపేట గ్రామమునసబు సుమారు నారక
పరెడ్డి వ్రాసుకొన్న రిపోర్టు—

నిన్నటిదినం అనగా ఫిబ్రు ౨౪ గురువారం రాత్రి
సుమారు ఝాము పొద్దుపోయిన పిమ్మట యీగ్రా
మంలో వుండే సారాయి గిడ్డంగి వద్దం గలభాగా రొ
ష్టు జరిగినందున యిరుగుపొరుగు యిండ్లవాండ్లూ,
మేమూ అందరము ఆస్థలముకు పొయ్యేవరకు అ
క్కడవున్న మంగల అయిగాడు ఎదురుగా వచ్చి గి
డ్డంగి వద్దికి యెవరో దొంగలు వచ్చినారనిన్ని అప్పట్లో
తాను మేలుకొని వున్నందున యెదిరించుకుంటే తన్ను
కొట్టి సారాయి కుండలు పగల కొట్టి వెళ్లినారనిన్ని
చెప్పినాడు గిడ్డంగి వద్దికి పోయి చూచే వరకు అక్కడ
యెవరూ లేరు పదరు అయిగానికి నెత్తిమీద కఱ్ఱదె
బ్బ తగిలి నెత్తురు వచ్చినది, రెట్టమీద కఱ్ఱదెబ్బ తగిలి వు
న్నది- గిడ్డంగి చేసే యీరాత్రి లింగి దొంగలు వచ్చి కుం
డలు పగల కొట్టి పోయినారని చెప్పినది, యీగల

భా జరిగినప్పుడు అయిన రొష్టు వ్రాసుకొని తీరదు
యీ గిడ్డంగి వద్దికి రాత్రి, పగలు, వచ్చేవాండ్లకు హామే
షా సారాయి పోస్తూ వున్నందున యిటువంటి
రొష్టు జరిగేటట్టు తోస్తున్నది- యీగ్రామములో
సుమారు నెల దినముల నాడు పుట్టం రెడ్డి వెంకటరా
మిరెడ్డి యింట్లో బందిపోటు జరిగిన సంగతిని గు
రించి విచారించ వచ్చినప్పుడు సర్కారువారు యీ
గ్రామము యొక్క స్థితి తెలుసుకొని వున్నారు- వూ
ళ్లో అందరు దొంగల వుపద్రవానకు యిండ్లు వి
డిచి పెట్టి పోయి వున్నారు- యిప్పుడు నేను వరకు యిం
టి వాకిళ్ళన్ని రెండు యిండ్ల తరగొలున్నా మాత్రము
వున్నాము- ప్రతి దినం భాటున వచ్చే సుతాలివాండ్లు-
వడ్డెవాండ్లు- దొమ్మరివాండ్లు- యీప్రకారం సా
రాయి తాగి వెళ్లు తెలియక రొష్టు జరిగిస్తున్నారు.
యిందువల్ల గ్రామము పాడు అయినది- మాయందు
దయవుంచి యీ గిడ్డంగి వద్దికి వచ్చిన వాండ్లకు క్ర
మప్రకారం సారాయి అమ్మునటే లాగున దిట్టం

చేయిస్తేనే తాను మేము ఖూని రొప్పు పడవాలము-గనుక చిత్తానకు మనవి వ్రాసుకొన్నాను- చిత్తగించవలెను-

రౌద్రినామ సంవత్సర పుష్య బ ౬ లు శుక్రవారం--

యీ నిశాని గ్రామమునసపు

నారాయణారెడ్డి వేశినది. అని వ్రస్తది

అసలుకు సరి అయిన నకలు

రవానా - ది 2 ఫిబ్రువరి/861/సం౹౹

గ్రామమునసపు రిపోర్టు తాలూకు అసలుమీద వ్రాశి పంపినందున నకలు తాలిఖం, అసలురిపోర్టు, యిందుతో సముఖానకు పంపించబడమయినది, ఆసామీలను తలబుచేశి వున్నాను - నదుకు వయినం వెంబడిగా విశద పరుస్తున్నాను

1861 సం౹౹ ఫిబ్రువరి నె 2 ది గుంటూరు

No. 32.

మహారాజశ్రీ కృష్ణా డిస్ట్రిక్టు మేజస్ట్రేటు వారి సముఖానకు

జగ్గయ్యపేట డివిజన్ సెకండు క్లాసు సబార్డినేటు మేజస్ట్రేటు పంగనామముల బాలకృష్ణారావు గారు పంపుకొన్న అర్జీ—

డివిజన్ ముజుకూరు యిలాకా ఖూంచవారం గ్రామములో కామిశెట్టి రామస్వామి వగయిరాల యిండ్లమీదికి కిందటి నెల తే 26 ది రాత్రి బందిపోటు దొంగలు వచ్చి కొల్లసొమ్ము దోచుకొని పోయిన సంగతిలో నేను ఆగ్రామమునకు యీనెల తే 1 దిన వెళ్లి సదరు రామస్వామి వగయిరాలను కని వారివల్ల పుచ్చుకొన్న వాఙ్మూలముల వల్ల సదరు గ్రామ కాపురస్థులయిన సదరు రామస్వామి వగయిరా 7 గురు ఆసామీల యిండ్లమీదికి ది 26 మార్చి రాత్రి ఝామున్నరప్రొద్దు పోయినప్పుడు 30 మంది బందిపోటు దొంగలు కత్తులు, తుపాకులు, బల్లెములు, దివిటీలు, మొదలయిన సాధనాలతో వచ్చి యిండ్లలో జొరబడి సొమ్ము తనప రచకుని సదరు రామస్వామినిన్ని, అతని భార్యయిన రసమ్మనున్ను, శీలం పుల్లమ్మ అనే గొల్లదానిన్ని పట్టు

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

కొని తాళ్లతో కట్టి మంచము కింద పడవేసి రామస్వామి-
యొక్క అంగానకు గుడ్డ చుట్టి నములు పోసిన్ని నరసమ్మప్ర
ల్లాను యొక్క పొత్తి కడుపులు మొదలు కొని తొడల పర్యం
తం(మానము వగయిరా ప్రదేశములయందు) దీవిటీలతో న
ములు పోసి తాళ్లు అవల పెంకు నెత్తి, వీపు, మీద వేసి చము
రు కొద్దిగా చల్లిరు. 580 ల కిమ్మతు గల నగలు, నగదు, బ
ట్టలు, వగయిరా వస్తువలు దోచుకొని పోతూ లంబాడీ
సామాను కూడా పట్టుకొని రెక్కలు కట్టి పడవేసి కత్తితో
నెత్తిన చేరుకపైర్యే లాంగున కొట్టి యొక్కడి బాటినే వ
చ్చినది - నలుగురు మనుష్యులు కట్టుకొని వెళ్లే సొమ్ము స
దరు రామస్వామి యింట్లో దొరుకుతున్నదని చెప్పెను-
నిష్కారణాముగా మనుష్యులను కాల్చితిమి - సొమ్ము విస్తా
రం దొరకక పోయెనని సదరు లంబాడీ యెదట బందిపో
టు దొంగలు అంటూ వెళ్లినట్టున్ను ఆనేకషులు యెన
రయినది అప్పట్లో కలిగి వున్న బాధలవల్ల గుర్తుపట్టి
నట్టున్ను అందువల్ల రామస్వామికిన్ని ఆగ్రామ కా
పరస్థులయిన పొట్టి పంగ వెంకటికిన్ని అది వరకు కలిగి వున్న

కలతను పట్టి సదరు బాటిని సదరు వెంకటి యిప్పినట్టు బా
గా గుమాను కలిగి వున్నట్టున్ను యీ నేరం జరిగే కాల
ములో సదరు వెంకణ్ణి రామస్వామి చూడనట్టున్నదో
ప్రుడు సమయములో చోరుల తాలూకు వక బత్తెము
రామస్వామి యింట్లో వదిల వేసినందున అది పోల
యిను వారి ద్వారా యిప్పుడు కచ్చేరిలో వున్నట్టున్ను
కనుపడుతున్నందున యీ సంగతులు నేను విచారించి
న్నికాళ్ళ సహితముగా యీనెల తేరది నె 38రు అ
ర్జీ ద్వారానున్ను తాలూకులను పొందివున్న వాండ్ల
లో శీలం పుల్లాను ఆబాధ వల్లనే యీనెల తే 7ది
సాయంత్రం 5 ఘంటలప్పుడు చనిపోయినందుకు జరగ
బడ్డ పంచాయితీ రికార్డు యీనెల తే 11ది నె 40రు అ
ర్జీ ద్వారానున్ను క్రిమినల్ డిప్యుటీ పోలీసు అసిష్టాంటు
మేజస్ట్రేటు వారికి విశద పరచుకొని వుంచడమయినది -
యీ ఆశ్రమును పొంది వున్న కామిశెట్టి రామస్వామికి ప్రా
ణ ప్రమాదం కలుగుతున్నదని తోచడుగాని, యితని భా
ర్య నరసమ్మకు మిక్కుటమయిన కాల్పులయినందున జీవం

చేయట్టు తోచదు - అయినప్పటికిన్ని తగిన ప్రపకాంతి చేస్తూ వుండవలసినదున్ను పత్యేంగా వుండవలసినదిన్ని వాకసులకు తెలంయు చేశి వుండదముఖునది - యీ నేరస్థుల విషయమై యి పోలయిసువారు తగిన ప్రయత్నములు చేస్తూవున్నారు కాబట్టి యీ సంగతులు ఇత్తానకు విశదం నిమిత్తం విన్నపం వ్రాసుకొని చోరీపోయిన వస్తువులను గురించి తయారు చేశిన జాబితాను యిందుతో పంపించు కొన్నాను -

దాఖలు ఇత్తగించగల కర్తలు

తమ విధేయుడు

పంగనామల బాలకృష్ణరావు -

సె॥ స॥ మేజస్ట్రేటు -

No. 33.

మహారాజ రాజశ్రీ కడప జిల్లా అ॥

మేజస్ట్రేటు వారి సముఖమునకు -

సిద్ధవట్టం తాలూకా యిన్ చార్జి హెండ్డు ఆఫ్

పోలయిసు దావప్పు పలాంచేశి వ్రాసుకొన్నమని -

తాలూకా మజుకూరు మంగంపేట యిలాకా పొంత్ర కసవములో బాంగీ చోరీ అయిన సంగతిని గురించి విన్నపిస్తూ అందుల విచారణా నిమిత్తం నేను అప్పటికి వెళ్లుతున్నాననే సంగతి యీనెల 4 తేది 7 నెంబరు అర్జీవల్ల విశద పరుచుకొని వుంటిని -

ఆరోజు సాయంత్రం నేను మంగంపేట చేరేవరకు అప్పుడు హాజరు వున్న తాలూకా మజుకూరు ఆత్తింగు సర్వేషం తాను సదరహి బాంగి పత్తానిమిత్తం అడివిలో వెతుకులాడుతూపోగా సదరహి గ్రామానికి దక్షిణం సుమారు వక మయిలు దూరంలో చేవులదిన్నె గరువు అనే గుట్టమీద తుమ్మ చెట్టు పయిన కొన్ని కాగితాలున్ను చారఖానా బాబతు కోట్లు 2న్ను అదే చెట్టు కింద బుట్ట తావది దబ్బగ, దారసాంలు పెట్టుకొనే టోపీలు 2 కొన్ని విడి కాగితాలు వగయిరాలున్ను వున్నట్టు వాటిని తెచ్చి నాయెదట హాజరు చేశినదే గాక, కన్నరు ౘ

దప్పు అనే వాడు ఆ రాత్రి తమ్మున రాళ్లతో కొట్టి బాం
గ తీసుకొని పోయిన జనాలు మంటపం పల్లెలో వుండే
1 ఆ గ్రామ తట్టుబడి ఎరుకలెలు 2 కట్టెల నరసిగాడు, 3 కొం
పుర తుంట సామిగాడు అనే యీ ముగ్గురిని గుర్తించినా
నన్ని చెప్పుతున్నాడనేదిగా జాబున్న వాల్లకి యిన్ని
సందున ఆ తక్షణం ఆ ముగ్గురిని పట్టి క్రమం జరిపేలా
గున వారంటు జారీచేశి యీ దినం వుదయాన నేను
వగయిరాలు నేరం జరిగినదని చెప్పే జాగానున్న అ
జబాబులు వగయిరా పడివున్నదని చెప్పే జాగాను
న్న ఆ మంగం పేటనుంచి వెళ్ల చూచి ఆకృతినుంచి
ఆ దొంగలు పోయిన జాడలు, మంటపం పల్లె సరిహ
ద్దు వరకు అగుపడడంవల్ల యీ గ్రామమునకు వచ్చి నే
రస్థులనున్ను వారితో సంబంధించిన జనాలనున్ను
పట్టే తరద్దూదులో జాగరూకడనై యిం వుండివున్నా
ను- అయితే యీ గ్రామంమీద జాడ వచ్చినట్టు తెలి
శేదేగాక రన్నరు కొడప్పు నిందించిన కయిదీలున్ను ఆగ్రా
మ కాంపరస్థులయినందువల్ల యిందుల తరద్దూదు జరి

పి. అసలు నేరస్థులను బయిలుకి పరచ వలశిన జవా
బుదారి ఆ మంటపం పల్లె గ్రామస్థులదిగా వుంటు
న్నది గనుక ఆ పత్తా బయిలు పరిచే విషయంలో
వారికి సఖ్తిహుకుం దయచేయవలెనని శ్రుత పర
చుకొన్నాను- ముందు కయిదీలు పట్టుబడుతూనే క్ర
మం జరుపుతున్నాను-

వరేలు విక్క బడిన కాగిదాలు వగయిరా అజ
బాబుల పైతి రోజ్కు యండెకప్పలు వగయిరా కా
గిదాలు 5 న్ను దొరకబడిన అజబాబుల వివరగతి
పట్టినిన్ని యిందులో గర్భిత పరచినాను- చిత్తగించవ
గావేదృతా గలదు--

యీ యిండెక్సుల వల్ల చూడగా బాం
గిలో పేపర్లు వగయిరాలు వుండినట్టు తెలుస్తున్నదేగా
ని వర్తకుల వగయిరాల పేరటు పంప బడ్డ యేలాంటి అ
జబాబులున్నట్టు కనపడలేదు- చిత్తగించవలెను-

1860 సంవత్సరం ఫిబ్రవరి నెల 5 తేది అన్నెమ్మపేట }
మజకా మంటపం పల్లె- కసుబా---- }

No. 34.

మహారాజశ్రీ కడపజిల్లా హెడ్డు అసి
స్టాంటు మేజస్ట్రేటుగారి సముఖమునకు

దువ్వూరు తాలూకా మేజస్ట్రేటు వెలగపూడి కృష్ణయ్య అనేక సలాములు చేసి వ్రాసుకొన్న అర్జీయేమంటే--

తాలూకా మజుకూరు యిలాకా చింతకుంటలో వుండే చిదిరాల సుబ్బన్న అనేవాడు గడచిన డిసెంబరు నెల 19 తేది [illegible] హాజరయి తనబావమరిది నగయిరాలు బద్వేలునుంచి వస్తూ యిందోరు బస్తీ నిమిత్తం వకతుపాకిన్ని వకబాకున్ను తీసుకొని రాగలందులకయి ఆ ఆయుధాలను గురించి ఆగ్రామస్థులవద్ద క్రమమయిన రహదారి పుచ్చుకొని వచ్చి తనగ్రామం ప్రవేశించగా అప్పుడు వుండే పోలీసు యిలాకా జవానులు, అంకయ్యసామి, వెంకయ్యపేరి అనే యిద్దరు వచ్చి యీ ఆయుధములు యెందుకు తెచ్చినారని వారికి అడిగినందుకు వాడికి రహదారి

వున్నది అగుపడుతున్నదని చెప్పినా నిదానించక ఆయుధాలు సాధుకొని తన పయినాను న్ను తన మనిషి ఆయిన అబ్దుల్లాఖాను మీదనున్ను జబరు దస్తీ చేసి తన్నున్ను తన తండ్రి, తమ్ముడు నగయిరాలనున్ను బాదడి పహరాలో వుంచి వున్నారనేదిగాక అర్జీదాఖలు చేసినందుకు విచారణకు రాంతగిన ఆసాములకు సమ్మన్ జారీచేసి పోలీసుల ద్వారా పంపించగానే పోలీసు యిన్ స్పెక్టరు కొండప్ప కచ్చేరికి చేరి పంపించిన యిందాస్తు యిందు చింతకుంట స్టేషన్‌లో వుండే డిప్టీ సార్జంటు చిన్నయ్య నగయిరాల పయిన సుబ్బన్న నగయిరాలు జబరదస్తీ చేసి వున్నారనిన్ని ఆ సంగతిని గురించి తాను పోలీసు సూపరింటెండెంటు దొరవారికి తెలియచేసినంతలో ఆ దొరవారు తాలూకాలో దావా చేసుకోం వలసినదని వుత్తర్వు చేసి వున్నారనిన్ని వుదహరిస్తూ డిప్టీ సార్జంటు చిన్నయ్యను నాయెదటికి పంపించినందుచేత ఆసంగతిని విచారించ వలసినదని తాలూకా మజుకూరు సబు మేజస్ట్రేటుకు శిఫరు చేసినాను - ఆయింతట ఆయ

న ప్రభుత్వ పార్టీల దావాం స్వభావములను విమర్శించి

వారినిశి నెంబరు యీరాందాస్తులో కూండా సాంపద్ధికి పం

పించినందున బిల్లీను సులవారాజవూాను అలా వాందా

షేరిస్తు ప్రకారం యింతు వెంతు కవానావేశనాను—

యిందువల్ల చేడికాల సుబ్బన్న వగయిరాల

ను, శిపాయి అయ్యాస్వామి, వెంకయ్యవఫురి జబర

దస్తీ చేశినట్టు రుజువు కనుపడుతున్నది గనుక యిద్దరికి

శిక్షయివుం కుక్కిలు జులుమానా విధించిన యెడల ప్రా

యిండా యీలాగున జరపకుండా వుందురని తోస్తు

న్నది- మునాంకిన్ని బారకున్ను అమానను వుంచకముయి

నది, కమాదారికల్ల అవి చేదికాల సుబ్బన్న కారబా

కుది అయినట్టు కనుపడుతున్నది గనుక అతనికి యిప్పిం

చే బాకీ ప్రత్యర్థి కావతెనని కోరుతున్నాను-

సుబ్బన్న వగయిరాలు అక్రమం జరిగించినారని పో

లయిసు అయ్యాస్వామి తెప్పిన దావాకు జుజువు

తెనట్టు సబుమేజస్ట్రేటు వ్రాశిన యీరాందాస్తువల్లనే

ను పడుతున్నది గనుక ఆ విషయమయి చేంకు కలశినది

యేమిన్ని లేనట్టు తోస్తున్నది- చిత్తగించి ఆజ్ఞచేశే ప్ర

కారం నడిపిస్తున్నాను- దివ్యచిత్తానకు తేవతెను-

వెలగపూండి కృష్ణయ్య

తాలూకా మేజస్ట్రేటు

No. 35.

మహారాజశ్రీ కడపజిల్లా హేడ్డు అశి

ష్టాంటు మేజస్ట్రేటు దొరగారి సముఖానకు

దుప్వ్రాయీరు తాలూకా ఆక్టింగ్ మేజస్ట్రేటుమం

గమూరి నరశింగరావు సలాంచేశి వ్రాసుకొన్న అర్జీ

తాలూకా మజుకూరు పోలయిసు యిలాకా

ఇన్స్పెక్టర్ కాళప్ప పంపించిన చార్జీషీటు యేమందు

తాలూకా మజుకూరు రామేశ్వరంలో వుండే కో

మటి కొత్త రామన్న అనేవాండు పోత్రైను యిలాకా

డిప్టి సార్జంతు కుప్పుసామి అనేవానికి కు| లంచం

యిచ్చినట్టున్ను ఆకాలంలో కొంతమంది వారిజరు

వున్నట్టున్ను వుదహరించి ఆ ఆసాములను కూ

దా పంపించినందువల్ల ఆ జినాలను విచారించి ఆ బా
బతు రికార్డును అలాంపిండా పేపరకస్తు మేరకు యిం
దుతో దహానా చేసుకొన్నాను---

ఫిర్యాదీ కుప్పుసామి, రామేశ్వరంలో వుండే
నరసన్న తంబిళ్లగారి వగైరాల ఆస్తి జప్తు చేసేలా
గు ముక్త్యార్ను మునసబు కోర్టువారు జారీచే
యించి వున్న వరంట్ ప్రకారం ఆ కోర్టు జవానులు
చెస్తరాముడు, హాస్సన్ సాయిబు వారంతు అమలు జ
రపబోతే ప్రతివాదులు జబరదస్తీ చెయ్యను వస్తూవు
న్నారని యిన్స్పెక్టరుగారి వద్ద ఫిర్యాదు చేసుకొన్నం
దుకు యిన్స్పెక్టరు తన్నున్న 2-3-4- సాక్షులనున్ను
ఆ కోర్టు జవానులవెంట పంపించినందున వారున్ను
ఆ గ్రామానికి పోయి వారు యేమి కల్లలు పడకుండా
బందోబస్తు పరచి కొంతదూరం వెళ్లి వచ్చిన పిమ్మట
ముద్దాయీ తమ వెనకమళ్లవచ్చి తన్ను పిలిచే వరకు
యెందుకు అని అడిగితే తమ్మని పిలిచి నట్టున్ను అం
దు మీరాద నిలవ పడినందున ప్రతివాది తన వద్దికి వచ్చి

వాది రొండిలోనుంచి వకరూపాయి తీసి తన చేతిలో
పెట్టినట్టున్ను యిది యెందుకు అని అడగగా తాం
బూలానకు తీసుకోమ్మని చెప్పినట్టున్ను లంచం యిస్తా
వా అని అన్నందుకు లేదు నాగరికము చూడుమని చెప్పి
నాడనిన్ని వ్రాయించినారు

1ఢో సాక్షి మాతెపాటి పెద్దబ్బి, తానున్న పిర్యా
ది వగైరాలున్ను ముందర వెళ్లిపోతూవుండగా ప్రతి
వాది దావాదారును పిలచినట్టున్ను వాళ్ల వెనక తల్లు
తాను నిల్వ పడ్డందుకు ప్రతివాది వారల వద్ద నిలవబడి
రొంటిలోనుంచి వకరూపాయి తీసి ఫిర్యాదీ చేతిలో
పెట్టి నాగరికముకు చూడమని చెప్పగా విన్నాను గాని త
క్కిన మాటలు వినలేదని వ్రాయించినదే తాకుండా-
2-3-4 సాక్షులున్ను ఫిర్యాదీ పలుకు బడిని అనుసరిం
చే వాంగ్మూలాలు వ్రాయించినారు-

ప్రతివాది తాను శనగపప్పు నిమిత్తం ప్రొద్దు
టూరు వస్తూ ఫిర్యాది వగయిరాలతో కలుసుకోవల
ముకు గాను త్వరత్వరగా వచ్చినా ననిన్ని తనవద్ద రూపా

యీ ప్రశ్నందున నాణెము యుండగలందులకు ఫిర్యాదీ చేతిలో పెట్టినాడనుగాని లంచముగా యివ్వలేదు అని న్ని వ్రాయించినాడు-

ఇందువల్ల యీండగా ప్రతివాది ఫిర్యాదీని పిలిచి వాడి చేతిలో వకరూపాయి పెట్టినట్టున్ను యెందుకు అని ఫిర్యాదీ అడిగితే తాంబూలానికి తీసుకొమ్మని తొలుత చెప్పి తర్వాత నాణెమును యుండుమని చెప్పినట్టు కనపడుతున్నది- అయితే సర్కారు సార్జంటు చేతిలో నాణెము యుండడమునకు ప్రతివాది. అయిన కోమటికి రూపాయి పెట్టడమనే సబబు యెంతమాత్రం నమ్మతగి వుండలేదు- 1819 వ సంవత్సరం 3 వ రెగ్యులేషన్ ప్రకారం ప్రతివాదిని శిక్షించడమునకు సర్కారు నవుకరు కానందున అయిందా యిటు జరపకుండా వీరికేమి యితరులకేమి భయం వుండగలందులకు యీ దఫాకు ప్రతివాదికి 5 రూపాయీలు జుల్మానా విధించవచ్చునని తోస్తున్నది-

ప్రతివాది తాను ఫిర్యాదికి యిచ్చినట్టు చెప్పు

కొన్న వరహాలు అమానతుగా వుంచి వుండే 1 రూపాయి యున్ని ప్రతివాదికి వాపసు యిప్పించడమును గురించి చిత్తానుసారం వుత్తర్వు దయచేయించకోరుతాను-.

దీ 9 మార్చి 1861 సంవు ॥ చిత్తానకు తేవతెను

ముకాం ప్రొద్దుటూరు- ముంగమూరి నరసింగరావు

అ ॥ తాలూకా మేజస్త్రేటు

No. 36.

మహారాజశ్రీ కడపజిల్లా మేజస్త్రేటు

దొరవారి సముఖానకు-

కడప తాలూకా మేజస్త్రేటు మేస్తర్ ఆర్-జి-వారడు సాహేబు వ్రాసుకొన్న అర్జీ యేమనగా-

తాలూకా మజుకూరు జలంగేరు కొత్తపల్లెకా పరస్థులాలయిన ఫిర్యాదీ చీమలనాడు అనేవి గ్రామందులవారి సన్నిధిలో గుజరాయించిన అర్జీని పంపిస్తూ, యీ దావా దారుకాల చాపాసంగతిలో యెటు జరిగి వుండేది రిపోర్టు చేసేలాగున గడచిన నెల

సందు 21 తేది మర్కూం నెంబరు 26 బాబతు ఫయిసలు అయిం
ది యీ సంగతిని గురించి మార్చి నెల సందు 29 తేది-
మర్కూం నె 23 రు బాబతు అర్జీ ద్వారా శ్రుతం చేసుకొ
ని వుంటిని- ఖత్తానకు వేద్యం అయ్యేవుంటును-

యీ ఫిర్యాదీ చేమలనాగును రప్పించి దా
వా వాజ్మూలం తీసుకొని వెంటనే యిందు దాఖలా
సాక్షులను, ప్రతివాదులను, తలబు చేసి రప్పించి విచా
రించిన లవాజమా, షరేస్తు ప్రకారం యిందులో చి
డాయించినాను-

యీ రికార్డు వల్ల ఖులాసగా ఫిర్యాదిని ప్ర
తివాదులు కొట్టి రూపాయీలు యెత్తుక పోయిన
ట్లు రుజువు తేక పోవడమే గాక సదరు ఫిర్యాదికి 8 దో
ప్రతివాది పెనిమిటిగానున్ను/ప్రతివాది కొమారుడు
గానున్ను వున్నట్లు తెలుస్తున్నది- యీ ఫిర్యాదీ వ
మాదంవల్ల యెప్పుడు తిరుగుతూ యిటువంటి కా
వాలు తెచ్చి వున్నట్లు కూడా తెలుస్తూ వున్నందున
యీ దావా వాస్తవ్య మయినదిగా అగుపడక ప్ర

తివాదులను రిహాజు చేసినాను-

యీ ఫిర్యాదీ నాతావున పరోజకటు తనపెనిమి
టి, కొడుకు వగైరాలమీద యీదావా తెచ్చినందున దా
నిమాటలుమీద అనుమానము తోచి యీదావా స్థితి యె
టువంటిదోనని విచారించడములో యీదావాదారు
యెల్లప్పుడు ప్రమాదముతో కొడుకు పెనిమిటి వగైరాల
మీదనున్ను యిరుగు పొరుగు వారి మీదనున్ను యేద
యినా దావా తెచ్చేదిన్ని లేక పేండ్లు పోలయిసులను-
తొందరపరచి వారివల్ల అన్యానికి యిప్పించుకొనేదిన్ని క
చ్చేరి మొదటు ఇహాం దినములుగావుండి తొందర పరుస్తూవుం
డేదిన్ని దానికి మామూలుగా వున్నట్టు తెలిసినదేగాక-
అదేతరవరీను నాతావునకూడా ఖత్యారియిప్పించవుని
కేసులు విచారిస్తూ వుండగా అరబి చిత్తిల తొందరజ
ర్పుతూ, పిమ్మట బారేబారు తమ సన్నిధిలో అర్జీ
లు గుజరా యించుకొంటూ వుండేటందున సత్త్వపు
త్తర్వులు జారీ కావడానకు కారణం కలుగుతూ వున్నది-

యీ విచారణకుగాను ప్రతివాదులను రప్పించి

వున్నకాలంలో దేని కొడుకు కచ్చేరిలో వుండగా వాని
మీాద కలిగివుండే ఆగ్రహముచేత వాణ్ణి అనేకమయి
నటువంటి వుమింటకుంరకని దుర్భాషలు తిట్టి కొట్టడముకు
ప్రవేశించబోయినప్పుడికి ప్రమాదం గలమనిషి అయినందు
న శిక్షించడానకు వల్లతేక యీాస్థితిని గురించి పంపారు
తే నామీాద ప్రుస్పుకొని రితార్డుతో చేర్చివున్నాను - కాబ
ట్టి దేనిదావాస్థితి ఖామందుల వారి చిత్తానకు వేరేవకవి
ధముగా తోచిన యెడల మదనపల్లి తాలూకా మేజిస్ట్రే
టు అప్పారావుగారు యీాతాలూకా మామలా
లో వున్నప్పుడు వారిని తొందర పరచి వారివల్ల ఆ
న్యానికి యివ్వించుకొని కచ్చేరి యెదట యెంతకాలం
రొష్టు పెట్టుతూ వున్నదిన్ని వారి వల్ల తెలుసుకొన్నం
తట శ్రుతం అవుతున్నది - యీానిర్బాధే పూర్వంయి
దే తరవారిగా వున్నందున ఆసుపత్రిలో చికిత్సచేయిం
చి వున్నట్టు కూడా దాని పెనిమిటి వాగ్మూలంలో చెప్పి
వున్నాడు - గనుక యిప్పుడున్ను దానికి కలిగివుండే వు
మాదం స్వస్థంకావడానకు ఆసుపత్రికి అంపించే

విషయములో ఆజ్ఞ అయిన ప్రకారం వర్తిస్తూ
వున్నాను--

చందు 19 మాహే యేప్రిల్ } తమవిధేయుడు
స॥ 1862 సంవత్సరం-- }

త, సుబ్బారావు గుమాస్తా.

No. 37.

గోదావరి డిస్ట్రిక్టు జాయింటు మేజి
స్ట్రేటు వారగు - జి - డే - లర్క్ - ఫేజు యిస్క్వై
యరు దొరవారి సముఖానకు

శివకోడు ముకాం శెకండు క్లాసు సబు మేజిస్ట్రేటు
యేలూరు వెంకయ్యవ్రాసుకొనిన అర్జీ-

ముకాం మజుకూరు యిలాకా మానేపల్లె కా
పురస్థుడయిన చీకటమల్లి సుబ్బాయి పెండ్లాము సుబ్బి అనే
50 సంవత్సరములు గలదాన్ని వాడరేవు కాపురస్థుడయి
న పెదపాటి వెంకన్న మానేపల్లిలో కర్రతో యెడమచే
తి జబ్బ దండెమీాద పొడవడంవల్ల గాయము మయినదని-

దానిపైనిమిడి పేగ్రీలాలు యీరాతేది పగలు 2 ఘంటలకు
యిక్కడికి తీసుకొని వచ్చినందున చూస్తే మెడం చేతి జబ్బ
మీద 2 అంగుళములలోతు అంగుళం పొడవు అరఅం
గుళం వెడల్పు గల గాయం వుంది విస్తారం రక్తం కారి
పోయినట్టు వున్నది కండ్లు చూపు లేదు మాటలేదు వా
యువచేత అటెంగుట్ల మెగుటలుగా వూపిరి మాత్రం వ
స్తూవున్నందున వైద్యునికి చెయ్యి చూపించి అతని
వల్ల లోపలికి అవుషధం యిప్పించినప్పటికి నిమ్మళం
లేక ఆగాయము వల్లనే ఆసుబ్బి సాయంత్రం 5 ఘం
టలకు చచ్చినందున పంచాయతీ వగయిరా చేయించి
డ్రెస్సరు పరీక్ష నిమిత్తం నరసాపురం సబుమేజస్ట్రేటుగా
రిపేర వుత్తరంతో శవమును పంపించి అనేకసాక్షుల్ని పట్టు
కోవడం, సాక్ష్యం సంపాదించడం వగయిరాల విషయ
మయి పోలీసువారి ద్వారా దిట్టపర్చి చేసున్నా
కనుక్కుంటూ వున్నాను విచారణా మీద తేలిన పర్య
వసానం ముందు జాహీరు చేసుకుంటూ వున్నాను
గనుక యీసంగతి మనవి వ్రాసుకుంటూ పంచా

యతీ రిపోర్టుల నకలు యిందుతో పంపించుకుం
టిని దాఖలు చిత్తగించవ కర్తలు దివ్యచిత్తానకు తేవలెను

తా 3 జూను 1865 సం॥ దేవ విధేయుడు

శివకోడు కేతులూరు వెంకయ్య సబుమేజ
స్ట్రేటు

No. 38.

మహారాజ రాజశ్రీ నెల్లూరు జిల్లా
జాయింటు మేజస్ట్రేటు దొరవారి స
ముఖానకు

దారగూడూరు తాలూకా హెడ్డాపుపోలి
సు వెల్లదండ్ల వెంకటాద్రి వుసలాంచేసి వ్రాసుకొన్న అర్జీ
తాలూకా మజుకూరులో చేరిన కొండవిపాడు
తాలూకు గ్రామ దస్తూరు 20లు ఆగ్రామ మందిగోపా
డి బిండ్లపేరడు యీదినం తీసుకొనివస్తూ రాత్రులకొ
ల్లపాలెంలో వాగులోకి వచ్చే వరకు ఆరుగురు దొం
గలు వచ్చి తన్ని కొట్టి ఆరురూపాయిలున్న అదికట్టి
వుండిన తనతాలూకు పంచాచున్న దోచుకొని పోయి

నారని వాడు యీనెల తే/ది పగలు 3 గంటలకు హాజరయి
నాతో చెప్పుకోగానే నేను తలుఖియ్యతు తీసుకొన్నాను
అందులో సదరహాంగ్రాము కాపులు కరణాలు తనవని వ
శాన డబ్బులు కలశ వుండే 20 రొఖ్ఖ రూపాయీలవ
యికం ఖజానాలో చెల్లించి రమ్మనుమని యిచ్చి పంపించి
నందు చేత తాను తే/దిన తీసుకొని వస్తూవుండే మొదల
పగలు రెండున్నర ఘాంటము ప్రొద్దు అయిన తర్వాతను
రావులకొల్లు పొలంలో వున్న వాగుకు 200 బార్ల దూ
రంలో రెండు చింత చెట్లు కింద ఆరుగురు మనుష్యులు-
పంచుకొని వుండి తాను వాగులో దిగి వస్తూ వుండగా
వాండ్లు వెనకడితి వచ్చి అందులో అయిదుగురు త
న్ను కింద పడతోశి తన పయిన వున్న గుడ్డతో తనపెడ
రెక్కలు కట్టివేశి ఆ రు20లున్ను అవి కట్టివున్న తనవాం
లూంకు 8 మూళ్ల పంచ రు౦-౬-౦ ఖరీదు గలది/న్ని
దోచుకొని పోయినారనిన్ని వాండ్లల్లో ముగ్గురి వద్దమూ
డు కత్తులు వున్నవనిన్ని, బోయ కులస్థులుగానున్ను వు
రచపాటి మనుష్యులుగానున్ను వుండినారనిన్ని యిద్ది

రు నల్లని వాండ్లున్ను ముగ్గురు ఎఱ్ఱటి వాండ్లున్ను మీ
సాలు వుస్తీలు వున్నవనిన్ని ముగ్గురు చల్లడాలు తొడుక్కొ
ని ముగ్గురు తెల్ల పంచలు కట్టుకొని వున్నారనిన్ని వాండ్ల
పేళ్లున్ను వారు యేవూరి కాపురస్థులయినది తనకుతె
లియదనిన్ని వాండ్లు తన్ను పడవేయ్యడములో ముక్కు
కింద రాయి తగిలి గీసుకొని పోయినదనిన్ని యిదమువ
క్షను కర్రతో కొట్టినారనిన్ని వాండ్లు వెళ్లేటప్పుడు గొ
ర్లవద్ద వక గొల్లవాడు తాను వున్న చోటికి ౨౦౦ గజా
ల దూరంలో వుండి ఆ దొంగలను చూచి వున్నాడ
నిన్ని వాడి పేరు తెలియదనిన్ని రావులకొల్లు కాపురస్థ
డని అనుకొన్నాననే మొదలయిన సంగతులు వ్రాయించి
నందున ఆ తక్షణం యిందుల పత్తా బయిటికి తియ్యడ
డముకు గాను తాలూకా మజుకూరు లాంసునాయుకు వ
గడాల రామస్వామినిన్ని 5 క్లాసు ప్యాదా ముత్తు లింగ
మునున్ను 6 క్లాసు పేదా బుచ్చి రెడ్డిపాలెం శేఖున్నీదును-
న్ను యేర్పాటు ఆ పేరటనే మాదిగె వాళ్లకి కూడా పెం
టు పెట్టుకొని పోయి అందుల జాడా బాంగాళి బారిం

చి యీరావహ్రత్తి వినియోంగపరచి నేరస్థుడను అజబాం
బు సమేతు పట్టి తీసుకొని రావలశినదని సుత్తీ దిట్టంచేశి
న్ని పొన్నలూరు యీనాంది పెరుమాళ్లుగాండనే కావల
గండు జాడాలు తీయుడమందు నేర్పుగలవాడవుటచేత
చోరీపోయిన సర్కారు పయికమును గురించి జాడా
లుపట్టి వాండ్లను పట్టితీసుకొని రమ్మనుమని తెలియప
రచి ఆపేదాలు వగైరాలతో కూండా పంపించియున్నప్ర
న్నాను — నేరస్థుయి అజబాంబులు సహారదారితినట్లు
గానే క్రమప్రకారం జరిగిస్తూవున్నాను — అనేరస్థు
లు వెళ్లేటప్పుడు రావులకొల్లు గొల్లవాడు చూచివు
న్నట్లు తెలుస్తూవున్నందున వాడికేమయినా వాం
డ్లు యెవరయినది తెలుసునేమోనని వాడు యెవరయిన
ది విచారించి పంపించమని రావులకొల్లుగ్రామ యీ
జమానను పేరను తాకీదు వ్రాయించివున్నాను — యిం
దుల పత్రా బయిటతీయడం వగైరా పనుల నిమిత్తం పే
ష్కార్ల పేరనున్ను అతరాపు హెడ్డాపు పోలయిను
ల పేరనున్ను వ్రాయించివున్నాను — సర్కారు దస్తుప

యికం వెంబడి గ్రామమునసపు పెద్దకాపు కరణాలు ము
దాం వగైరాలు వచ్చి ఖజానాలో చెల్లించిపోయిన ప
త్రమందు యీలాగు చోరీ జరగడముకు కారణాం వుం
డను వాండ్లు రాకుండా వాణ్ణే వక్తణ్ణే పంపించడంచేత
యీలాగు సంభవించడముకు కారణమయినట్లు కనపడు
తూ వున్నది గనుక యీపయికముకు ఆగ్రామకాపు
కరణాలు జవాబుదార్లు అయివాండ్లు అప్పుకోవ
లశినదిగా వున్నది కాబట్టి ఆపయికం రు ౨౦ లు వాం
డ్లవల్ల వసూలుచేయడమును గురించి ఆజ్ఞ దయచేయ
కర్తలు — వాండ్లు యిచ్చిన కయిఫియ్యతుకు నకలున్నుయిం
దులో వుంచుకున్నాను — చిత్తగించవలెను — 1857 సంవత్సరం
జూన్ 1 తేది పొన్నలూరు —

వెలదండ్ల వెంకట్రావు హెడ్డు పోలయిను —

No. 39.

మహారాజరాజశ్రీ నెల్లూరిజిల్లా జాయిం
టు మేజస్ట్రేటువారి సముఖానకు —

దావగూండూరు. తాలూకా పేంట్లాపు పోలీసు పెలి
దండ్ల వెంకట్రావు సలాంచేశి వ్రాసుకొన్న అర్జీ—

తాలూకా మజుకూరిలో చేరిన కొత్తపాడు
తాలూకా గ్రామకస్తు రు 20లు ఆగ్రామ మాదిగె
పాటి బండ్ల పేరడు తాలూకా ఖజానాకు తీసుకొ
ని వస్తూ వుండే మొదల మధ్య రావులకొల్లు పొలము
లో వాగులో ఆరుగురు దొంగలు ఆరూపాయలు
న్ను వాటి తాలూకు పంచానున్న దోచుకొనిపోయి
న విషయమై ఆనేరస్థులు యెవరయినదీ ఖారోజులు తేసి
పట్టి తీసుకొని రావడముకు లాంసు నాయకు పగడాల
రామస్వామి వగయిరాలను పంపించినానన్న మొదలయ్యి
సంగతులుతో జూన్ నెల / తేదీ నెం13రు అర్జీవల్ల విశద
పరచుకొని వుండడములునది - యీజాడాలు తీయ
బోయిన లాంసునాయకుపగడాల రామస్వామి,
పేదాలు ముత్తులింగం / బుచ్చిరెడ్డిపాలెం శేఖమ్ముడు
నాపేర వ్రాశిన రిపోర్టులో తామున్న యానాది
పెరుమాళ్లగాడు, ఆపేరాయి, దొంగలు కొట్టిన

స్థలానకు ఆదినమే పోలీసు చూచినదేగాక కొండిశె
ట్టి చెర్వువుకు వేపలకువచ్చిన జనాన్ని విచారిస్తే ఆ
నుమానపు మనుష్యులు వచ్చినదీ రానిదీ తెలుస్తున్న
దని పెరుమాళ్లగాడు చెప్పినందున. అక్కడికిపోయి
విచారించగా అనుమానపు మనుష్యులు వచ్చినట్టు
గా తెలిశి రావులకొల్లుకు పోయి జాడాలు కట్టు
కొని కొంత దూరము వచ్చే వరకు రావులకొల్లువా
రుకూరు, వీడి పొలిమేరమీదను గ్రామస్థులు
వ్రాశి వున్న చిత్తాయున్ను యిర్నాలు నామాలున్ను
పడి వున్న వనిన్ని జాడాలు పత్తిమటికి పోతూ వున్న
వనిన్ని తెలియచేశినారు తిరిగి నిన్నటిదినం నాకు పంపినరి
పోర్టులో తామున్న పొన్నలూరి యానాది పెరు
మాళ్లగాడు, రావులకొల్లు యానాది అంకడు,
జాడాలు పరిత్తించినంతలో అవి చుండి. డివిజను
లో చేరిన తిమ్మపాలెం తాపురస్థులున్ను దగ్గరా
ముడు, ఆ పాపడు, ఆ అంకడు, ఆ చంద్రయ్య,
బొగ్గుపాడు మజరా అంతెరెడ్డి పాలెం తాపురస్థుల

యిన చొప్పది బసవన్న కొడుకు పైరాబత్తుడ్ని, వీండ్ల అయిదుగురి జాడాలు అని యీనాడులు చెప్పడమేగాక కొండిశెట్టి చెరువుకు తాము యీనెల/తేది చేపలనిమిత్తం వచ్చినట్టు పొన్నలూరి మాలవాండ్లున్ను చెప్పినందున ఆమాట వాస్తవమేనని చెరువ్వారు మజరా రామన్నపాలెం మాదిగె తాడిపర్తి అంకడనే వాండున్ను ఒప్పుకొన్నందుననున్ను జాడాలు తిమ్మపాలెం పొలమేరలోకివచ్చినందుననున్ను వాండ్లు అయిదుగురు అనుమానపు మనుష్యులని తెలియటం వల్లనున్ను తాము ఆక్షణికి పోయి చూస్తే అగత పడతేదనిన్ని వాండ్ల యిండ్లు సోదా చూడడముకు వుత్తర్వు కావలెననే మొదలయ్యిన్ని సంగతులు వ్రాశివున్నారు - గనుక వాండ్ల యిండ్లు క్రమప్రకారం సోదా చూడవలశినదనిన్ని ఆజబానుతో కూడా ఆనేరస్థులను పట్టి తీసుకొని రావలశినదనిన్ని తిరిగి తాకీదు వ్రాయించి వుండడమేగాక యీనెల ౧తేది రావులకొల్లుకుపోయి విచారించిన్ని ఆదొంగలు కొట్టిన

స్థలం చూచిన్ని ఆగ్రామ ముదుపు తాలూకు యిరసాలు నామాదస్తు చిఠా దొరికిన వయినంతోటి పోర్టు నాతావుకు రావడముకు పూర్వంనేను ఆగ్రామముకు వెళ్లి తెలుసుకొనిన్ని అందుల పత్తా తియ్యవలశినదిగా ఆగ్రామ యజమానులు, పెద్దకాపులు, కరణాలు, వీండ్లకు తగిన బందోబస్తు చేశిన్ని నేనున్ను వయివిచారణ చేస్తూవుండగా నిన్నటిదినం రాత్రి సదరు పేదాలు వ్రాశినరిపోర్టు రాబడినది. అందువల్ల కొర్విపాడు గ్రామస్థులు వ్రాశిన యిరుసాలు, నామాదస్తు, చిఠాల వల్ల రు-20-లకు 0-6-0 లు తక్కువగా రు-19-10-0-లు ముదుపు వాండ్లు పంపిస్తే ఆపయికం చోరీపోబడినట్టున్ను వీరడు వ్రాయించిన ప్రకారం రు 20లు చోరీపోనట్టున్ను తెలుస్తున్నది వీండ్లు జాడాలుమేదనున్ను పోబిడ్డ మీదనున్ను పోయి తెలుసుకొన్న పేర్లు గలవాండ్ల కాపురస్థలములయిన సదరు గ్రామాలు చుండి డివిజనులోచేరినవి గనుక ఆనేరస్థులను పట్టవలశినదిగా డివిజన్

హేండ్లాప్పు పోలయిసు పేరనున్ను ఆ రాజాగారి పేర
నున్ను హుకుం దయచేయించిన పత్రమందు వాండ్లు ప
ట్టు బడకముకు సందేహము లేనట్టు తోస్తున్నది - వాం
డ్లు పట్టు బడితేనేకాని. ఫిర్యాది మాంచి గుర్తించి యీనే
రం జరిగించినది వాండ్లయినది కానిది తెలుసుకోవడము
కు అనుకూలం వుండదు కాబట్టి యీవయినం విశ
దం నిమిత్తం వ్రాసుకొన్నాను ఆప్రకారం వారి పేర
ను హుకుం దయచేయించే బాబతులో చిత్తానుసా
రం ఆజ్ఞ దయచేయ కర్తలు - చిత్తగించవలెను

1857 సంవత్సరం జూన్ తే 4 ది	వెలదండ వెంకట్రావు -
పొన్నలూరు ————	హేండ్లాప్పు పోలయిసు.

No. 40.

మహారాజశ్రీ రాపూరు తాలూకా
మేజస్ట్రేటు బంగ్గారామస్వామి నాయు
డుగారి సముఖానకు.

బెల్లోర్లపల్లెగ్రామ మునసబు వంకపొలు ఆదిప

రెడ్డి వ్రాసుకున్న రిపోర్టు -

మదారుపేట కాపురస్థుడయిన వావింటి పత్తి గురవ
డు అనే మాలవాణ్ణి యీనెల తే 2 ది సిద్ధవరము అనే
గ్రామమునకున్ను మాగ్రామమునకున్ను మధ్యె దొంగ
లు కొట్టి వాడి తాలూకు ౪ నూలు వారలు మొదల
యినవి దోచుకొని పోయినట్టున్ను సదరు మాలవా
డు సిద్ధవరము అనే గ్రామమునకు వెళ్లి ఆగ్రామకా
వలికానితో నేగ్రామ పొలములోనన్ను దొంగలు దో
చుకొని కొట్టినారని చెప్పి అక్కడినుంచి రాపూరుకు
పోయి యీసంగతి అక్కడి - స్టేషనులో తెలియచేసి
నట్టున్ను అంతట రాపూరు స్టేషన్ డిప్టిసార్జంటు
తానున్ను యిద్దరు జవానులున్ను సిద్ధవరం కావలివా
డున్ను కొందరు యీనాదులున్ను జాడాల మీదపో
యి ఆదొంగలను మాగ్రామ పొలములోనే పట్టు
కొన్నట్టున్ను కొన్ని సామానులు వాండ్ల దగ్గిర దొ
రికినట్టున్ను సదరహీ రాపూరు స్టేషన్ డిప్టిసార్జం
టు నాకు తెలియచేశి యీనెల తే౧ దిన రాత్రి ఖ

యిదీలను మాగ్రామమునకు తీసుకొని వచ్చి నాకు కనుపరిచినారు - అయితే ఫిర్యాదికి తన్ను దోచిన-పాలము యేగ్రామంలో చేరినది చక్కగా తెలియక అది సిద్ధవరముతో చేరినది అనుకొని తమతావుకు వచ్చి చెప్పుకొన్నట్టు సిద్ధవరం తావలవాడు, శంగంశెట్టి రాముడు వగయిరాలు నాతో చెప్పినారు యీ సంగతి నేనున్ను వాండ్లున్ను విచారించగా మాగ్రామమునకున్ను సిద్ధవరము గ్రామమునకున్ను పోలిమేర సరిహద్దులలో దోచుకున్నట్టు యేర్పడ్డది, ఫిర్యాది మాగ్రామమునకు వచ్చి యీ సంగతి మాతో చెప్పనే లేదు బంట్ల బంగారిగాడు యీ ఆదిగాడు అనే యిద్దరు దొంగలను నావద్దికి పట్టుకొని వచ్చినందున యీ ఖయిదీలను నేనున్ను రాపూరు స్టేషన్ డిప్టీసార్జంటు వగయిరాలున్ను విచారించి సంతలో యీ కింద వుదహరింప బడిన సామానులు తాము దోచుకొన్నట్టు చెప్పి, వాటిని కనపరచినారు- మొదట యీ సంగతి నాకు తెలియనందున

తమకున్ను పోలీసుకున్ను ముందుగా రిపోర్టు వ్రాసుకోలేదు రాపూరు స్టేషన్ డిప్టి సార్జంటు వగయిరాలు సదరు ఖయిదీలను రాపూరికి తీసుకొని పోయినారు గనుక యీ సంగతి విశద పరచడ మయినది-

ఖయిదీల తావున దొరకబడిన సామానులు-

౪ దొంగలతో కూడా తీసుకుని వచ్చిన మూలి వారలు

౧ మేకమాంసం తోలు కాళ్లు-

౧ మాగ్రామానకు తూర్పుగా అడివిలో పొదలో
పూడిచిపెట్టివున్న మట్టి బిళ్లి ప్రాయిన చుత్త-

౧ మాగ్రామానకు తూరుపుగా అడివిలో పోతేరమ్మ
బాడవలో కాలువ దగ్గర పొదలో యిస్కలో
పూడిచిపెట్టి వున్న పళ్లెం-

౨ యీగ్రామానకు వుత్తరంగా అడివిలో నేరేళ్లకా
లవ అనే ప్రదేశమందున యీతపొదలో వున్న
౧ కొత్త చెప్పుల జోడు
౧ పాత చెప్పుల జోడు

యీగ్రామానకు వుత్తరముగా అడివిలో యె

ల్లరాతి వద్దను పొదలో ప్రొండిబి పెట్టి వున్న రాగి కంకులు సుమారు రెండుముంతలు గింజలుఅవును

యీసామానులున్ను ఖయిదీలున్ను రాపూరుకు తేసుకొని పోయినారు గనుక తమకు మనవి వ్రాసుకున్నాను ఖావందులూ

No. 41.

మహారాజశ్రీ రాబర్ట్సు డేవిడ్సన్

యిస్క్వాయరు విశాఖపట్నం జిల్లా ॥ప్ర॥

॥అ॥ మేజస్ట్రేటు వారి సముఖానకు

. తిల్లి ముఖ్యా ప్రాణారావు హెడ్డు పోలయిసు తాలూకే కశింకోట 1856 సంవత్సరం జనవరి ది 3 రోజున మకాం మజుకూరునుంచి అనేక సలాములు చేశి వ్రాసుకొన్న అర్జీ విన్నపములూ ॥త॥

డివిజను మజుకూరు యిలాకా తిమ్మరాజుపేట గ్రామం నూతిలో పడి చనిపోయిన కొండకెర్ల కాపరస్థుడయిన దూందేకుల సన్యాశి మరణామును గురించి

న హేంతువ దరియాప్తు చాంతు వలశినదని ఖావందులు గడచిన నవంబర్ ది 26 తారీఖున నె 65 రున జారీ చేయించిన హుకుమున్ను యీనెల ది 24 తారీఖున నె 86 రున జారీ చేయించిన హుకుమున్ను సాదరై అందుల సంగతులు బోధ పరుచుకొని మనవి వ్రాసుకొనేది ఏమంటే - ప్రథమ హుకుం సాదరైన తరుణాంలో నేనా యుజ తాలూకు బంట్రౌతునున్న తిమ్మరాజుపేట గ్రామ పెత్తనదార్లు జనం 2 రినిన్ని గ్రామ చాకర్లు జన 3 రినిన్ని సదరు సన్యాశి వగయిరా దూందేకుల వాండ్లు నాంరుబు యిండితే వచ్చినప్పుడు హరిజరు వున్నారన తెలియ వచ్చిన జన 4 రు తురకలున్ను విమర్శించినాను నేను తిమ్మరాజుపేట వెళ్లి ఆగ్రామంలోనున్న ఆగ్రామానకు సమీపమందు వున్న మునగపాక పెదపాడు గ్రామాదులలోనున్న వున్న వాడికేను భోగట్టాచేశినాను ప్రథమ విమర్శ వల్లనేమి దరిమిలా విమర్శ వల్లనేమి పై భోగట్టా వల్లనేమి తిమ్మరాజుపేట కాపరస్థుడయిన దూందేకుల మదీ

నా సాహేబు తన తండ్రి తాలూకు మేతరపని తనకు దాఖలు పరిచి పట్టా యిప్పిస్తేనే తాని కులస్థులు తనయెండు ఆపని వుండకుండా అడ్డాలు చేస్తూ వున్నారని నాయుబు వద్ద ఫిర్యాదు చేస్తే విమర్శ నిమిత్తం బని పోయిన సన్యాశి వగయిరాలను పిలిపించి ముందు బాద్రాపల్లి వగయిరా గ్రామాదులలో పెండ్లిండ్లు అయ్యేటప్పుడు కులస్థులు చాలామంది పోగు అవుతారనిన్ని అప్పడోన్నే పరిష్కరిస్తామని పొమ్మని చెప్పినట్టున్ను అక్కడినుంచి నలుగురు దూదేకులవాండ్లు మజుకూరు సంతలోకి వెళ్ళి ఆ సంతలో నలుగురు విడిపోయి వకరిని వకరు కలియకుండా వెళ్ళి పోయినట్టున్ను సన్యాశి కొండకెర్ల వెళ్ళవలెనని వెళ్ళుతూ మార్గ మధ్యమందు వున్న తిమ్మరాజుపేట వద్దకువెళ్ళి ప్రమాద వశం పాతనూతిలో పడిపనిపోయినట్టున్ను కనపడుతూ వున్నది నాయుబు వద్దికి వచ్చినప్పుడు కొట్టించడం జరిగి వుండునని యోచించడముకు మోపు అయిన దెబ్బలు కలిగివుంటే కళింకోటకు రెండు కోసులు దూరంగా వున్న తిమ్మరాజుపేట పరియం

తం నడిచి వెళ్ళడముకు అవకాశం కలగదు చంపి నూతిలో పడవేశి వుందురని యోచించడముకు కళింకోటనుంచి తిమ్మరాజు పేటకు తీసుకొని వెళ్ళి అక్కడనూతిలో పడవెయ్యడముకు కారణం కనపడదు మదీనా సాహేబు వగయిరా తతిమ్మా ముగ్గురు జనం దూదేకులవాండ్లు కొట్టి చంపి వేశినారని వూహించడముకు పంచాయితీ దార్లు వ్రాయించిన పంచాయితిలో దేహమందు గాయములు గుజర్లు మొదలయినవి యేమి కనుపడ లేదనిన్ని కడుపు వుబ్బి వున్నదనిన్ని వ్రాయించి వుండుటచేత చంపి పడవేశినయడల కడుపు వుబ్బి వుండడముకు కారణము కనుపడదు పోలీని పెందిన మరణాము అయిన యడల ఫుకారా వల్లనైనా తెలియకమానదు అక్షిపుకారా యింతమాత్రం కలిగివుండలేదు జన 4రు దూదేకుల వాండ్లున్ను సంత వరియంతం వెళ్ళి సంతలో విడిపోయిన తరువాత సన్యాశిని యెవరయినా చూచి వున్నందుకు రుజువులు కనుపడవు సంతలో బంట్రోతులు కాపులో వుండే ఆచారం లేదు సంతలోకి స్వంతపనులు

మీాద వెళ్లిన బంట్రోతులు వగయిరాలు చూచి వుండురే మోనని దర్యాప్తు చేస్తే సన్యాశి కొండకెర్ల తాపరస్థు తప్ప టబాత వార్ణెర్ని యెరిగిన బంట్రోతుతే నాయిలాంకాలో తేరు పయిదార్లు వుండురేమోనని వూహింపబడమునకు సాయంకాలం వెళ్లి సంత సాగి విడిపోవడంబాత కళింకో ట. సంతనుంచి తిమ్మరాజుపేట వెళ్లినప్పుడు మార్గములో యేమి జరిగినదో అది కనుక్కోవడమునకు అప్పుడెల్లా కూడా యెవరెవరు వున్నారో తెలియలేదు తతిమ్మా దూదేకుల వాండ్లతో కలశి వెళ్లి వుండునో అన్న విభజన కనుక్కోవడమునకు సాధ్యము కాలేదు తతిమ్మా దూదేకులవాండ్లకు గాని నాంచుబుకు గాని చనిపోయిన సన్యాశి యెందు విరోధం వున్నట్టుగాని దెబ్బలాటలు జరిగి వున్నట్టుగాని వాడికెవల్ల నయినా తెలియబడలేదు ధనాపేక్షనులయి పారిపరిచి వుంటారని వూహింపబడమునకు సన్యాశి కేవల దరిద్రుడయి నిత్యకృత్యం జరిగించుకోవడ ముకే శ్రమ పడుతూ వుండే వాడయినట్టు వాడికెవల్ల తెలియబడుతుంది యీాహేంతువులవల్ల సదరు సన్యాశి

మదీనా సాహేబు వగయిరాలతో సంతలో విడిచిపోయి కొండకెర్లకు వెళ్లడములో దారిలో వున్న తిమ్మరాజుపేట నూతిలో ప్రమాదం బాత పడి చనిపోయినట్టు కను పడుతూ వున్నది గనుక యీా సంగతులు చిత్తానకు జాహేరునిమి మనవి వ్రాసుకొన్నాను- దివ్యచిత్తానకు తేవలెను.

డిల్లి ముఖ్య ప్రాణరావు-

హెడ్డు పోలీసు-

No. 42.

మకాం గన్నవరం
ది ౯ జనవరి 1866సం॥

కృష్ణా డిస్ట్రిక్టు ఆ॥కలైక్టరు డి యెంవర్ప

భేజు యిస్క్వయిరు దొరగారి సముఖానకు

నూజవీడు డివిజను ఫష్టు క్లాసు సబు మేజస్ట్రేటు తిమ్మరాజు వెంకటాచలం వ్రాసుకున్న అర్జీ-

డివిజను మజుకూరు యిలాకాలో ౯౦౦౦ మంది జనాభాకన్న యెక్కువ జనం గల గ్రామములు యెన్నివు

న్నవి వకతేష్టు పంప వలశినదని కిందటినెల ది 28 తారీఖుగల నెం/రు హుకుం సాదరు చేయించినారు-

యీ యిలాకాకు అయిదువేల జనము కంటే యెక్కువ మంది గలగ్రామం నూజవీడు వక్కటి వున్నది- 1271 ఫసలిసాలున దాఖలయిన జనాభా లెఖ్ఖ దాఖలా 5534 జనము ఆగ్రామంలో వున్నట్టు కనపడుతున్నది యిప్పుడు అంతకంటే జనము యిజ్రేజు- అయినది, తిఖ్రేజు అయినది యిప్పుడు తిరిగి జనాభా యెన్నిక యెంచితేనే గాని రూఢి తెలియదు నేను ఆగ్రామం వెళ్లి యెన్నిక చేయించి అందుల పర్యవసానం వెనకనుంచి విశదపరుచు తున్నాను గనుక యీసంగతి మనవి వ్రాసుకున్నాను-

తమవిధేయుడు-

No. 43.

ది 30 జనవరి 1866 సం॥ }
ముకాం నందిగామ }

కృష్ణా డిస్ట్రిక్టు ఆక్టిఙ్ కలెక్టరు దొరవారికు డి

ప్యూ. ఒర్టర్ భేజు యిస్క్వయరు దొరవారి సముఖానకు-

నంది తాలూకా అక్టిఙ్ శరస్తాదార్ యింపూ జిర్ జయింతి లక్ష్మి నారాయణం వ్రాసుకున్న అర్జీ

53 గ్రామాందుల కరణాలు హాజరయి జమాబంది లెఖ్ఖలు వ్రాస్తూ వున్నారనిన్ని తక్కినవారినిన్ని త్వరగా హాజరు పర్చుకొని లెఖ్ఖలు తయ్యారు చేయిస్తాననిన్ని యీనెల ది 27 తేది నెం 9రు అర్జీ ద్వారా విశద పరుచుకుని వున్నాను-

యీ తారీఖు వరకు 105 గ్రామాందుల కరణాలు హాజరయి లెఖ్ఖలు వ్రాస్తూ వున్నారు 30 గ్రామాందుల తాలూకు 10 నెంబర్లు సముజాయిషీలున్ను వాటితో చేరిన పోరం బోకలుసాగు వగయిరాలు తెలిశే ఖిల్లర లెఖ్ఖలున్ను యీసరికి తయ్యారయి తనఖీ అయినది తక్కినవారు వ్రాస్తూ వున్నారు యింతా 10 గ్రామాందుల కరణాలు రావలశి వున్నది వారినిగురించి జవానులను వగయిరాలను పంపించి తగు జాగ్రత పెట్టి వున్నాను వారినిన్ని పిలిపించుకుని శీఘ్రం

గానే తెఖలు తయారు చేయిస్తూ వున్నాను గనుక

విశదం కొరకు మనవి వ్రాసుకొన్నాను-

తమ విధేయుడు

దుప్పలపూడి సూర } జయంతి లక్ష్మీనారాయణ

ల్యే గుమాస్తా } ఆ॥ శిరస్తదార్ యింబాంజీ

No. 44.

శ్రీన 1866 సం॥

ది 23 యేప్రల్

మకాం బట్ల పెనివిడు

క్రిష్ణా డిష్ట్రిక్టు కలెక్టరు వారయిన

మహారాజ రాజశ్రీ జీ. థార్న్‌హిల్

దొరగారి సముఖమునకు

దేవరకోట పరగణా జప్తి గ్రామాదుల రేమేజం

టు పల్లూరు ఆనందరావు వ్రాసుకున్న అర్జీ-

జప్తి యిలాఖా గ్రామాదులలో పాలుసా

లు కుంటల బాంబత్తున్న, నల్లవరి వగయిరా గల్లా

తాలూకున్న / వసూలుచేశిన పయికము రు 2350-0-0

రెండువేల మున్నూట యాబయి రూపాయిలు

యిర్సాలు కట్టించి అలా పాయిదా యిర్సా

లు నామా ప్రకారం ఆదస్తును జప్తి జవాన్ త్రో

వి రామబ్రహ్మం। భట్ల పెనుమర్రు సబుస్టేషను కనిష్టే

బిల్‌సులు నె 62 రు ఫష్టుక్లాసు సుబ్బారాయుడు నె

135 రు లాలమ్మడు నె 568 రు సర్వారు బేగు వగయిరా

గుజరాతు బందరు హుజూరు ఖజానాకు యి

రసాలు చేసుకున్నాను గనుక యీ పయినవుఖర

ఖుదుల వారి చిత్తానకు విశదము నిమిత్తము మనవి

వ్రాసుకున్నాను

మరిన్ని సదరు దస్తుయొక్క పెట్టె తేసుకొనిపో

వేల్యే మజూర్లకు ముట్టచెలశిన కూలి రు-0-12-0

లు వసూలు దస్తులో ఖర్చు వ్రాయించి యిప్పిస్తూ

వున్నాను గనుక యీ సంగతిన్ని మనవి వ్రాసుకున్నాను

దివ్య చిత్తానకు తేవలెను

తమ విధేయుడు

పల్లూరు ఆనందరావు

జప్తి రేమేజంటు

No. 45.

1866 సం॥ ది 27 జనవరి

మకాం నందిగాము

కృష్ణా డిస్ట్రిక్టు ఆ॥ కలక్టరు వారగు ఓ. వే. ఎర్లు. ఛేజు యిస్క్వైరు దొరగారి సముఖానకు

నందిగాము తాలూకా ఆ॥ శిరస్తాదారైన ఛార్జి జంటుంతి లక్ష్మీ నారాయణ వ్రాసుకొన్న అర్జీ...

తాలూకు మజుకూరు జమాబంది ఫయిసలా నిమిత్తం యీనెల ఆఖరులోగా విజయం బాంతుడ మప్పుతుందిగనుక తెఖీలు సముజాయిషీలు శిద్ధం చేయించ వలశినదని ఖామందులవారు తహశీలుదారు పమిడి ఘంటం రామదాసు పంతులవారి పేరను యీనెల ది 22 తారీఖున దయ చేయించిన నెరరు హుకుం తే 25 ది రాత్రి 8 ఘంటలకు నాకు అందినది...

యీతాలూకా తహశీలుదారు పమిడి ఘం

టం రామదాసు పంతులు పింఛను పుచ్చుకోవడముకు అంగీకరించబడి ఆయితజు తిమ్మరాజు వెంకటాచలం పంతులు పాయింటు అయినారనిన్ని రామదాసు పంతులుగారి పరంగావుండే ఛార్జీని వప్పగించుకొని వెంకటాచలం పంతులుగారు రాగానే ఆయనగారికి యిచ్చి వెయ్యవలశినదని సబుకలెక్టరు దొరవారు యీనెల ది 20 తారీఖున నాపేర హుకుం వ్రాయించినందున హుకుం ప్రకారం రామదాసు పంతులగారి వద్ద ది 22 జనవరి తారీఖున ఛార్జీ వప్పగించుకొని ఆసంగతి తే 23 ది నెం 7రు అర్జీ ద్వారా ఖామందులవారికి విశద పరచి వున్నాను.

సదరు నెరరు హుకుం నాకు అందిన యీనెల ది 25 తేది రాత్రే కరణాముల నిమిత్తం తాఖీదులు వ్రాయించి జవానులను పంపించిన్ని జగ్గయ్యపేట డివిజన్ కింద చేరిన గ్రామముల కరణములను పంపించ గలందులకు చిఠ్ఠి తహశీలు దారుగారి పేర వ్రాశిన్ని వున్నాను యీతాలూకా హాలుసాలుకు

ఫయిసలా కావలశిన జాంయింటు గ్రామాందులు- 115 యింజు మతే 53 గ్రామాందులు కరణాంలు యీంరోజు వరకు హాజరయి నాలుగు జప్తా ప్రకారం సముజాయిషీ వగయిరాలు వ్రాస్తూ వున్నారు యింకా 62 గ్రామాందుల కరణాలు హాజరు కావలశి వున్నది, వకసారి తాకీదు చూంచిన మాత్రముతో హాజరు కావతె నే భయం కరణాలకు లేదు రెండు మూడు సార్లుౘ జవానులు తిరిగితే నే కాని యిదివరలో రాకుండా వుండే స్వభావం యేర్పడి యున్నది, అందువల్ల కరణాముల నిమిత్తం వెంట వెంట మనుష్యులను పంపిస్తూ వున్నాను సాధ్య మయినంతవరకు త్వరగానే అందరిని రప్పించుకొని లెఖ్ఖలు తయ్యారు చేయిస్తాను...

అదంగల్ తనకీలు త్వరగా పూర్తిచేశి రిపోర్టు చేయగలందులకు యినస్పెక్టర్లకు పేర లేటు తహాశీలుదారుగారు యిది వరకే తర్పుగా వ్రాయించి వున్నారు యీం సరికి 52 గ్రామాందులు

తనకీలు పూర్తయినట్లు యినస్పెక్టర్ల వల్ల రిపోర్టులు రాబడి వున్నది.

ఖామందులవారి హుకుం అందిన లగాయితు యీ కరణాలు రావడమును గురించిన్ని లెఖ్ఖలు తయ్యారు కావడమును గురించిన్ని సాధ్య మయినంతవరకు త్వరగా పూర్తి కాంగల జాగ్రత పడుతూ వున్నాను గనుక యీం సంగతి విశదం నిమిత్తం మనవి వ్రాసు కొన్నాను.

దస్తూరి వుప్పలూరి- తమ విధేయుడు
సూరన్న జయంతి లక్ష్మినారాయణ
గుమాస్తా- అ. శిరస్తాదార్ యించార్జి-

No. 46.

మహారాజశ్రీ యస్- డబ్లియూ-
రాబర్ట్సన్ యిస్కాయరు కలెక్టరు జి
ల్లా రాజ మహేంద్రంగారి సముఖానకు-
దావులూరి వెంకటరావు అమల్దారు తా

లూకే మొగల్తుర్రు వ్రాసుకున్న అర్జీ విన్నపములు

తాలూకే మజుకూరు తాలూకు అనగా ౧౮౭౭ సంవత్సరం అక్టోబరు నెల తాలూకు జమా ఖర్చులు వగయిరా నెల సరి తెఖీలు పంపించుకుంటిని యిందులో యింక్లోజు చేసుకున్న పెహరిస్తు ప్రకారం తెఖీలు దాఖలు చిత్తగించ వలెను.

దివ్య చిత్తానకు తేవలెను. మొగల్తుర్రు

౧తేది నవంబర్ అనగా ౧౮౭౭ సం॥

ద॥ దావులూరి వెంకట్రావు

అమల్దార్ తాలూకే మొగల్తుర్రు

No. 47.

గోదావరి డిస్ట్రిక్టు ఆక్టింగ్ కలెక్టరు
వారగు- జేమ్సు- ఫ్రేజర్- యిస్క్వైరు
రు దొరవారి సముఖానకు-

నరసాపురం తాలూకా తహసీల్దార్ ధారువార వెంకన్న వ్రాసుకున్న అర్జీ..

వుంది తాలూకా యిలాకా ______ వెంకటాపురం కాపరస్థుడయిన్ను పెనుమత్స నరసరాజు తాలూకే మజుకూరు యిలాకా గుడిమెళ్లంక కాపరస్థుడయిన్ను అల్లూరి అబ్బంరాజు రామభద్రరాజు సర్కారుకు చెల్లించ వలశిన బాకీ పయికం తాను చెల్లించ గలందులకు వొప్పుకుని నావద్ద దాఖలు చేసిన ముచ్చిలకాకున్ను ఆసొమ్ము చెల్లించి యిస్పందుకు జమ కట్టుకోబడి వున్న చిఠా బుక్కున్ను నకలు యిప్పించ వలశినదని కోరి నావద్ద దాఖలు చేసుకున్న అర్జీన్ని నరసాపురం డిస్ట్రిక్టు మునసబు కోర్టు వారు వ్రాయించిన ప్రొసీడింగు యొక్ ప్రాక్టున్ను దాఖల్ చేసినందున అది యిందుతో పంపించుకుంటిని. దాఖల్ చిత్తగించి సదరు నరసరాజుకు నకలు యిప్పించడమును గురించి చిత్తానుసారం ఆజ్ఞ దయ చేయించ వలెనని వేడుకుంటున్నాను..

దివ్య చిత్తానకు తేవలెను.

ది ౬ శెప్టెంబరు ౧౮౪౮ సం॥ తమ విధేయుడు

ధారువాడ వెంకన్న

తహసిల్దారు అని వున్నది

No. 48.

దాఖల్ ౧౦ తేది సెప్టెంబరు ౧౮౫౨ సం॥

మహారాజశ్రీ ప్రాక్టెసన్న వుల్యం
రాబర్ట్సన్ యిస్క్వాయర్ కలెక్టరు జి
ల్లె రాజమహేంద్రి వగైరా సముఖానకు
మచిలి బందరు జిల్లా కలెక్టరు వారి కచ్చేరి
లో సాల్టు రయిటరు అయిన అరవల శీతారా
ముడు వ్రాసుకున్న అర్జీ విన్నపం- ది ౨౨ ఆగ
ష్టు ౧౮౫౦ సం॥ తారీఖున తమరు నాపేరను వ్రా
యించిన హుకుం సంగతి మేస్టర్- రశల్. ధొరగా
రితో మనవి చేసి అయిన శలవు ప్రకారం తమపే
ర మనవి వ్రాసుకునేది యేమంటే- స్వ ౧౨౬౨ ఫస
లిలో యీ జిల్లా తాలూకు వుప్పు గె ౧౦౫౩-

పురోఖ్తు అయినది యీ సాలు షురు వరకు గె-
౧౦౬౬- వుప్పు నిల్వ వున్నది సాలు గుజస్తాలో
పురోఖ్తు అయివున్న వుప్పుకంటే హాలుసాలున
వున్న పురోఖ్తు యెక్కువగా వున్నది యింతే కొత్త
వుప్పు పండించే పర్యంతరం దనుకా సదరహి నిల్వవు
ప్పు పురోఖ్తుకే చాలవచ్చు వున్నందున అక్కడికి వుప్పు
పంపించడానకు సందర్భం తగలదు గనుక వేరే తపిశీలు
తెలియ వ్రాసి పంపించలేదు- దివ్యచిత్తానకు తేవలెను-

మచిలిబందరు ౫ సెప్టెంబరునెల ౧౮౫౦ సం॥ } అరవల శీతారాముడు సాల్టురయిటరు అనివున్నది

No. 49.

నెం ౧౬౩ రు॥ అ దాఖలు ది ౫ సెప్టెంబరు ౧౮౪౯ సం॥
స్వ ౧౨౫౯ ఫసలి

మహారాజశ్రీ యఫ్. యెచ్చ్. క్రోజియర్
యిస్క్వాయరు విజయ నగరం జమీన్దారి.
స్పెశియల్ యేజంటు దొరవారి సముఖానకు
గుడివాడ తాన్యా యిలాకా మజ్జపేట కాపర

పుడయిన్ని కర్రి అప్పాయ వ్రాయించి దాఖల్ చే
సుకున్న అర్జీవిన్నపములు యేమంటే సదరు తాలూ
యిలాకా రెడ్డిపల్లె అగ్రహారం ముస్తాజరు గార
య్యి మేష్టర్- ముల్లిబం ధారగారి తరఫు వ్యవహారక
ర్తుడయిన బలిపత్తి బాపిరాజు బహుకాలంనుంచి
నేను దున్నుకుని జీవనం చేస్తూ వున్న మాన్యపు భూ
మి మీద -౧౦- రూపాయీలు జిరాయితి భూమి
జమలాచేశి అది దున్నితేగాని యీ మాన్యం భూ
మి నీవు సాగుబడి చెయ్యవద్దు అని నిర్బంధం పెట్టితే
మంచిదని మూడు సంవత్సరములనుంచి సదరు పదిరూ
పాయీలు భూమిని నేను సాగుబడి చేయ్యడము
కు అంగీకరించి నాలో పాయితారి యర్రాజు స
న్యాశి పట్టిసాయంచ్య్యి వగైరాలను కుమ్మకు చేసుకు
ని సదరు భూమి అమరకం చేసుకుని యేసాలు రూ
పాయీలు ఆసాలు వెళ్లిస్తూ వుండగా యీసా
లున మరి పది రూపాయీలు భూమి మీద విలా
భా చేశి నన్ను పత్తున సంతకం చేయించి యిప్పుడు

రూపాయీలు యిమ్మనమని నిర్బంధ పెడుతూ
వున్నారు- గనుక ఖామందులు వారుజూరున మని
వి చేసుకునేది యేమంటే సాలాబాదు ప్రకారం వి
బోధన కేశివేసి పదిరూపాయీల భూమిన్ని-
తప్పించి నేను దున్నుకునే భూమి సాగుబడి చేసు
కోనిచ్చే లాగున సదరు తాలూకా ఆమీనుగారిపేర
హుకుం వ్రాయించ గలందులకు ప్రార్థిస్తూ వు
న్నాను...

౧౮౫౫ సం॥... }
సెప్టెంబరు నెల ౪ రోజు } నిశాని॥ అప్పయ్య

No. 50.

కృష్ణాడిస్ట్రిక్టు- ఆక్టింగ్ కలెక్టరు
వారగు. టి- యే- బర్ట్- జేస్ యిస్క్వైరు
రు దొరగారి సముఖానకు-

బందరు తాలూకా తహశీల్దారు మేస్ట
రు పీటర్ డెంమ్సు వ్రాసుకున్న అర్జీ---

తమరు యీనెల తే౧౧దిని నెంబరు వ్రా

ఇయించిన హుకుములో గురికే పల్లె అగ్రహారం ఇ
ది వరకు జప్తులో వున్న పక్షముకు జప్తు విడదలచే
సేదని వ్రాయించినారు.

ఈ గ్రామం ఇది వరకున్న జప్తిలోవు
న్నందున ఆ గ్రామం జప్తీ విడదలచేసి అగ్రహారీకు
ల పరం చేయించబడమయినది.

ఆ గ్రామం తాలూకు అయివజు వసూ
లు అయి డిపాజిట్లులో యేమిన్ని నిలవ లేదు గనుక
విశద పరచుకున్నాను — తమ చిత్తానకు తేవలెను.

౧౮౭౩ సం॥ } తమ విధేయుడు
అక్టోబరునెల ౧౫తేది } జే, పేటర్‌టౌంసు అని వున్నది.

No. 51.

కృష్ణా డిస్ట్రిక్టు సబుకలక్టరు ఇంచార
ర్జి వారగు. ఏ. ఆర్. హార్ట్సిన్సు ఇస్క్వయరు
దొరవారి సముఖానకు:

బందరు తాలూకా తహశ్శీలుదారు మేస్తరు పే

టరు జేమ్సువ్రాసుకున్న అర్జీ.

సెట్లుమెంటు ఆఫీసువారు ఈనెల ౧౧తేది
నెం ౧౭౨౧ రున నాపేర వ్రాయించిన హుకుములో.
ఈ తాలూకా గ్రామాదుల యొక్క సెట్లిమెం
టు శిస్తులు రిహాతులకు వినిపించి టిక్కెట్లు బటువాడా
చేయించడముకు దరోబస్తు రిహాతులను ఈనెల తే
౧౮ది నిగాని ఇంలోగాగాని వారి పైసల్ నిమిత్త
ము హాజరు పెట్టవలశినదని వ్రాయించినారు.

ఆ తుల-మన్నూరు-పెద్ద-చినవాడ్రేవుక గ్రామాదు
ల రిహాతులనున్ను ఈనెల తే౧౮ది వారి ఎదు
ట హాజరు చెయ్యడముకు జవానులపేర తాకీదు
లు వ్రాయించి పంపించి వున్నాను గనుక ఈసం
గతి విశద పరచుకున్నాను. దివ్యచిత్తానకు తేవలెను.

౧౮౭౭ సం॥ తమ విధేయుడు
అక్టోబరు ౧౬తేది. పేటరు జేమ్సు.

No. 52.

మహారాజశ్రీ. యఫ్. యెల్సి-త్రాలి

యిస్పెక్టరు విజయనగరం జమీందా

రి స్పెశియాల్ యేజంటు మేజిస్ట్రేటు దొ

రవారి సముఖానకు-

విజయనగరం తాలూకా యిలాకా నెలవలి కాప రస్థుడైన వెంకభోగి వ్రాయించి దాఖలు చేసుకొన్న అర్జీ విన్నపములు యేమనంటే.

మజుకూరు జిరాయితీ రహితు అయిన వెంకస న్యాశి అనేవాడు నాతాలూకు నేను దున్నే ఖం ధాన్యం పండే భూమిని జయంతి లక్ష్మయ్య మా న్యంలో మూడు సంవత్సరములనుంచి కల్పుకొందు కుంటూ వున్నాడు మాకు వుమ్మడిగా వున్న ర్పు ౫గల శిస్తు గల కుంపటి ఇచ్చె తాలూకు భూమి తాను వక్కడే అనుభవిస్తూ వున్నాడు యీ సంగతి లేటు అమీనుగారితో చెప్పుకుంటూ వుంటే విచార్స్తా నని కాలహరణం చేసినారు కాబట్టి నేను సర్కారు

సొమ్ము చెల్లించుకుంటూ వున్నాను నాకు నష్టము రా వడము న్యాయం కాదు గనుక సదరహీ సన్యాశిన్ని నాతాలూకు సాక్షులనున్ను పిలిపించి విచారించి సదరు మూడు సంవత్సరములకు నాకు వచ్చిన లుకు సాను గెం ధాన్యమున్ను కుంపటు బుక్కె తాలూ కు శిస్తులో సావంతు రూ ౨౪ మెప్పున సంవత్సర ములు ౩కి రూపా ౭౫ నున్ను నాకు యిప్పించ గలందు లకు ప్రార్థిస్తూ వున్నాను చిత్తగించవలెను-

౧౮౬౫ సంవత్సరం ఫిబ్రవరి తేదిః -   వెంకభోగి నిశాని-

No. 53.

మహారాజశ్రీ- యఫ్- యెల్సి- త్రాలి

యిస్పెక్టరు విజయ నగరం జమీన్

దారి స్పెశియాల్ యేజంటు దొరగా

రి సముఖానకు

బొడవరం తాలూకా యిలాకా కసుబా బొడ వరం కాపురస్థుడయిన అన్నదానప్ప ఉమాపతి

వ్రాసుకొన్న అర్జీ విన్నపము-

తాలూకా మజుకూరు యిలాకా గ్రామాదులలో జప్తు అయివున్న మొఖాసాలు- అగ్రహారాలు- మాన్యములయొక్క హక్కుదార్లున్ను. విమర్శ నిమిత్తం వారివద్ద వున్న దస్తావేజులతో తమ హుజూరుకు పంపించవలశినదని తాలూకా అమీన్ గారి పేర యీలోపయినం తమరు హుకుం జారీచేయించినందున తాలూకా మజుకూరు యిలాకా చోడవరం- పకీరుసాహేబుపేట గ్రామములలో మాకువుండబడ్డ మాన్యపు భూములు జప్తులోవుండుటచేత అన్నవస్త్రములకు బహు యిబ్బంది పడుతూ వుండి ఖామందులు యీ హుకుం జారీచేయించినందుకు న్యాయం దొరుకుతుందని సంతోషించి మావద్ద వున్న దస్తావేజులతో హాజరై వున్నాను గనుక నావల్ల తెలియవలశిన సంగతులు దరియాప్తు చిత్తగించి న్యాయం దయచేయించ సదరు. భూములు జప్తి విడదల చేయించవలెనని ప్రార్థి

స్తూ వున్నాను. దివ్యచిత్తానకు తేవలెను.

౧౮౪౦ సంవత్సరం మే తే ౬ ది- ఉమాపతివ్రాలు

No. 54.

మహారాజశ్రీ- యఫ్- వ్రాల యిస్క్వై
యరు విజయనగరం జమీన్దారి స్పెశి
యాల్ యేజంటు దొరవారి సముఖానకు-

విజయ-నగరం తాలూకా యిలాకా మ| కరియాలపేట జిరాయితీ రహితు అయ్యి కందినారాయుడు- పిళ్ల పయిడాయ- వెన్నెముసలాయ- అయ్యి 3 జనం వ్రాయించి దాఖల్ చేశిన అర్జీవిన్నపములు---

మ|| తాలూకు ౬ంరూపాయలు శిస్తుగల చెలము చెరువున్ను ౧౨ం ర్పు- శిస్తుగల యెర్ర చెరువున్ను కానాకాలంనుంచి మరమ్మతు లేక మిక్కిలి శికస్తు అయినందున ఆభూములు దున్నే రహితులకు పంట నష్టం వచ్చునందున స్వ ౧౨౬౨ ఫ

సలలో నున్న- స్న- ౧౨౮౮ ఫసలిలో నున్న స॥ చె
రువులకు మరంమతు చేయించవలశినది అనిన్ని ఆ
చాం। మరమ్మతు చేయించని యడల ఆ భూములు.
అతుకుబడి కావనిన్ని తాకీదా మజుకూరు అమీ
ను పొత్తూరు అనంతయ్య పంతులుగారితో మేము
అగపరుచుకుంటే స॥ తాలూకు భూములు వ్యవ
సాయం చేసే రయితులు యావన్మంది ఆ చెరువు-
లకు తావలశిన రూపాయీలు యెక్కడనయినా బ
దులు చేసి మరమ్మతుపని జరిగిస్తూ వుండవలశినది.
అనిన్ని యిందునగురించి మహారాజశ్రీ దొరవా
రి పేర అర్జీ వ్రాశి మరమ్మతు శెలవు తెప్పించి.
యెంత మరమ్మతు చేశినారో ఆపని తనికీ చే
యించి సదరు రూపాయలు మాకు ముజరా
యిప్పిస్తామనిన్ని అమీనుగారు శెలవు యిచ్చి
నందున- స్న- ౧౨౮౯ ఫసిలిలో సదరు వేతెముచె
రువు పయిని రూ- ౪౦న్ని యెర్ర చెరువు యిస్తు
వా పయిని రూ ౫౦న్ను చెరశి ౯౦ రూ-లు వకసా

హాయితారు వద్ద వడ్డికి బదులు చేశి సదరు రెండు
యిస్తువాల పయిని మరమ్మతు చాయడమయిన
ది- అయితే సదరు యిస్తువా పయిని మేము మ
రమ్మతు చేసిన సంగతి అమీను గారితో తెలియ
చేసుకుంటే తాకీదా మజుకూరు తాలూకు కసు
బా ముకాం కమ్ముద్దారు పర్వత అంగరాజుగారిని
సదరు మరమ్మతు కనితీ నిమిత్తము పంపించినందున
ఆ కముద్దారుగారు కొల్త చేయించి అందుల
లెక్కలు దాఖలు చేశి వున్నప్పటికి రుణాంచేశి ప
ని జరిగించిన మరమ్మతు ముజరా రూపాయి.
అమీనుగారు మాకు ముజరా యిప్పించనం
దున ఆ రూపాయలకు వడ్డి చాలా తగిలి వస్తు
వదనిన్ని ఆ రూపాయలు యిప్పించవలశింది.
అనిన్ని లమెన్ని పరియాయములు మనవి చేశినా
యీ సరికి యిప్పించినారు కారు గనుక మని
వి చేసుకునేది యేమంటే ఖావందులు యీ అ
ర్జీ శాంతంగా చిత్తగించి స॥ మరమ్మతు తాలూ

కు. ౪౫ రూపాయలు ముజరా యిప్పించ గలందులకు తాకీదా ముజుకూరు అమీనుగారి పేర హుకుం జారీ చేయించ గలందులకు ప్రార్థిస్తున్నాము. ఆ మొప్పున దయచేయించని యెడల మాకు వచ్చే బాకీ తగిలి రావడమే కాకుండా బదులు యిచ్చిన సాహుకారు వల్ల దంగా పడడమ్ముకుండా కారణమవుతున్నది. గనుక మనవి చేసుకొంటూ వున్నాము.

దివ్యచిత్తమునకు తేవలెను

౧౮౪౯ సల్దీ ౧౨ ఆగష్టు

నారాయుడు. నిశాని.

పయిడాయ. నిశాని.

ముసలాయ. నిశాని.

No. 55

మహారాజ రాజశ్రీ కృష్ణాడిస్ట్రిక్టు

కలక్టరు దొరవారి సముఖానకు.

కయికలూరు డివిజను యిలాకా అభివరం జిరాయితీదారు వారి సుబ్రహ్మణ్యం వకీలు ఉరుదవల్లి నాగేశ్వరస్వామి వ్రాసుకున్న అర్జీ విన్నపం...

మ॥ ముజుకూరులో సుబ్రహ్మణ్యం తాత తండ్రుల నాటనుంచి జిరాయితీగా సాగుబడి చేసి సర్కారుకు శిస్తు వగయిరాలు దాఖలు చేస్తూ వుండిన్ని పొలములకు డిమార్కేషను వగయిరాదిమ్ములు వేశి భుక్త పరచు కొంటూ వున్న పొలములలో కొంత భూమికి గ్రామ కరణాం తరఫు గుమాస్తా అయిన వుప్పలూరి భద్రిరాజు. తాను లెఖ వ్రాస్తూ వున్న హేతువ చేత లెఖలు తనస్వాధీనమని మాకు తెలియకుండా ఆ పొలము తాను హక్కు పర్చుకో వలెననే తాత్పర్యం కలిగి యీసాలు సెట్లిల్మెంటు లెఖలలో తనపేర నమూదు చేసుకుని ఆ ప్రకారం యిప్పుడు శిస్తు వుచుకొని వున్నట్లు తెలిశినది గనుక వ్రాసుకునే మనవి యేమంటే.

నా ఖాందందు అయిన సుబ్రంహ్మణ్యాం తె వుం
డుకున్న నెంబర్లలో యే యే నంబర్లకు ఆయన
పేరట ఒక్కట్లు వచ్చినదనిన్ని యేనంబరుకు తాను
ఒక్కట్లు పుచ్చుకున్నదిన్ని మాకు తెలియుత సుబ్రం
హ్మణ్యంపేర వచ్చిన ఒక్కట్లు అయినా యిప్పిం
చవలెనదని అడిగితే తాను నమూందు చేసుకున్న
భూమి మాకు తెలుస్తుంది అని ఆ ఒక్కట్లు కూ
డా యిచ్చినాడు తాను..

యీ భూమి అనేది యీసాలున కూడా
పకీలును అయిన నేను ఆయన వుత్తర్వు ప్రకారం
సాంగుబడి చేసుకుని వున్నానుగాని మరి వకరు యి
వరకు సాంగుబడి చేయలేదు పూర్వంనుంచి నేటివర
కు ప్రతి సాలున మాంమూలుగా సాంగుబడి చేసు
కుని భుక్త పరుచుకుంటూ వున్న భూమి సెట్టిల్
మెంటు తెఖ్ఖలలో తనపేర నమూందు చేసుకునిప
ట్టా పుచ్చుకోవడమనేది బహు అన్యాయముగా
వున్నది సకలధర్మ స్వరూపులున్ను న్యాయకర్త

లున్ను అయిన తమేలనవారు నా అర్జీని సాంక
ల్యముగా చిత్తగించి న్యాయం చేయించి సదరు
భద్రిరాజుపేర తెఖ్ఖలలో నమూందు చేసుకున్నట్ట
యితే అది సుబ్రంహ్మణ్యంపేర నమూందు చే
యించి పట్టా యిప్పించవలెనని కోరుతున్నాను
నాకు యీ ప్రైలము విషయమయి యిచ్చినవ
కాల్తు నామాను విచారణా కాలమందు దా
ఖిలు చేసుకుంటూ వున్నాను-దివ్యచిత్తానకు
తేవలెను-

ది 18 ఫిబ్రువరు. ఆన.1866సంః

హరి సుబ్రంహ్మణ్యం పక్షేలు

యడవల్లినాగేశ్వరస్వామివ్రాలు

No. 56.

కృష్ణా డిస్ట్రిక్టు-అసిస్టెంటు కలెక్టరు దొ
రవారగు-టి.యే.యర్-ఛేజు యిస్క్వై
యరుగారి సముఖానకు-

బందరు తాలూకా తహశ్శీలుదారు.
మేష్టరు పేతురు పేమ్సు వ్రాసుకున్న అర్జీ.

తమరు కిందటినెల తే 26 దిని నె 45 ర్నుసా
దరు చేయించిన హుకుములో పోరంబోకగ్రా
మ ఫల వృక్షములు తాలూకు చింతకాయలవే
లం పయికమును గురించి 1863 సంవత్సరం ది 17 జూన్
తారీఖున నె 190 ర్నుసాదరు చేయించిన హుకు
ముకు నకలు వ్రాయించి పంపించవలసినదిగా.
వ్రాయించినారు.

యిందున గురించి యిక్కడవున్న హుకు
ములు వెతికించినంతలో. నె 190 రు హుకుము అ
యితే వున్నదికాని ఆహుకుము మరివక సంగతి విష
యమయి వ్రాయించినదికాని సదరు అంశమును
గురించినది కాదు వుప్పునెకుపోగా మిగిలిన. 1863.
సంవత్సరం. తాలూకు హుకుములలో వెతికిస్తే.
యీ సంబంధమయిన్ను హుకుము యెక్కడాం కను
పించలేదు గనుక విశద పరచుకున్నాను.

దివ్య చిత్తానకు తేవతెను- తమ విధేయుడు-
వెల్ల. రామన్న ని- పేతురు. పేమ్సు-
ది ౧౮ ఫిబ్రవరి. ౧౮౬౪ సం॥

No. 57.

మహారాజశ్రీ- ఖానేలాంగు
యిస్కైయరుకు కలెక్టరు జిల్లా రాజ
మహేంద్రిగారి సముఖానకు.

అసనల్లిబాండు కోమట్లు వ్రాసుకున్న అర్జీ
విన్నపములు తాము యీదేశమునకు కలెక్టరుగా
వచ్చిననాటనుంచి దేశం అంతట మోంతరపా పన్నులే
కుండ చేయించినారు నవాబువారి తరవుపుదార్లో
గస్తుడు అయిన మీరాజార్ణియుసం సాహేబు.
మోంతరపా యిమ్మనుమని బందోబస్తులను హావా
లాచేసి చాలా నిక్షటుంజి దిగించ్చి యివ్వని వారిని
కొందరికి ఖయిదు చేయించినారు గనుక చాలా
భయమును పొంది తమకు విన్నపం వ్రాసుకున్నా

ము యీ అర్జీ సాఫల్యంగా చిత్తగించి మాకు మోతరఫా బాధకరం లేకుండా ఫయిసలుం దయ చేయించవలెను. చిత్తగించవలెను. అర్జీతప్పువుస హాయిచవలెను.

౧౮౬౫ సం॥ డిశంబరు ౪ తేది.

నారాయణశెట్టి చేవ్రాలు.

వగయిరా.

No. 58.

కృష్ణాడిస్ట్రిక్టు కలెక్టరు వారగు బురార్డ్ పార్. యిస్కైయరు దొరవారి సముఖానకు

బందరు తాలూకా తహశీలుదారు వేష్టరు పేరుకు డేమ్సు వ్రాసుకున్న అర్జీ.

తమరు యీనెల తే 24 దిని నె 206 రునదయ చేయించిన హుకుములో ప్రోప్రైటర్లు కిస్తీబంది ప్రకారం పయిశం చెల్లించక బాకీ పెట్టిన యడల. 1864 సం॥ నె 2 రు ఆక్టు ప్రకారం అమలు జరి

గించ బడుతుందని ప్రోప్రయిటర్లకు తెలయచేయిం చ్చవలసినదిగా వ్రాయించినారు.

కిస్తీబంది పయిశం చెల్లించని యడల ఆక్టు ప్రకారం అమల్ జరిగించ బడునని యిదివరకే ప్రోప్రైటర్లకు యినస్పెక్టరు ద్వారా ఖుబతంగాతెలియచేయించి వున్నప్పటికి. పయిశం చెల్లించలేదు గనుక విశద పరుచుకున్నాను. చిత్తగించవలెను.

౧౮౬౫ సం॥ తమవిధేయుడు

ఆగష్టు ౪ తేది. పేరుకు డేమ్సు.

తహశ్శీలుదారు.

...MANUSCRIPTS LIBRARY...

No. 59.

కృష్ణా డిస్ట్రిక్టు కలెక్టరు వారగు. జే. తార్న్. హిల్ యిస్కైయరు దొరవారి సముఖానకు.

గుంటూరు తాలూకా తహశ్శీలుదారు వద్ద ముంగాటి సేషయ్య వ్రాసుకున్న అర్జీ...

తరుప్రారు తాలూకా యిలాకా పెంగా
లను గ్రామం యేప్రలు నెల 3 కిస్తికింద ప్రొప్రైటరు తో
వేటి పురుషోత్తమయ్యగారు యిశాన్యలు నామాందా
ఖలా పంపించిన రు. 237-0-0 రెండు వందల ముప్పై
యేడు రూపాయిలు తాలూకె ట్రెజరిలో దా
ఖలయ్ని. రు. ది 16 యేప్రలు నిశాను జమకట్టిం
చి వున్నాను. గనుక యీ సంగతి విశద పరుచుకున్నాను

౧౮౬౪ సం॥ దివ్యచిత్తానకు తేవలెను

మే నెల ౧ ది. తమ విధేయుడు.

వక్లనున్నాడి. శేషయ్య

తహాశ్శీలుదారు.

No. 60.

కడప జిల్లా. ఆ॥ హెడ్డు॥ అ॥ కలెక్టరు
మేష్టరు మక్వై దొరగారి సముఖానకు
బద్వేలు తాలూకా తహశ్శీలుదారు కొ
పురపు వెంకటకృష్ణయ్య వ్రాసుకున్న అర్జీ

గడచిన ఫిబ్రవరి నెల తేది ౧౪ దినసాదరు చేయించి
న నెం 24 రు పరుకువులో గొల్లవీడు గ్రామానుకు సా
లుగుజాష్తాలో 4-0-0 ప్రకారం పన్ను అప్పుతూ
వున్న కొందరి యినాములకు మిక్కిలి హీనంగా వక
రూపాయవంతు లైసెన్సు ట్యాకుసు. పన్ను దాఖి
లు చాంయుతమునకు కారణం వుండవు గన్క తిరిగి విమ
ర్శలో తెప్పి తెలుప వలశినదిగా నమూందు వున్నది.
మవ్రుజే మజుకూరు పయిసలాతి కాలమందు యీ
వయినముల సంగతి బాగా విచారించి కేవలం బీదస్థి
తిలో వున్నట్లు తెలియబడునందుకు వక రూపా
యి ప్రకారం శిపారసు చేశినాను రెండు రూపా
యుల కంటే యెక్కువ చెల్లించడమునకు అత్యంత మాత్రం
అవకాశలుకారకు గుగిళ్లు అమ్ముకోవడమే జీవనం
గల అయిదుగురికి రెండు రూపాయల వంతున దా
ఖల్ చెయ్య వలశినదిగా యిప్పుడు శిపారసు చే
స్తూ ఆగ్రామ లెఖ్ఖలను యిందుతో పంపిస్తునా
ను గనుక చిత్తగించి మంజూరు ప్రస్తాయించవలెను.

యిదిగాక యిప్పుడు మూడు గ్రామాల
తైర్జను ధ్యాక్తున్న తెఖ్ఖిలు పెహరీస్తు ప్రకారం—
యిందువల్ల పంపించుకున్నాను. చిత్తగించి మంజూ
రు వుత్తర్వు దయచేయించ వలెననికోరుతున్నాను.

యింత్తడితో తాలూకా యీరవత్తు గ్రా
మాల వయిశాయిషివారి ఖుందా అయినది.

యిది మంజూరు అయి వాపసు వచ్చినవెం
టనే వేరేజు తెఖ్ఖిలు పంపించుకుంటున్నాను.

౧౮౬౭ సంవత్సరం } తమవిధేయుడు
ది. ౧౬ మార్చి. } కా. వెంకటకృష్ణయ్య.
తహాశ్శిలుదారు.

No. 61.

కృష్ణా డిస్ట్రిక్టు ఆ. ౧. కలెక్టరు.
దొరవారగు - జీ. మే. ఆర్చ - మేజు
యిస్క్వయరుగారి సముఖానకు.
బందరు తాలూకా తహాశ్శిలుదారు మేయి

పేటరు టింమున్సు వ్రాసుకొనిన్న అర్జీ

తమరు యీనెల తె 10 దిని నెం 17 ర్న సాదరుచే
యించిన పారుకుములో దయిత భగవాన్ తాలూకు
యినాం రాజన్నకు విక్రయించినందుకు విక్రయదస్తా
వేజు స్టాంపుమీద వ్రాయబడి రిజిష్టరి అయినదివె
నది దస్తావేజు వ్రాయబడినది. హక్కుకు ప్రార్థ్యమీద
రిమిల్లానా యీ సంగతులు విశదపరచవలసినదిగా
వ్రాయించినారు.

యిందును గురించి డిపిటీ తహాశ్శిలుదారు
పేర వ్రాయించినంతలో సదరు భగవాన్లుకు వేశమా
రులో వుండుకున్న యినాం భూమి దయిత రాజన్న
కు విక్రయించబడి క్రయం కాగిదం స్టాంపుమీద
వ్రాయబడి అకాగితం తన ఆఫీసులో మేగుర్తు
రిజిష్టరు బుక్కులో నెం 2 ర్న రిజిష్టరు అయి వున్నట్లు
డిపిటీ తహాశ్శిలుదారు జవాబు వ్రాశి వున్నందు
న యీ సంగతి విశదపరచుకున్నాను. దివ్యచిత్తా
నకు తేవలెను.

౧౮౬౦ సంవత్సరం } తమ విధేయుడు-
జూలై ౧౪ తేది. } పేటరు డేవున్-
తహశీలుదారు.

No. 62

మహారాజరాజశ్రీ ఫ్రేజరు యిస్క్వ
యరు గుంటూరు జిల్లా కలక్టరు దొ
రవారి సముఖానకు.

తమ నవుకరు బద్దెపూడి శ్రీరాములు అమీర్
ఠాణే వెలచెర్ల వ్రాసుకున్న మనవి అర్జీ.

సాలు వరేలు జూలై నెలలో నన్ను యీఠాణా
కు బాపట్ల ఠాణాలోనుంచి బదలాయించినందు
న నేను చాలా కష్టపడి చాలా విశేషంగా సాగుచ
డి అయ్యేలాగున చేయించినానుగాని దైవవశాత్తు
గా వర్షములు చాలా తక్కువ పడ్డందున నాకష్టము
యింత మాత్రమున్ను అక్కరలోకి రాకుండా కొన్ని
గ్రామాదులు మాత్రం కొంతమట్టుకు పలించినందు

న ఆమహాసూల్యాలు యీసంవత్సరం సంభవించవుం
డే తాంటకమువల్ల లేమాత్రము ఆలస్యముగాం జ
మాబంది చేశినా నిలవ నేరదనిన్ని తత్కాలమే తగిన
బందోబస్తు చేయించవలశినదనిన్ని తమ ఆజ్ఞ అ
యివుంనందున మసూల్లు ధాన్యం కయిలు చేయిం
చని పక్షముకు రహితుల వల్లనేమి చోరులవల్లనేమి
మహాసూల్యాలు చాలా హానిములోకి వస్తుంన్న
దని తోచి-౨-౩ అంచనప్రతులు తెప్పించడమే తా
కుండా రహితులకు మామూలు తకరార్లకు స
మాధానం చెప్పేకొరకు ప్రతిగ్రామములో దరో
బస్తు పొలములున్ను నేను తిరిగి చూచి యిదివరకు
రహితులకు కనుపరచి తయారు చేయించిన కొం
న్ని గ్రామాదుల తాలూకు అంచన జాపితా
ల పట్టీలు యిందులో ములుపాపు చేసుకున్నా
ను కొద్దిరోజులలోనే కోతకున్న తయారు అ
వుతున్నది గనుక యీలోగానే పొలిచిన పాడాలు
వగైరా తెఖ్ఖీలు తయారు చేయించి మహాసూల్యాలు

హరింపులోకిన్ని చెరువులోకిన్ని రాకుండా సా
ధ్యమయ్యేమట్టుకు ప్రస్తుతములోనే పైకమును వసూ
లుచేసి కోటచెట్లు యేమి దుంబాలాలు యేమి యిప్పి
స్తున్నాను. గనుక తమకు యీ సంగతి జాహేరు.
లోకి రాగలందులకై విన్నపము వ్రాసుకున్నాను.

చిత్తగించవలెను ౧౮౬౭ సం॥ ఫిబ్రవరి తే ౬ ది.	బద్దెపూడి శ్రీరాములు చెబోలు డివిజన్ అర్జీ

No. 63.

మహారాజశ్రీ కృష్ణా డిస్ట్రిక్టు మేజ
స్ట్రేటు జే. దార్క్ హిల్ దొరవారి సము
ఖానకు—

విన్నపములు మ॥ నాగయలంక గ్రామకాప
రస్తులు వుప్పుల తిరుపతయ్య వుప్పుల తాతయ్య వ్రా
సుకున్న అర్జీ విన్నపం.

తాతయ్యకు పితామహుడైనటువంటి పాప

య్యకు కొంత కాలందాక సంతానం లేనందున.
వుప్పుల తిరుపతయ్య మేనల్లుడు అప్పుడువేళ యిం
ట్లో వుంచుకున్నాడు. తరువాత కొంతకాలముకు.
పాపయ్యకు పుత్రసంతానం పుత్రికసంతానం కల
గినది పాపయ్యగారి కుమార్తెను తిరుపయ్యకు యి
చ్చి వివాహం చేశి కొమాళ్లు ముగ్గురితో పాలు
న్నా తిరుపతయ్యకు నాలుగో భాగము యేర్పాటు
చేశి తరువాత కొంత కాలముకు పాపయ్యగారు కా
లంచేసినారు తదారభ్యం నాలుగు భాగములు వ
ర్సను వ్యవసాయం మొదలయ్యి వాటివల్ల వచ్చే ఫ
లసాయం అనుభవిస్తూ వుండగా మధ్యకాలం
లో పాపయ్యగారి పెద్దకొమారుడు రామస్వా
మి కలత పెట్టినందున ఆన ౧౮౫౮ సం॥ ది ౩ మేనె
ల తారీఖున మధ్యవర్తుల ద్వారా పరిష్కరించి ఆ
తీర్పుకు తలా వకనకలు వారి వస్తతులతో మా
కు యిప్పించి వున్నారు ఆ తీర్పు ప్రకారం సాలుగు
జస్తా వరకు వ్యవసాయం సమిష్టిగా చేసుకుని *

స్త దస్తులు ఆలూరి రామస్వామిపేర జరగడం
వల్ల మామంతుల ప్రకారం శిస్తు రామస్వామిపేర
టనే చెల్లిస్తూ అందుల అయితజు భాగముల ప్ర
కారం అనుభవిస్తూ వుంటూ వుండే వారము
సాలుగు జప్తుకాలావతిని రామస్వామి మేము పొ
లాలు పశువులను మాకు వుండే యితర ఆస్తినా
లుగు భాగములును పంచుకుని పొలాలు గట్లు పె
ట్టుకుని వ్యవసాయములు చేసుకుని అందుల ఫలము
అనుభవించినారము శిస్తు చెల్లించే కాలమందు మా-
కు విడుదల రిపోర్టు వ్రాసి యిప్పించ వలసినదని-
రామస్వామిని అడిగితే యిప్పిస్తానని వారి ఖిత్తు-
వ్రాయించిన్ని తరువాత దస్తు చెయ్యలేదు. తవా
ల్సీలు రూపాయులు యివ్వవలసినదని అడిగితే రు-
౧౦౫ పాయీలు మేము యిద్దరము పానకాయ
లు రాయుడి వద్ద బదులు తెచ్చి రామస్వామిపేర శి
స్తు వుండుట చేత మామూలు వలెనే అతని పరంగా
యిచ్చినాము ఆ రూపాయులు గ్రామ మునసబు

కరణాములు పరంగా యిచ్చినాడు తెల్సీలలో మా
త్రం జమ కట్టించి పట్టా మీద వసూలు చేయించి
నాడు కాడు ఆ పట్టా మాదగ్గిరనే వుండినది. తరు
వాత విడుదల రిపోర్టు మీద దస్తతు చేయకుండే
-కొందరు దుర్బుద్ధి మనుష్యుల ఆలోచన మీద ద
స్తతు చేశినాడు కాడు మాపొలం కూడా తమపే
రనే కయికోలు వుండుట చాత మేము మావం.
తు వచ్చిన రూపాయులు తవాల్సీలు నిమిత్తం తన
పరంగా యిచ్చ రు-౧౦౫. పాయులు హరించవలె
నని తనపేర యేర్పడ్డ మాపొలం గ్రామ కాపరస్తు
డైన పల్లయ్య కొడుకు అమున్న పేరట విక్రయం
చేసి కాగిదం వ్రాశినాడు.

సకల ధర్మ స్వరూపులయ్యి యేలినవా
రికి విన్నపం వ్రాసుకునేది యేమంటే మాదగ్గిర వున్న
పంచాయితీ తీర్పులున్నూ పాలుసాలున వ్రాయిం
చిన పట్టాదారుడయిన ఆలూరి రామస్వామి దస్త
తు చెయ్యవలసినటువంటి విడుదల రిపోర్టు చిత్తగించి

న్ని సదరు రామస్వామి మాంటి ఘత్తుమాం భూము
లు తాలూకు తహశ్శీలు మేము యిచ్చినప్పుడు పు
న్న సొత్తులను దరిఖాస్తు చేయించి నిజస్థితి విశద
పరుచుకుని మాంపాళ్ల ప్రకారం మావద్ద తహశీలురూ
పాయలు పుచ్చుకొని మాంపొలం మా మెరుకల్లో
కుండా విక్రయించిన రామస్వామి యెడల చిత్త
వృత్తి ప్రకారం శిక్షయిప్పించి మావంతు వచ్చిన
టువంటి పొలం మాంపేర కయికోలు కట్టించేలాగు
న ఆజ్ఞ దయ చేయించవలెను.

యీ అర్జీ తమరు ఖుదున చిత్తగించి న్యా
యం చేయించి నాసంతోషిస్తాములని యెడల డివి
జన్ సబు మేజస్ట్రేటు వారికి రిపరు చేయిస్తే న్యా
యం దొరుకుతుంది గనుక విన్నపం వ్రాసుకున్నాను

దివ్యచిత్తానకు తేవలెను. ది 10 మే - ఆనగరలు

వుప్పుల తిరుపతయ్య నిశాని.

అలూరి పోతయ్య. నిశాని.

No. 64

మహారాజశ్రీ - యెతేఫ్ - పెంచ్ - క్రో
జయిరు యిస్పెయిరురు విజయనగ
రం జమీన్దారు స్పెశియాల్ యే
జంటు దొరవారి సముఖానకు.

నెల్లిమర్ల ఠాణా యిలాకా మ॥ పెట్లుశే
తు గ్రామము జరాయితీ రహితు అయిన గొత్తి
ని సదురు నాయుడు అనేక సలాములు చేసి వ్రా
సుకున్న అర్జీ విన్నపములు.

మజుకూరు గ్రామంలో సాలంబాదుగా
౨।౻ం భూమి దున్నుకునే వాండ్లో దర్మిలాన్ ఫసలీ
ఫసలి సఖములో కుందకం తాలూకు రు. ౨౪. నాకు
కట్టించి. షత్తున సంతకములు చేయించినారు సదరు
భూమిలో నేను ఉకుసాను చేతను సఖం కండే యె
ప్పన పెట్టలేక పోయినాను నాలుగు వాయిదాలు
పయికం చెల్లించినాను యిప్పుడు నావద్ద అయి
వజా లేదు సర్కారు వారు పయికం పుచ్చుకునేయ

కల పశువులు క్రయ పరచి చెల్లించ వలెనుగాని మరి ఏ విషయమయిన ఆధారం లేదు యేలినవారు నేను వ్రాసుకున్న వాక్ కతు చిత్తగింపు న్యాయం దయ చేయించ వలెనని ప్రార్థిస్తూ వున్నాను.

చిత్తగించవలెను.

౧౮౫౦ సం౹౹ది. ౧౧ మార్చి.

నకురు. నాయుడు నిశాని.

No. 65.

మహారాజశ్రీ - యఫ్ - పెర్సి - గ్రో

జింతురు యిస్పెక్టరు విజయ నగరం

జమీందారి స్పెశియాల్ యేజంటు

దొరగారి సముఖానకు

పెదగాడి తారా యిలాకా వేపగుంట జరా యితే రవాంతులు అయ్యి ముద్ది అప్పాయి - సాంలాపు అప్పాయి వగయిరా దరఖాస్తులు చేసుకున్న అర్జీ విన్నపములు యేమంటే - - -

మజుకూరు గ్రామానకు మెట్ట పల్లాలు కూడా వుండి వున్నవి అయితే పూర్వమందు పల్లపు భూములకు వక చెరువు వల్ల నీటి ఆధారం వుండి గ్రామం కుందకంగా వుండకుండా వున్నందున ప్రతి సాలునూ సర్కారు సొమ్ము బేబాకుగా చెల్లించి అవి భిన్నంగారు పిల్లలు మేము వుండే వారము. దరిమిలాను సదరు నీటి ఆధారమయిన వాటికి యేసాలున యేప్రభువులు మరమ్మతు చేయించనందున: శికస్తు అయిపోయినది - వాటి కింద వుండే పల్లపు భూములు అప్పటి కాలవ్యుచితము కొద్ది మెట్ట వ్యవసాయముల కింద పెట్టి సాగుబడి చేసుకుంటే ఫలితంలోకి రాకపోవడమున్ను సర్కారుకు మేము కట్టే సొమ్ముకు అయివజు లేకపోవడం వల్లనున్ను కష్టం సంభవిస్తూ వున్నది - బహు శ్రమపడి చుట్టు పట్ల వుండే పర్వతముల యొక్క కర్రలు అమ్ముకొని అందువల్ల సర్కారు సొమ్ము చెల్లకట్టుకొని యేకాలానకు అయినా

దేశము పాలనచేసేవారు విజయం చేస్తే మాయొక్క
కష్ట సుఖములు అగుపర్చుకోవలెనని నిరీక్షిస్తూ
వున్నాము - యిది వరకు లోగడ రాబడ్డ అధికా
ర్లున్ తమలాగు న్యాయం దంతు చేయించి రహితు
లను సంకల్పంగా వేలుకపోవుటవల్ల యే ప్రభువుల
తోను చెప్పుకోలేదు యిప్పుడు యేలినవారి వేరము
నివి వ్రాసుకునేది యేమంటే సదరు గ్రామానకు
వుండబడ్డ పల్లపు భూమికి నీటి ఆధారం కలుగ
చేసిన యడల గ్రామం కుందకం పడకుండా వుండద
ముకున్ను మేము మాకు బరిగా వుండదముకున్ను
కారణమవుతుంది లేని పక్షముకు జీవించి వుండలేము
- సదరు పిల్లలమయిన మాయందు కటాక్షించి స
దరు నీటి ఆధారం మరమ్మతు చేయించి రక్షించినా
సరే లేక యీగ్రామం యిలాంతా తప్పించి యేలి
నవారి సమస్థానంలో మరియే గ్రామంలో నయి
నా మాకు యివావన్నందికి మెట్ట పల్లాలు దయ
చేయించి మా రహితాంగం నిలపగలందులకు

కోరుకుంటాము లేని పక్షముకు పసరం పెఅయార్లు
అమ్ముకుని పిల్లలు మేము లేచివెళ్లి పోతూ వున్నా
ము. తాబత్తి ఖాం సంగతి చిత్తానకు జాహీరు ని
మిత్తము మనవి వ్రాసుకున్నాము. దివ్యచిత్తానకు. తేవలెను

౧౮౫౦ సం॥ మార్చి నెల ది౬

౧ నిశాని అప్పాయి.
౧ నిశాని బల్లి అప్పాయి.
౧ నిశాని దర్మాయి.
౧ నిశాని వెంకాయి.
౧ నిశాని రాముడు.

No. 66.

యి॥ ఆ॥ రామరావు తహశీల్
దారు తాలూకే వుదయగిరి- జిల్లే
నెల్లూరుగారి సముఖానకు- ॥బా॥బా॥
నీ తాలూకా యిలాకా కొన్ని గ్రామము
ల పెద్ద కాపులు పొంచు భూమి సాగుబడి చేశి

అందుకు శిస్తు తక్కువగా చెల్లిస్తున్నారని హుజూరి
ఫిర్యాదులు వచ్చినందున సదరహీ భూమిని సర్కా
రు కాయిదా ప్రకారం పయిమాయిషీచేసి. త
ర్వాత రయితులు యేప్రకారం శిస్తు కట్టుతున్నా
రో అదే ప్రకారం ఆశిస్తు వారివద్ద వసూలు
చేస్తూ వచ్చేది. మరిన్ని సదరహీ పెద్దకాపులు
తమ భూములను పాయికారి రయితులగుం
డా దున్నించుకుండారనిన్ని తెలియ వచ్చినందు
న అట్లా రయితుల వల్ల తమభూములను దున్నిం
చుకోవలశిన పని లేదనిన్ని తాము స్వతహాగాన
యినా దున్న వలశినది లేక తమ పనివాండ్లను పె
ట్టి దున్నించ వలశినదని వారికి తాకీదు చేసేది.

రయితులగుండానే దున్నించే పక్షముకు ధాన్య
ము యీనాంపత్తు సర్కారుకే దాఖల్ చేసుకోవలశ్నది.

తెలశేది....

ఆన. 1861 సంవత్సరం జూనునెల 6ని.

ఆర్. ఏ. రాబర్ట్సన్....

No. 67.

మహారాజ రాజశ్రీ. ఆర్. ఏ.
రాబర్ట్సన్. యస్క్వైర్ కలెక్టరు జిల్లే
నెల్లూరుగారి సముఖానకు.

జిల్లే మజుకూరులో చేరిన గూడూరు
తాలూకా యిలాకా పిడూరి సముతు పెద్దకా
పు అయ్యున్న నారాయణారెడ్డి వ్రాసుకున్న అ
ర్జీ దాస్తు...

సన్. 1855 సంవత్సరం వరకు నేను ఆమాన
భూముల దున్నుతూ వుంటిని. మేనెల. 20 తారీ
ఖున నేను తమ పేరట వ్రాసుకున్న అర్జీ వివర
ములు జాహీరు అయి వుండవచ్చును. అందు
కు జవాబు దయ[illegible]యించ లేదు యిప్పుడు మం
చి వర్షములు కురిసి సాగుబడి చేసే దినములు అ
యినందున సాగుబడి వృద్ధిచేసి సర్కారువారి ద
యకు పాత్రుడు కావలెనని ఆ తాలూకా తహ
సిల్ దారున్నారి ఆజ్ఞాపనమును యిజారాకు యి

ప్పించవలెనని అడిగితే ఆగ్రామముకు భారీ చెరు
వు వున్నదనిన్ని చెరుకు పయిరు పెట్టితే సర్కారుకు గా
నా నఫా కలుగుతున్నదనిన్ని యెంచి నాకు ఆగ్రామం
యిజారాకు యిప్పించలేదు. తామున్ను ఆగ్రా
మములో చెరుకు పయిరు వేయించడముకు యిం
త మాత్రమున్ను మెహరబానకు చేయించలేదు. గనుక
నన్ను తమ సముఖములోకి వచ్చేటట్లు హుకుం
అయిన పక్షమందు గ్రామ యీావత్తు అహవాలు
మనవి చేసుకుంటున్నాను. నేను కదీం రయితును నా
కు దయ చేయించిన యెడల మోతుబరు జామీన్
యిప్పించి సర్కారు రూకలు చెల్లించి నేను జీవన
ము చేసుకుంటున్నాను. యీ యావత్తు సంగ
తులు చిత్తగించి ముందు నేను నడుచుకోవడముకు
చిత్తానుసారం ఆజ్ఞ దయ చేయించవలెనని వేడు
కుంటున్నాను.

౧౮౭౪ సం॥ ఆగష్టు ౩౧కి నారాయణరెడ్డి వ్రాలు.

No. 68.

బళ్లారి జిల్లా కలెక్టరు గారైన.

హెంటవె దొరగారి సముఖానకు.

రాయదుర్గం తాలూకు యిన్‌చార్జి తహ
శీల్దారు వెంకటరావు వ్రాసుకున్న అర్జీ యేమంటే
తాలూకు మజుకూరు గ్రామాదులలో వుం
డబడే చింతచెట్లు మామిడిచెట్లు వగయిరా ఫలవృ
క్షముల ౧౨౮౪ ఫసలీ దరఖాస్తును యీ నెల
౨౪ తేదిన రాయదుర్గంలో పోలాప్రాంతీ మీద
జరిగించి, వెనకటి సంవత్సరం వేలము మీదనగా వుం
చి ఖరారులం వేయించవలసినదిగా సాదరు చేయిం
చిన యీనెల ౨ తేది ౧౨౧ నెంబరు హుకుం చేరి.
కరసావహించినాను హుకుం ప్రకారం యీసం
గతి అందరికి తెలియ చేసేదిగా రివిన్యూ యిన్
స్పెక్టర్లకున్ను గ్రామస్తులకున్ను లిఖితమూ
లముగా తెలియచేశినాను. యిదిగాక యీనె
ల ౨ తేదీ డిస్ట్రిక్టు మజుకూరు గెజటీలో తాలూ

తు మజుకూరు ఫలవృక్షములపైకి రాయదుర్గం మల్లాపురం అనేగ్రామాల చెట్లను వచ్చేనెల ౧౫ తేదిన దరఖాస్తు అవుతూవున్నదని ప్రశిద్ధపడి వున్నది. తాంగా వచ్చే వారమందు ప్రశిద్ధపడే గెజటులో తక్కినగ్రామాల ఫలవృక్షములను కూడా పైన చెప్పిన కాలమందు దరఖాస్తు చేయించ బడుతూవున్నదని ప్రశిద్ధ పరచేటట్లు శలవు అయిన యికల దరఖాస్తు చెయ్యడానకు విస్తారం జనం చేరడానకు సదుపాయంగా వుండునని మనవి చేశినాను. చిత్తగించవలెను.

ది ౧౯ శెప్టంబరు ౧౮౬౫ సంఖ్య తమ విధేయుడు

వెంకటరావు

No. 69.

బళ్లారి జిల్లా కలెక్టరువారగు హ్యాత్వై దొరవారి సముఖానకు.

గుత్తి తాలూకు ఆ॥ తహశీల్ దారు చిత్తం

బల మొదల్యార్ వ్రాసుకున్న అర్జీ.

దిమ్మగుడి జరాయితీ రయితు అయ్యవాను మన్న అనేవాడు తనవల్ల వెల్లుబడి అయ్యి కితవ్వ యినాం క్విట్ రెంటు సమ్మంధం- ౬-౧౨-౦- కరణంవల్ల అక్రమంగా వసూలు అయ్యి విషయములో విచారణ జరిగి సదరహి అయివజు వాపసు యివ్వ వలశినదిగా డిపుటీ కలెక్టరుగారు వుత్తర్వు చేశి వుండిన్ని అలాగున సదరే అయివజు తనకు యివ్వలేదని డిపుటీ కలెక్టరువద్ద ఫిర్యాదు అర్జీ యిచ్చుకున్నందుకు జూబ్లైలాతేది. డిపుటీ కలెక్టరు హుకుం సాదరు చేశి వుండేటందుకు జవాబు మనవి చేసేది యేమంటే.

నేను ఫిర్యాదుదారున్ని తలబు చేయగా వాడు పోతే అయినట్లు తెలిశినందున ఫిర్యాది అన్న అయిన గిరింపప్ప అనేవాడున్ను ప్రతివాదులున్ను హాజరయి యీసంగతిలో కావలశిన విషయములు అన్నరు యివ్వగలందులకు తిరి

గీ వారికి సమ్మను చేయించినాను- అయితే వారు యెవరున్ను హుకుం ప్రకారం హాజరు కాలేదు గాని యీ విషయములో వారు రాజీ పడ్డట్టు గ్రామస్తులవల్ల తెలిశినది గనుక యీసంగతి తెలయరు చేసుకొన్నాను. దివ్యచిత్తానకు తేవతాను.

3౦ నవంబరు. 1865 సం॥

చితంబర మొదల్యారు--

No. 70.

మహారాజశ్రీ మచిలిపట్నము జిల్లా

హెడ్డు కలెక్టరు దొరవారి సముఖానకు-

యేలూరు తాలూకాలో చేరిన మ॥ చాటుపర్రె గ్రామం కాపరస్తుడయిన ధనుగరు పటాపంచల నాగాయ మిక్కిలి వినయ పూర్వకముగా వ్రాసుకున్న విజ్ఞాపనం అర్జీ యేమంటే...

మ॥ మజుకూరులో యిది వరకు ఆయిదారు పురుషాంతరములనుంచి పరంపరా కాపురం

గా వుంటూ వున్నాము. మావల్ల సర్కారువారికి జరిగే పనులనగా మార్గ వశాత్తు కుంపిణీ వారి తాలూకు పటాలములు మొదలయ్యినవి సదరహీ యేలూరు ముకాంకువచ్చి విజయం చేసినప్పుడల్లా నాగొర్ల మందలలో సర్కారు వారు సదరు పటాలముల దొరలు వగైరాలకుగాను కోరిన గొర్రెలను యేమి- పాలు- వెన్న- మీగడ- యీవస్తువులు సరపరా చెయ్యడముకున్ను సదరహీ వస్తువులకు తాలూకే మజుకూరు తహశ్శీలుదారుగారు ధర ప్రకారం నిర్ణయించి యిప్పించిన రూపాయీలు గ్రామస్తుల ద్వారా పుచ్చుకుంటూ సర్కారుపనులపట్ల ఖబరు జాగ్రతగా వుంటూ వున్నాను యిట్లా వుండగా షుమారు నాలుగు మాసముల కిందట శ్రీరంగపట్నం నుంచి గంజాముకు వెళ్యే సౌజర్లపటాలం సదరహీ యేలూరిలో ముకాం చేశినప్పుడు సదరు ప్రకారం అన్నిన్ని జాగ్రత పరచినాను. అందుకు అర్జీ బాజారే ధరప్రకారం పయికం మజుకూరికే

రములు కాపులు మారిపత్తు యిచ్చి వున్నారు. సదరహీ గ్రామస్తులు యీ పయికం నాకు యివ్వక తమరు నాకేమో సహాయం చేస్తూనామని లంచం కింద యీ రు. ఆరువన్నర వెల్లు పెట్టుకుని నాకు యివ్వక తంటాలు పెట్టుతున్నారు గనుక ఖామందులు నా అర్జీ సాకల్యంగా చిత్తగించి గ్రామస్తులు తరబు చేసుకున్న సదరహీ పయికము నాకు యిప్పించేలాగున తాలూకే మజుకూరు తహశీలుదారు గారి పేర తక్షణం హుకుం దయచేయ్యించ్ప గలందులకు కోరుతాను దివ్య చిత్తానకు తేవలెను. యిది పదివేల విన్నపములు. యిందులతప్పులు క్షమించవలెను.

౧౮౫౫ సం॥ } ధనుగురు పడాపంచల నాగాయచేవాలు
జనవరి ౧ ది. }

No. 71.

మహారాజశ్రీ యఫ్. హెంబ్రి. క్రా
జియరు యిస్క్వైయరు విజయన
గరం సమస్థానం స్పెశియాల్ యేజం
టు దొరవారి సముఖానకు.

విజయనగరం తాలూకా యిలాకా సెర్విసుర్ల కాపురస్తుడైన బైరెడ్డి పాపి నాయుడు వ్రాయించి దాఖలు చేశిన దరఖాస్తు...

మజుకూరు గ్రామం దరిని వున్న యేరు వచ్చినప్పుడు యివతల వడ్డునుంచి అవతలకున్ను అవతలనుంచి యివతలకున్ను ప్రజలను నడప గలందులకు కూలిలాను మజుకూరు ముస్తాజరు యిదివరకు సాలుగకి రు. ౩ చొ॥ నడిపేవాండ్ల చేత అక్రమంగా పుచ్చుకుంటూ వున్నారు. యీ నడపడంవల్ల వచ్చే కూలిన డిపినవాండ్లకు చెందవలశినది.

లేదా సర్కారు వారికి దాఖలు కావలశినది గాని ముస్తాజరు పుచ్చుకోవడం క్రమంకానం.

దున నేను మనవి చేసుకునేది యేమంటే- సాలు ౧౮-
ర్పు-౩-బాప్పున ముస్తాజరు పుచ్చుకునే-కూలి దరి
మెనాకు ముస్తాజరు రాకుండా చేయించ వలశినదన్ని
సర్కారువారు సదరహి కూలిలచేత సావీనా రు-౩-
బాప్పున యిందుకై పుచ్చుకోవడం శిద్ధాంతం చేశి
న యడల సర్కారుకే చెంద వలశినది. గాని ముస్తా
జరుకు చేరడం భ్రమంటారు గనుక సావీనా రు-౩-బాప్తు
హోలు మొదలుకొని ఆరు సంవత్సరములకు రు. ౧౮-
లకు గాను కవులు దయచేయించిన యడల తమరు
నిర్ణయించిన వాయిదాల బాప్తు యేసాలు పయి
కం ఆసాలున యెక్కడ దాఖలు వెయ్యవలెంటే అ
క్కడ దాఖలు చేస్తూ వున్నాను. గనుక నాదరఖా
స్తు మంజూరు చేయించ్చి సదరు ప్రకారం నాచే
త కబిదపా దాఖలు చేసుకుని కవులు దయచేయి
చ వలశినదని ప్రార్థిస్తూ వున్నాను. చిత్తగించవ
లెను.... నిశాని పాపినాయుడు.

౧౮౪౯ సంబ్బు ది. ౧౩ శెప్టెంబరు..

మరిన్ని సదరు యేరు వచ్చినప్పుడు సర్కారు
తాలూకు నవుకరులు ఉప్పు మొదలయినవి వ
చ్చినప్పుడు ఆటంకము లేకుండా జరిగిస్తూ వు
న్నాను యీపయికం మొంతరహంలో కేం సర్కా
రు వారికి దాఖలు కావలశినది గనుక నాదరఖా
స్తు ప్రకారం జరిగించ గలందులకు కోరుతున్నా
ను. చిత్తగించవలెను.

దాఖలు-ది-౧౪ సెప్టెంబరు.

౧౮౪౯ సంబ్బు.. పాపినాయుడు నిశాని.

No. 72.

మహారాజశ్రీ డబ్లియు వల్లియం
సు యెస్క్వయరు కృష్ణా డిస్ట్రిక్టు
హెడ్డశిష్టెంటు కలెక్టరు దొరవారి
సముఖానకు-.

గన్నవరం తాలూకా తహశ్శీలుదారు తిమ్మ
రాజు వెంకటాచలం వ్రాసుకొన్న అర్జీవిన్నపం..

తాలూకే మజుకూరు యిలాకా గ్రామాదు
లలో కమితులు వర్తకులు. మొఖాసాదార్లు-
అగ్రహారీకులు మొదలయిన విశేషం ఆదాయం
అనగా సాలు ౧కి రూ౹౦౦ం పయిని వఘాకల్గి
న వారికి రూపా౧౦౦కి ౧ రూపాల చొప్పున యిన్
కం టాక్సు పన్ను కట్ట వలశి వున్నదనిన్ని అందు
కు తాలూకా కరణాములను రప్పించి ఆసా.
మీ వారీగాంగానా తఖ్ఖీ పంపించ వలశినదని.
యీనెల ౧౦కేది. ౧౦౬ నెంబరున తమరు దయ
చేయించిన హుకుం అందినది..

హుకుం ప్రకారం కరణాములవల్ల తఖ్ఖీ
లు తయారు చేయించి షెడ్యూలు అనే అచ్చు
ఫారములల్లో ఆయా కమితులకు వుండే ఆ
దాయంకు తఖ్ఖీ దాఖలు చేసుకొని వున్నాను.

వాటిని మొత్తం అబిస్ట్రాక్టు నేను తయా
రు చేయించినంతలో తాలూకా మొత్తం రూ-
౩౦౦౦. మూడువేల రూపాయిలు. అయినది

గనుక ఆసామీ వారీ తఖ్ఖీలు పెహరీస్తు స
హితంగా తమ హుజూరుకు పంపించి వున్నా
ను. అవి చిత్తగించి యిందుల పయికం వసూ
లు చేయుటకు హుకుం దయచేయించవలెనని
తమ యొక్క షునాన్ని మిక్కిలి ప్రార్థిస్తున్నాను.

దివ్యచిత్తానకు తేవలెను:

౧౮ జూన్ ౧౮౬౯ సంయి

తిమ్మరాజు వెంకటాచలం...

No. 73.

మహారాజరాజశ్రీ మెపుల్ కేర్ష్
యిస్కొయరు కలెక్టరు జిల్లా బళ్లారి
గారి సముఖానకు:.

మజుకూరులో చేరిన గూడ్లంగి కాపరస్తు
డయిన బసలింగయ్య వ్రాసుకున్న అర్జీ డేమంటే.
మాతండ్రి జంగమయ్యకు గడేకల్లు అనే గ్రామం
లో కొంత భూమిన్ని జోలరాశిలో కొంత భూ

మిన్ని వుండినది. 12—58 ఫసలీలలో ఆభూము
లను నాపేరట చేయించినారు. అయితే రెండ్లు
సంవత్సరముల కిందట మా దాయాది అయిన
పేరప్ప అనే అతను నేను పసివాణ్ణి అయివు
న్నందున జోరావరీగా ఆభూములు నాస్వా
ధీనము తప్పించి తానే అనుభవిస్తూ వున్నాడు.
నాభూములు నాకు యిప్పించమని అడిగితే
నన్ను సకల తంటాలు పెడుతున్నాడు మరిన్ని నా
యిల్లు వగయిరా నాతండ్రి ఆగ్రామ కలాపం
లో సంపాదించిన సొత్తున్ను తనవశ పరచు
కొన్నాడు. నేను అడిగినప్పుడల్లా సరి అయ్ని వు
త్తర్వు చెప్పడము లేదు. మీరు తప్ప వేరే యెవరు
నాకు ప్రాపకము లేనందున నేను మనవి చేసుకు
నేది ఏమంటే. తాము నాయందు దయ చేశి
ఆ జిల్లా శిరస్తా పేరట వుత్తరము దయచే
యించ్చి సదరహీ పెదప్ప నా జోలికి రాకుం
డా నున్ను నాస్వాధీనములోనుంచి అతను

దురాత్యతముగా తీసుకున్న భూములను నా
కు తిరుగా యిప్పించి నన్ను కాపాడేలాగున
నున్ను చెయ్యవలెనని తమరును మిక్కిలి ప్రార్థి
స్తూవున్నాను..

బసలింగయ్య చేవ్రాలు.

౧౮౬౧ సం॥ మార్చి ది. ౭.

No. 74.

మహారాజశ్రీ బళ్లారి జిల్లా
ఆక్టింగు కలెక్టరు గారయిన హార్స్లే
దొరగారు.

గుత్తి తాలూకా తహశీలుదారు వెంకట్రా
వుకు వ్రాయించ్చిన వుత్తరువు యేమంటే..

౧౮౫౫ సం॥రముకు మాతాలూకా మీద రూపాయ
లు ౭౫-౦-౦ బాకీ నిలిచి వున్నది తరువాత ౧౮౫౭ సం॥ముకు
రూపాయలు ౬౦బకాయి పడివున్నది అనగా రూపాయ
లు ౪౦-౦-౦ ధాన్యపన్ను నిమిత్తమున్ను తతిమ్మా రెఖ్ఖపన్ను ని

మిత్తమున్ను - యిప్పుడు ౧౮౪౮ సంవత్సరము ఆఖరు కావచ్చి నప్పటికిన్ని అంతబాకీ ని. లుపుకొని వుండడమునకు కారణమేమి బా జారు అడుసు ధాన్యపుధర డౌలుకు రెండు మూడు రూపాయిలు తగ్గి పోయినా నీవు అ ది మాలుజూరుకు వ్రాశి తెలియచేశి తరద్దూదు. వల్ల మొబల్లగు పయికము ధాన్యము ఖర్చుచే సి వసూలు చెయ్య వలశి వుండెను. నీవు సంబ ళము మాత్రము తింటూ సర్కారు రూకలు యిట్లా బాకీ పడేటట్టుగా చేశి వాటిని వ సూలు చెయ్యకుండానున్ను యిరసాలు చె య్యకుండానున్ను వున్నావు మరిన్ని మాలుజూ రినుంచి మాస మాసం వచ్చే మాలుకములు- యందు యేమిన్ని జ్ఞాపకం వుంచనట్టు తెలి య వస్తున్నది. యిదినీవల్ల కాని యితల మాలు జూరికి వ్రాశి తెలియ చేస్తే ఆరూకలు వ సూలు చెయ్యడమునకు నేబదులుగా మరివకరిని

పంపించబడమవును. యిది పక్కాగా తెలుసుకొని సదరు వ్రాశిన ప్రకారం రూకలు జాడాగా వసూలుచేసి ధాన్యము యిదివరకు ఖర్చుఅ యినది యెంత అనిన్ని యెంత బాకీ వుండే దిన్ని ఆ వివరం పట్టీవ్రాశి మాలుజూరికి పం పించ వలశినది. ధాన్యము యావత్తు ఖర్చు చేశి బాకీ యావత్తు ధాన్యంగా రావలశి వున్నా రొక్కముగా రావలశివున్నా పంపించవ లశినది. తెలిసేది..

యిరుఫ్- డబ్లియు- పార్సల్-

౧౮౪౮ సంవత్సరం నవంబరు ౧౦ తేది..

No. 75.

మహారాజశ్రీ- మేస్టర్- జార్జ
నిసబట్- కలెక్టరు జిల్లా చంగల్పు
ట్టుగారి సముఖానకు-

ఫిదవి వెంకటరావు పంతులు మజుందారు

తాలూకె తిరుపోరూరు వ్రాసుకొన్న అర్జీ చే-
మంటే...

తాలూకు మజుకూరులో చేరిన మవు
జే పట్రుపట్ నాలుగోపాలవాండు రామస్వా
మి నాయుడు అనేవాడు సాల్లు జస్తానుంచి
పూళ్లో హాజరులేదు. మరిన్ని షఫరు మజుకూ
రు జమీన్దారు వద్ద పుంజనేల ౧౨ కాండ్లు
కు రూపాయలు ౩౧-౮-౦ నిష్కర్ష చేసుకొ
ని వున్నాడనిన్ని స్న ౧౨౩౦ ఫసలీలో మవుజే
మజుకూరు జమీన్దారి యిలాకా విడిచి
అమానేలో దాఖలు అయినందువల్ల జమీన్
దారుడు నడిపించినట్లు పట్టా కాయం చేసి-
సర్కారులో స్న ౧౨౩౦ ఫసలీలగాయతు స్న
౧౨౩౨ ఫసలీవరకు. సర్కారుకు రూకలు చెల్లిం
చి వున్నాడు. ప్రస్తుతం షఫరు మజుకూరు చె
న్న పట్లములో వున్నందున నున్ను సదరు షఫ
రు మీంద సాల్లుజస్తాబాకీ రూపాయలు-

౩౧-౮-౦ రావలశి వున్నందునన్ను మరిన్ని హా
లు సాలులో మవుజే మజుకూరులో తమపైలం
సాగుబడి దిట్టం చేసే నిమిత్తమున్ను బాకీ యివ్వ
పోవడమునకు సమాధానము చెప్పడమునకున్ను జిల్లే
దారుడు పిల్వనంపించినందుకు యిదివరకు హాజరు
కాకుండానున్ను రూకలున్ను చెల్లించక విన్కిల
పొలం సాగుబడి లుకుసాను చేసివున్నాడు. యీ
జాబులో సాల్లుజస్తాబాకీ నిమిత్తం సదరుపై
లం విక్రయించి బాకీరూకలకు అయివజు చేసి
యివ్వడమునకయినా సరే యితర విధముగా నడు
చుకోవడానకయినా సరే యేలాగు వచ్చుకుం
దరుచేస్తున్నారో అలాగే నడుచుకొంటున్నా
ను- ఉత్తరానకు విశదం కావలెను.

౧౮౫౨ సం॥ } సిదవి వెంకట్రావు పంతులు
యేప్రిలు తే౧౧ది } మజుందారు తాలూకు
మజుకూరు

No. 76.

మహారాజశ్రీ యఫ్-హెచ్చి-క్రోజి

యరు యిస్టేంయరు విజయనగరం

జమీందారీ స్పెశియల్ యేజం

టు దొరవారి సముఖానకు.

విజయనగరం తాలూకా యిలాకా మ॥గ్రా

మం కాపరస్థుడైన కంతిపాటి పేరయ వ్రాయిం

చి దాఖలు చేసిన అర్జీ విన్నపములు.

నేను - ౨౨. సంవత్సరముల కిందట మజుకూ

రులో త్రయాణకు కొనుక్కున్న పిళ్లారివేను.

అనే మాన్యం భూమిలో కొంత మెట్ట భూ

మిన్ని బీడి భూమిన్ని కొంతానున్ను మజుకూరు నాయ

డయిన తాళ్లపూడి చిన్నాయి సదరు భూమిలో

పండిన ౧౬ రూప్యాల. కిమ్మతుగల జొన్న మినుప ఫ

లంతోటి సాలుగు జస్తులో ఆక్రమించుకొన్నా

డు. యిందుకు. ౪-౫-నెలల కిందట వక అర్జీ త.

మ హుజూరున దాఖలు చేసుకొని వున్నానుగాని

తారీఖు యీందులేదు. దాన్ని యిదివరకు తా

ము దరియాప్తులోకి తెచ్చినారు కారు. యిప్పు

డు నేను ప్రార్థించేది యేమంటే సదరు భూమి

విషయమయిన దస్తావేజులు. చెకుబందీ పట్టాల

వల్లనున్ను యీ దిగువనేను వ్రాసుకున్న సాక్షు

లవల్లనున్ను. తమహుజూరున రుజువు పూరా

గా చిత్తగించి సదరు చిన్నాయుడు ఆక్రమించుకొ

న్న నా మాన్యంలో మెట్టభూమిన్ని సదరు భూ

మిలో పండిన జొన్న మినుప మాసూలు వగయి

రాలు గనాను. రూ్పా-౧౬ రున్ను చిన్నాయుడు

వల్ల నాకు యిప్పించవలెనని ప్రార్థిస్తాను చిత్త

గించవలెను.

సాక్షులు. కంతిపాటి పేరయ్య

తోలేటి అప్పయ్య

వగయిరాలు.

౧౮౫౮ సంవత్సరం జూన్ ౧౫ది.

No. 77.

మహారాజ రాజశ్రీ - ఘనత వ
హించిన రివిన్యూ బోర్డు మెంబర్ల
వారి సన్నిధికి..

నెల్లూరు జిల్లాలో చేరిన ములుమూడి కాపరస్తులయిన్ను ములుమూడి శేషా రామయ్య - కాకంటూరి లక్ష్మీ నరసయ్య వ్రాసుకొన్న మనవి జేసే దేమంటే..

మన్నుజే మజుకూరులో మా పట్టా భూములలోని మెట్టులో ౫౦ కుర్చా - అప్పు తేసి ఖర్చు చేసి ఒక బావి త్రవ్వించి ౧౨౬౨ ఫసలీ వరకు ఆ భూమిలో ములవు పంట చేసుకుంటూ భుక్తపరచుకుంటూ వచ్చినాము. అయితే ఆగ్రామ కరణం ౧౨౬౨ ఫసలీలో మేము కొమరపూడి చెరువు నీళ్లు మా భూములకు పారించుకొన్నాము అని రు. ౧౧-౨-౦ యింజాఫా పన్ను కట్టి జమాబంది కాగానే ఒక తెబ్ఖి తయారు చేసి హుజూరికి

పంపినాడు. మేము యిది వినగానే తహశ్శీలుదారు వారికి అర్జీ యిచ్చుకున్నందుకు వారు యీ సంగతి విచారణ చేయుటకయి రివిన్యూ యిన్స్పెక్టరును పంపించినాడుగాని మేము కొమరపూడి చెరువు నీళ్లు మా భూములకు తెచ్చుకోలేదని ఆ విచారణవల్ల తెలిసినందున అందుల రికార్డు సహితము తహశ్శీలుదారు వారికి వక రిపోర్టు వ్రాసి పంపించినంతలో వారు ఆలోచించి ఆ భూమికి యింజాఫా పన్ను కట్టవలసినదని అక్కరలేదని కలెక్టరువారికి తెలియచేసినారు అందుమీద ఆ సంగతి పునర్విమర్శ చేసి అందుల వాస్తవము తెలియచేయుమని అప్పట్లో తహశ్శీలు పనిచూస్తూ వున్న సుబ్బయ్యగారికి హుకుం ఉత్తరువు అయినందున అదే ప్రకారం తరుగా ఆ భూములను తనిఖీ చేయవలసినదని ఆ యిన్స్పెక్టరుకు ఆజ్ఞ అయినది తరువాత సదరహి తహశ్శీలుదారుడున్ను ఖుద్దున ఆభూములను.

తనకే చేసి ఆ తీరువ తోశివేయు వలశినదని బంయా
ను చేసుకున్నా కలెక్టరుగారు ఆ విషయములో
సమాధానముతేక సదరహి జాస్తీ పన్ను తోయుడ
ముతేదని చలపక్షి వున్నాడు కాబట్టి యీ సంగతి
బోర్డువారికి తెలియ చేతామని అందునగురించి కలె
క్టరు తీర్పుకు నకళ్లు యిప్పించమన్ని మేము యెంత
అడిగినా ప్రయోజనము లేనందున బోర్డువారి
కి శృత పరుచుకొంటిమి వారు మా అర్జీ కలెక్ట
రు వద్దికి పంపించినందుకు వారు సదరు రికాడ్డున్ను
కరణాము యిచ్చిన కయిఫియ్యతున్ను చూడకుండా
మేము జాస్తీ పన్ను కట్టవలశినదే అని అందుమీద
యిండార్సు చేసినారు గనుక తహశీలుదారువా
రికి మేము యిచ్చుకున్న రెండు అర్జీలున్ను యిన్
స్పెక్టరు చేసిన రిపోర్టు -౧- గ్రామస్తులు యిచ్చిన క
యిఫియ్యతు -౧- జుమలా నాలుగు కాకితములు
యింగ్లీషు తర్జుమా సహితము యిందులో మ
లుఫూఫు చేసుకొన్నాము..

మరిన్ని పోయిన నెల ౨౮ తేదిన స్టాంపు
లో వ్రాయించిన వాటి నకళ్లు తెనుగులో బోర్డు
వారికి పంపించుకున్నాము గనుక బోర్డువారు మా
సంగతి చిత్తగించి కలెక్టరు చేసిన అన్యాయపు తీర్పు
ను రద్దు చేయ వలశినదే కాకుండా మావద్ద అక్ర
మముగా పుచ్చుకొన్న రు -౨౧-౭-౦ మాకు తిరు
గా యిప్పించ వలెనని తమ ఘనాన్ని గూర్చి మి
క్కి వేడుకొంటున్నాము..

ఫిబ్రవరి ౧౪ తేది-
౧౮౬౫ సం॥

ములుమూడి శీతారామయ్య చేవ్రాలు
కాకంటూరి లక్ష్మినరసయ్య చేవ్రాలు.

No. 78.

మహారాజశ్రీ తామస్ అల
గ్జాండరు యిస్మేయురు కలెక్టరు
జిల్లా రాజమహేంద్రి గారికి.

కరప సంమ్మరు దారోగా అనంతయ్య వ్రాసు
కొన్న అర్జీ విన్నపములు..

వారేలు సాలున స్న. ౧౨౬౦ ఫసలితి ముజుకూరు తాపరస్థుడైన గ్రంధి నారప్ప యీండివేజర్ తాలూకు నిల్వ వున్న వుప్పు కోఠాలుగ్నాగ్రే ౩౬౧-కలకత్తా గరిశెలు జప్తీతి వుచ్చుకొ గలందులకు కోరి సర్కారుకు రూపాయిలు పదివేలు దాఖలు చేస్తున్నా ననిన్ని అవి కొలపించుకోవడములో సంభవించే హెచ్చు తగ్గులు సర్కారుకు నిమిత్తము. లేదనిన్ని వాడలమీద యెగుమతి వేసే యెడల షక్టే ప్రాంతియ్యారు ఖర్చు తానే పెట్టుకుంటా ననిన్ని వాడలయొక్క బిల్లాపు లేదింగుతన యేజంటు పేర దయచేయించ వలశినదనిన్ని యిందున గురించి సే. కష్టము ఆపీసులో వుండే రేవు తీరవ తనకు తగలకుండా మామూలు. ప్రకారము జరిగేలాగున శెలవు యిప్పించవలశినదనన్ని కోరి యేలనవారిపేర దరఖాస్తువ్రాశి

దాఖలు చేశినాడు యీ బాబతులలో నా అభిప్రాయమును విశద పరుస్తూ వున్నాను-గనుక క్షమించి కోరుతాను యేమంటే. సాలుగు జష్త్రులో లంబాడి తండానమ్మకు ఖరీదు చేసి. యెగుమతి చేయించ్చుకో వచ్చిన యెడల యీ కొఠారంలో వుంటే సంమ్మకు రాసులు రమారమి-౧౩౦౦౦లు కలకత్తా గరిశెలు. వుంటున్నవి గనుక తనకు ౧౪౦౦౦కు యిప్పించమని యీ గ్రామ తాపురస్తుడయిన సామినేని రాజన్న దరఖాస్తు చేస్తే అందున గురించి నాకు సమాధానములేక మామూలు ఖరీదుకు లంబాడీలను రాజే పరచినేను వద్ద వుండి కొఠారులో వుండేరాసులు కొలపించి అమ్మకము చేయిస్తే ముప్పైవేల చిల్లర బంగాళా గరిశెలు కొలకువచ్చి లక్ష్యాతొంబైయారు వేల రూపాయీలు జమకు వచ్చిన దనిన్ని అందున గురించి తపిశీలు యీవత్తున్నా స్న- ౧౨౬౧ ఫసలీ ౧౮౫౧ సంవత్సరం నవంబ

...SCRIPTS LIBRARY

నెల. ది. 15 రిపోర్టు చేసుకుని వున్నాను--

౧౮౫౦ సంయి   దివ్యబత్తాయనకు తేవతెమా.

జూలయినెల. ౧౫తేది.   అనంతయ్య---

No. 79.

మహారాజశ్రీ పుల్లరయుంనాంకన్న
యిస్కొయరు కలెక్టరు జిల్లా మచిలీ
పట్నం వగయిరా దొరవారి సము
ఖానకు..

తిరువూరు తాలూకా తహశ్శీలుదారు ద్రోణాం రాజు నరశింగరావుపంతులు వ్రాసుకున్న అర్జీ విన్నపం---

తాలూకె మజుకూరు యిలాకా సర్కారు అమానీ గ్రామము మయిన చనుబండ గ్రామంకు తొప్పు కరణాముయిన పానుగుంటు కృష్ణయ్యపెద్దవాండు అప్పటుబాంత అతని మేనల్లుడు రామయ్యను కరణీకం గుమాంస్తాగాం వుంచి గ్రామ తె

ఖీలు వ్రాయిస్తూ వున్నందునను అగ్రామం తాలూకు రివిమ్యూ వగయిరాలు కిస్తురూంపాంయీంలు సదరహీం గుమాస్తా వసూంలు చేసి తాలూకాం కచ్చేరికి యిర్సాలు చేస్తూ వున్నందునన్ను సదరహీం గుమాంస్తా సర్కారువని పబ్లికు తెఖ్ఖీలుమీంద వ్రాళ్లు చేస్తూ వున్నాడుగాంని అసలు కరణాం కృష్ణయ్య కలక్టరుగారికి గుమాంస్తాను వుంచుతానని విశదపరచి వారి వుత్తరువు మీంద వుంచలేదు అయితే పాలుసాలున అక్టోబరు నెల కిస్తి పయికం వసూంలు చేసేయుకల నిల్వ దస్తులోరే- రు- ౨౫ సదరహీం గుమాస్తా రామయ్య అగ్రామ సరాంబును అడిగి పుచ్చుకొంని యీం పయికం సర్కారు ఖతాంలో సదరహీం గుమాంస్తాన్ను- సరాంబున్ను జమకట్టకుండా తతిమ్మా దస్తు పయికం జమకట్టి అది తాలూకాం కచ్చేహాంరికి యిర్సాలు చేసినాండు తరువాంత సదరహీం- రు- ౨౫-లు దస్తు గుమా

స్తా రామయ్య స్వంతవ్రయం చేసుకొని వు
న్నాడు. యీ సంగతి చనుబంద గ్రామకాప
రస్థుడయినటువంటిన్ని శేరి వ్యవసాయం దారు.
అయినటువంటిన్ని చంద్రయ్య అనే బ్రాహ్మ
డు తాలూకా కచ్చేవారికి యీనెల ౧౬ దినవహీ
జరయి నాతో తెలియ చేసుకున్నందున తక్షణం స
దరహి గుమాస్తానున్ను ఆగ్రామ మునసపు పెత్త
నదార్లున్ను నా తాలూకా కచ్చేవారికి రప్పిం
చి వాంగ్మూలం పుచ్చుకొన్నంతలో సదరహి.
రు. ౨౫లు గుమాస్తా రామయ్య స్వంతవ్ర
యం. చేసుకొన్న సంగతి వాస్తవమయినట్టుయ
కరారు అయినది అందుమీద అక్టోబరునెల
కిస్తీ ఆగ్రామంలో యున్న రూపాయలు. యే.
యే ఆసాముల వల్ల వసూలు చేసినదిన్ని యే
యే ఆసామీకి రశీదు యిచ్చినదిన్ని లేనదిన్ని డ
రియాప్తు చేయుటకయి చనుబంద గ్రామంలో
౩ నేను వెళ్లి విచారించినంతలో కొందరు ఆసా

మీలకు చొత్తుగా రశీదులు యివ్వకముందు
యిస్తానని రహితులకు భ్రమ పెట్టి. ౨౫ రూపా-
రామయ్య వాడించినట్లు స్పష్టంగా రుజువు అ
యినది. కాబట్టి మనవి వ్రాసుకునేది యేమంటే.
సదరహి.రూపా. ౨౫లు దస్తు గుమాస్తా రా
మయ్య యిచ్చిన వాంగ్మూలం. ౧. చనుబంద గ్రా
మమునసబు పెత్తనదార్లు గ్రామసరాబు యి
చ్చిన వాంగ్మూలములు. ౫. వెరశి. ౬ వాంగ్మూల
ములు యిందుతో పంపించుకొని సదరహి రా
మయ్యను కూడా. తాలూకా జవాన్ కృష్ణ
సింగు గుజావతు పంపించినాను. రికార్డు చిత్త
గించి గుమాస్తా రామయ్యకు శిక్ష యిప్పించ
వలెనన్ని - అసలు కరణాన్ని బరతరఫు చే
సి సర్కారు తరుపు గుమాస్తాగా వేరే వకరిని
నియమించ వలెనన్ని సదరహి ౨౫ రూపాల్లు రె
ట్టింపు ౧౫౦ రూపాయలు గుమాస్తా రా
మయ్య వల్ల వసూలు చేయించ గలందులకు

హాయిషుం కావలె ననిన్ని తమ యొక్క షునాన్ని మిక్కిలి ప్రార్థిస్తాను. దివ్యచిత్తానకు తేవలెను.

౧౮౬౦ సం౹౹ ది ౩ జనవరి..

ద్రాక్షారాంరాజు నరశింగరావు.

No. 80.

మహారాజశ్రీ బళ్లారిజిల్లా
కలెక్టరుగారయిన - ఏ. న్. భేజు
దొరగారి సముఖానకు.

బళ్లారి జిల్లా కసుబా బళ్లారి తాలూకా తవాళ్ళిలు దారుడయిన భీమరావు వ్రాసుకొన్న అర్జీ...

యీ తాలూకాలో ౧౨ మందిరయితులు రూపా. ౧౦౨.౪.౩. వరకు బకాయి పడి వుండేటందున అందు నిమిత్తం అమ్మవలశి వుండేవారి భూములకు వకపట్టీ యిందులోపు ములుపూంపు చేసుకొన్నాను. వీరిలో ముగ్గురు వకె

అగారా అయినాచెల్లించలేదు. అయిదుగురు మాత్రం అరవాశి చెల్లించి వున్నారు గనుక యితకులున్ను యీ ప్రకారం చేయకుండా వుండే నిమిత్తము వారి భూములు అమ్మితేమంచిదని నాకు తోస్తున్నది. యెందుకు బాకీ చెల్లించలేదని అడిగితే రెండు సంవత్సరములుగా పయిర్లు బాగా ఫలించనందుననున్ను తమ పశువులు నష్టమయి పోయినందుననున్ను యీ రెండు కారణాముల వల్ల తాము బాలా కష్ట పడుతున్నామనిన్ని చెప్పుతున్నారు యీ రెండు సంవత్సరములుగా వర్షములు తక్కువ. అయిన వనిన్ని అందువల్ల పంటలు తక్కు అయిన వనిన్ని చెప్పడం నిజమేగాని అప్పుడంతా ధాన్యము ధరలు నిండా హెచ్చినందున పంటన ష్టమును యెత్తి వేస్తున్నది గనుక యీ విషయములో యెట్లా నడవ గలందులకున్ను హాయిషుం దయచేయించవలెనని మిక్కిలి ప్రార్థిస్

స్తునాన్ను- చిత్తగించవలెను-.

౧౮౬౦ సం॥ భీమరావు.

ఫిబ్రవరి ౨౦ తేది. తహాశ్శీలుదారు.

No. 81.

కడప జిల్లాలో చేరిన మదనపల్లి
డిస్ట్రిక్టు మునసబు కోరటు వారి
సముఖానకు...

మదన-పల్లి తాలూకాలో చేర్ని పెరమనూరులో వుండే సుబ్బిగాడి మీంద సదరహీం మదనపల్లిలో వుండే కోమటి నారాయణసామిశెట్టి వ్రాయించి దాఖలు చేసిన ఫిర్యాదు-.

౧౮౬౪ సంవత్సరం యేప్రిలు నెల ౧౪ తేదిన యీ ప్రతివాది నావద్ద ౨౦ రూపాయలు అప్పు పుచ్చుకొని- అందుకు గాను ౨ పుట్లరాగులు తొందుకాలోనే పంపించేటట్లు వొ

ప్పుకొని నాకు వక తఖ్ఖీ వ్రాయించి యిచ్చినాడు అయితే ప్రతివాది షరతు ప్రకారం ఆ ధాన్యమును పంపించకుండా కాలహరణము చేస్తూ వున్నాడు కాబట్టి తాము సదరహీం ప్రతివాది వల్ల పుట్టిగాకి క్రయం రూపా-౧౨-౮-౦ వంతున యిప్పటి ధర ప్రకారం అయిన రూపా-౨౫ న్ను నాకు ప్రతివాది వల్ల తీసి యివ్వవలెనని కోరుతున్నాను. అతను నావద్ద యీ ఖరారు చేసినప్పుడు సాక్షులు వుండి వున్నారు--

వుత్తర్వు అయిన యెడల వారివల్ల యీ సంగతి రుజువు పరుస్తున్నాను-

౧౮౬౪ సంవత్సరం ౧౬ ది జూలై

నారాయణసామి శెట్టి వ్రాలు-.

No. 82.

కడప జిల్లాలో చేరిన తాడిపర్తి
డిస్ట్రిక్టు మునసబు కోరటు వారి సముఖానకు.

కడప జిల్లాలో చేరిన పత్తిపాటి కాపురస్తుడయిన సుబ్బరామయ్య. సఖ్యపూరులో వుండే కుప్పుసామయ్య మీద దాఖలు చేసిన కంప్లైయింటు—

౧౮౬౪ సం॥ జూలయి నెల ౩౦ తారీఖున యీ ప్రతివాది నావద్ద ౨౮ రూపాయలు అప్పు పుచ్చుకొని ఆ పయికమును నూటికి ౧ వంతున వడ్డితో మరుసటి నెలలో యిచ్చేటట్టు సదరు తారీఖుననే ష్టాంపు మీద పత్రము వ్రాశి యిచ్చినాడు గాని- వాయిదా పోయి రెండు నెలలు అయినప్పటికి పయికమును చెల్లించకుండా కాలహరణము చేస్తున్నాడు- కాబట్టి సదరు ౨౮ రూపాయిలు అందుకు అయిన వడ్డి రూపాయిలున్ను సదరు ప్రతివాది వల్ల తీశి యిప్పించవలెనని ప్రార్థిస్తున్నాను..

౧౮౬౪ సం॥రం నవంబరు ౧౦ తేది..

సుబ్బరామయ్య చేవ్రాలు

No. 83.

బెజవాడ తాలూకా డిస్ట్రిక్టు మునసబు కోర్టువారి సముఖానకు..

వాది-	ప్రతివాదులు-
కజానిమెట్లు వెంకట్రావు సాకిన్ అడివినెక్కలు పరగణా రెసుంపస్తుయి.	ప్రతివాది గోగులమూడి రామిరెడ్డి సాకిన్ అడివినెక్కలు మీద దాఖలు చేసిన ఫిర్యాదు.

సదరహి ప్రతివాది మీద నావల్ల తేబడ్డ ఫిర్యాదు యేమన్నను. నాకున్ను ప్రతి వాదికిన్ని ౨ సంవత్సరములుగా రూకల లావాదేవీకద్దు.. ౧౮౬౦ సంవత్సరం. మార్చి నెలలో సదరు ప్రతి వాదిన్ని అతని సహోదరుడున్ను మాయింటికి వచ్చి యిప్పటి బాజారు ధరకాడికి నాలుగు పుట్లు ఆముదాలున్ను పదిపుట్లు జొన్నలున్ను యివ్వవలశినదన్ని యిందుకు వడ్డి సుమారు వక పత్రము వ్రాశి యిస్తామన్ని చెప్పి అసలు

సున్ను వడ్డిన్ని యిది మొదలుకుని నాలుగు నెలలలో యిస్తు పత్రం వాపసు తీసుకో గలవారమునిన్ని చెప్పి సదరహీ ప్రతివాది నూటికి వకటి కాలు రూపాయి వడ్డి చొప్పున. ౬౪ంపాయలకు ౧౮౬౦ సంయి మార్చి నెల తేది ౧౦ తారీఖున పత్రం వ్రాసి యిచ్చినందున. అడివినక్కలలోగా వుండే వక కోమటి వల్ల ధాన్యం కొలిపించి ౧౦ పుట్లు జొన్నలున్ను పుట్టికి ౪ంపాయలు చొప్పున నున్ను ౪ పుట్లు ఆముదాలు పుట్టికి ౬ంపాయలు చొప్పున నున్ను కొలిపించి జమలో రూ ౪ంపాయలు ప్రతివాదికి అప్పగినాను. పత్రం. షరతులు ప్రకారం మొదటి వాయిదాకు సదరహీ ప్రతివాదికి ౧౦ పాయలు చెల్లించినాడు. గాని రెండు మూడువాయిదాలలో యేమిన్ని చెల్లించలేదు పయికమును గురించి అడిగినంతలో రూకలు తాను-సున్ను వడ్డితో కూడా వక సారే చెల్లిస్తానని పత్రం వాయి

దా కాలం వెళ్లిపోయి మూడు నెలలు అయినప్పటికిన్ని వడ్డిగాని అసలుగాని యిదివరకు చెల్లించలేదు రూకలు గురించి నేను అడిగినప్పుడల్లా నాకు క్రమమయిన జవాబు చెప్పడములేదు గనుక యీ సంగతి పూర్తిగా విమర్శించి వడ్డిన్ని అసలున్ను నాకు తీర్చి యిప్పించే న్యాయం చేయించవలెనని మిక్కిలి ప్రార్థిస్తూ వున్నాను.

౧౮౬౦ సంయిరం ది ౧౦ సెప్టెంబరు.

కంభం మెట్టు వెంకట్రావు చేవ్రాలు.

No. 84.

మహారాజశ్రీ విశాఖపట్నం
ప్రిన్సిపాల్ సదరమీన్ కోరటు
వారి సముఖానకు.

సీతానగరం ఆక్టింగు డిస్ట్రిక్టు మునసబు బలిజపల్లి పార్వతీశ్వర శాస్త్రి వ్రాసుకున్న అర్జీ విన్నపం...

ఈ డిస్ట్రిక్టు మునసబు కోరటు షయిలు-

౧౮౪౧ సంవత్సరం- నెం- ౩౧౫

వాది గ్రంధివీరయ్య   ప్రతివాది వంకాయ

ల వెంకటక్రిష్ణమ్మ---

ఈ నంబరులో ప్రతివాది తాలూకు సొత్తులు ఆస్తి జప్తి చేయించినప్పటికి హాజరు కాలే దనిన్ని ఇత్తాను సారం ఖాంప్పునవాబుకుం దలచు చేయించ వలెననిన్ని తమ కోర్టువారి పేర యీనెల ౧౮ తారీఖున ౬౯ నెంబరు విజ్ఞాపన వ్రాసుకుని వున్నాను-

సదరు యిద్దరు సొత్తులు యీనెల ది- ౧౯ తారీఖున నా యెదటికి హాజరయి సాక్ష్యం తెలియ చేసినారు గనుక వాండ్లు నా యెదటికి హాజరు కావలసినది లేని సంగతి వునమయిన తమ కోర్టువారి ఇత్తాలకు విశదం నిమిత్తం యీ విజ్ఞాపన వ్రాసుకున్నాను ఇత్తగించ వలెను--

సీతానగరం డిస్ట్రిక్టు
మునసబు కోర్టు- } బ- పార్వతీశ్వర శాస్త్రి
ది ౨౪ జూన్ ౧౮౪౧ సంవ

No. 85.

బెజవాడ తాలూకా డిస్ట్రిక్టు
మునసబు కోరటువారి సముఖానకు..

ప్రతివాది.   వాది.

గాజుల ముండి రామిరెడ్డి   కంభం మెట్టు వెంకటప్ప

సాకిన్- ౹ నున్న స్థలం పరగణా   వు- సాకిన్- డిటో

లో చేరిన అడవి నక్కలు..

౧౮౬౦ సంవత్సరం. నెం ౧౦౬ రున వాదినా మీద దాఖలు చేసిన కంప్లయింటుకు నేను దాఖలు చేసిన ఆన్సరు యేమంటే ౧౮౬౦ సంవ మార్చి ౨౪ తారీఖున నేను వాది వద్ద ధాన్యమును పుచ్చుకొని రు- ౬౪ంలకు పత్రము వ్రాశి యిచ్చినది నిజమే- నేను ప్రతి వాదికి పయికము

ను బాకీ లేకుండా చెల్లించి అతని వద్ద పుచ్చుకు
న్న రశీదులు మూడున్ను యిందుతో దాఖలు
చేసుకున్నాను వాదికి నేను వ్రాసి యిచ్చిన పత్ర
ములో. పత్రంమీద చెల్లు వ్రాయించేటట్లు
షరతు వ్రాసి వుండలేదు వాది నేను అప్పుడ
ప్పుడు మామూలుప్రకారం అతని తాలూ
కు మనుష్యులచేత చెల్లించిన పయికము రశీదు
లు యిచ్చిన్ని తనకు పయికము ముట్టలేదని చెప్పు
తున్నాడు కాబట్టి రశీదుల మీద వాది చే
వ్రాలునున్ను పయికమును పట్టుకపోయిన అత
ని తాలూకు మనుష్యులను విమర్శించి ఫిర్యా
దును రద్దుపరచి న్యాయం చేయించి నాకు త
గులుబడి అయిన కోర్టు ఖర్చులను వాది అచ్చు
కునేలాగున తీర్పు చేయవలెనని ప్రార్థిస్తున్నాను.

౧౮౬౦ సం॥ సం॥ ది ౧౭ అక్టోబరు.

గాంగులమూడి రామిరెడ్డి వ్రాలు

No. 86.

నెల్లూరు జిల్లాలో చేరిన గూడూ
రు తాలూకా మునసబు కోర్టు
వారి సముఖానకు.

నెల్లూరు జిల్లాలో చేరిన పిడూరి కాప
రస్తుడయ్యిన పోరుగంటి రామదాసు ఆ పూ
రిలో వుండే తుమాటి సామిరెడ్డి మీద దా
ఖలు చేసిన ఫిర్యాదు.

సదరహి ప్రతివాది ౧౮౬౫ సం॥ జూన్
నెల తే౧౫ది సదరహి పిడూరిలో వుండే నా
భూమి ౧ కుచ్చన్ని సం గోరు చెల్లిస్తాననీ నాతో
కరారు చేసుకున్నాడు తరువాత కోత కాలమం
దు నేను అతని వద్దికి పోయి పయిర్ల స్థితిన్ని
ఆ సంవత్సరం యెంత ధాన్యం పడును అనిన్ని
అడిగినంతలో నాకు అతను సరి అయ్యిన జవా
బు చెప్పకుండా నీకు పయిర్లనుగురించి అడగవలసి
న నిమిత్తము లేదు నేను యిచ్చే కోరు నీవు తీసుకో

వలశినది అని చెప్పినాఁడు అందుకు అప్పుడువూ
రికే వుండి కొలత కాఁగానే నాఁకు రాఁవలశిన ౪
పుట్ల ధాఁన్యమును అడిగినాఁను అంతట అ
తడు వక పుటి మాఁత్రమే యిచ్చునందున ఆసంవ
త్సరంలొ తతిమ్మాది యిస్తానని చెప్పినందుకు
నాఁకు యీఁ ధాఁన్యం తప్ప వేరే జీవనోపాయంలే
దు అని నేను యెంత చెప్పినా అతను నాఁకుయి
వ్వనేలేదు గనుక సదరహీ ప్రతివాదినిన్ని నాత
రఫు సాక్షులనున్ను విచారించి ప్రతివాది వల్ల
నాఁకు రాఁవలశిన ధాఁన్యం యిప్పించ వలెనని కో
రుతున్నాను...

౧౮౬౫ సం॥రం డి. ౧౦ నవంబరు.

వ్రాఁలు గంటి రాఁమధాఁసు చేవ్రాలు

No. 87.

మహారాజశ్రీ బెజవాడ తాఁ
లూకా డిస్ట్రిక్టు మునసబు కోర్టు

వారి సముఖానకు.

వాది రేవణి పల్ల సీతయ్య సాంకిన్ కొం
డపల్లి ప్రతివాది వుప్పులూరు శరభయ్యసాం
కిన్ గూండపల్లి పరగణే బెజవాడ మీఁద దాఖ
లు చేసిన కంప్లయింటు యీఁ ప్రతివాది ౧౮౬౫
సం॥ డి ౧౪మే తారీఖున తన కోమారుడి వి
వాహం చేసుకునే నిమిత్తము రు. ౩౨౫ లు బ
దులు పుచ్చుకొని అందుకు తన తాలూకు
గూండవల్లి గ్రామంలొ వుండివున్న లొగిల
ని తాకట్టు వుంచి ౪ కుర్రాలు ఖరీదుగల ష్టాం
పు మీఁద తాకట్టు పత్రము వ్రాశియిచ్చియీఁ
రూకలు ఆరు వాయిదాల మీఁద నాఁకు
గాని యీఁ పత్రం నేను యవరికి ట్రాంసుఫ
రు చేస్తే వారికిగాని చెల్లించు తున్నాననిన్ని
యీఁ పత్రం షరతుల ప్రకారం నడుచుకుంటూ
న్నాననిన్ని వొప్పుకొన్నాడుగాని పత్రం షర
తుల ప్రకారం యీఁ రోజు వరకు వకవాయి

దా పయికం అయినా నాకు యివ్వ లేదు మరిన్ని సదరహీ తాకట్టు ఆస్తి నాకు యరిత లేకుండా చేబ్రోలు బ్రహ్మయ్యకు యీసం॥రం డిసంబరు ౧ తేదిని రు ౪౩౦లకు విక్రయంచేసినట్టు నాకు తెలిశినది అందుపయిని నాపయికం నాకు యిచ్చి పత్రం తేసుకో వలశినదని ప్రతివాదితో నేను చెప్పినంతలో యిప్పట్లో తన వద్ద సొమ్ము హాజరు లేదనిన్ని ముందు ఆరుమాసములలోగా సొమ్ము యిచ్చి పత్రంమీద చెల్లు వ్రాశి పుచ్చుకొంటాననిన్ని మధ్యవర్తుల యదట ప్రతివాది నాతో చెప్పినాడు తాంబట్టి ఆ తాకట్టు పత్రమును యీకంప్లయింటుతో దాఖలు చేసుకున్నాను.

నా తాలూకు సాక్షి దస్తావేజులు విమర్శ అయ్యే లోగానే ప్రతివాది చరస్థిర ఆస్తి విక్రయించి యితరప్రదేశములకు పరారి అయిపోతాడు గనుక ప్రతివాది తాలూకు యి

ల్లు ఆస్తి జప్తుచేయించి తాకట్టు ఆస్తి యేలంలో విక్రయించి అసలు ఫాయిదాలున్ను కోరటు ఖర్చులున్ను నాకు యిప్పించవలెనని కోరటు వారి ఘనాన్ని మిక్కిలి ప్రార్థిస్తున్నాను.

౧౮౭౯ సంవత్సరం డిశంబరు ౧౦ తారీఖు.	రేవణశిచర్ల సీతయ్య చేవ్రాలు.

No. 88

విశాఖపట్టం జిల్లాలో చేరిన శీతా
నగరం డిస్ట్రిక్టు మునసపు కోర్టువారి
సముఖానకు.

వాది.	ప్రతివాది.
కంసాల రామస్వామి సాకిన్ శీతానగరం.	అద్దెపూరు కాపరస్తు డైన రామయ్య అనే వ్యాడి మీద వ్రాయిం చి దాఖలుచేసిన ఫిర్యా దు యేమనగా.

సదరహీ ప్రతివాది నావద్ద వెండి మురుగులు
మొదలయిన్ని నగలున్ను బంగారు కంఠసరి మొదల
యినవి నావద్ద చేయించుకుని వాటి కూలి రు-౫౦-
పాయలలో ౧౮౬౬ సంవత్సరం జూన్ నెల తే౧౬తా
రీఖున అయిదు రూపాయలు చెల్లించి బాకీరూ
పాయలు ౮ రోజులలో చెల్లిస్తానని చెప్పి
నేను యెన్నిమార్లు అడిగినా యిస్తానని చెప్పి
యివ్వకుండా తిరాయిస్తున్నాడు కాబట్టి సద
రహీ ప్రతివాదికి సమ్మను చేయించి పిలిపించి
సదరహీ మొకద్దమా విచారణచేసి కలమ్మా
రు. ౩౫ పాయలున్ను యిప్పించవలెనని ప్రా
ర్థిస్తూ వున్నాను..

౧౮౬౬ సంవత్సరం ది౪- ఆగష్టు

రామస్వామి చేవ్రాలు..

No. 89.

మహారాజశ్రీ సదరుకోరటు

జడ్జీలగారి సముఖానకు..

గుంటూరు జిల్లా కోర్టు ఫయిలు ౧౮౬౮
సంవత్సరం నెం-౧౩౦లో ప్రతివాది అయిన వాసా
రామన్న అనే అప్పిల్లాంటు వ్రాసుకున్న అర్జీ
విన్నపము--

మాకు, చాలా దూరపు బంధువు అయ్ని
వాసా మంగయ్య అనే అతను - మా తాతగారు
జమీందారుల కాలమందు సంపాదించిన మా
న్యమున్ను దానికి ౫౦ గజాల దూరములో నుం
డే ౨౦ తెంబ్బురి చెట్లున్ను ౧౦౦ అరటి చెట్లున్ను వ
కనుయ్యి- చిన్నలోగిలి యివి అన్నీ తనవయిన
ట్లున్ను తను అన్నగారు సంపాదించినట్లున్నూ
అతను చనిపొయ్యే కాలమందు అతనికి సంతతిలే
నందున తనకు యిచ్చివేశినట్లున్ను తప్పు పత్రము
లు పుట్టించి ౫ సంవత్సరాలకు ముందు చని పోయి
న పొద్దనూరి సూరన్న వగయిరాలు చేసినట్లు
సాక్షి వ్రాళ్లు చేసి నేను నిరుడు నాపైలం వ్యా

సాయం చేసుకునే సమయమందు తనతోకూ
డా తన పాతెళ్లను పిలుచుకొని వచ్చి అడ్డగిం
చి నామీద జిల్లా కోర్టువారికి అర్జీ యిచ్చి
నాడు. వారు పూర్వం జమీందారుగా
రు నాకు దయచేయించిన పత్రములు చూడక
కుండా వాది పక్షము తీర్పు చేశినారు.

యిందువల్ల కొబ్బరి మొక్కలు వుండే భూ
మి మొదలయ్యిన ఆస్తి నాస్వాధీనం తప్పిపో
వడమే కాకుండా నేను యికముందు జీవనము
నకు కూడా ఆధారము లేకుండా కష్టపడ
వలశి వచ్చినది గనుక సాక్షులు మొదలయ్యిన
ఆధారములు విచారించి నాఆస్తి నాస్వా
ధీనము చేయించవలెనని వేడుకుంటున్నాను.

౧౮౭౯ సం॥రం }
మార్చి ౧౦ తారీఖు. }

వాసారామన్న చేవ్రాలు

No. 90.

కడప జిల్లాలో చేరిన మదనపల్లి
డిస్ట్రిక్టు మునసబు కోర్టువారి
సముఖానకు.

వేముల బుచ్చిరెడ్డి - మదనపల్లి తాలూకా
లో చేరిన రామాపురం కాపురస్థుడయ్యిన తిమ్మ
య్యమీద దాఖలు చేసిన కంప్లయింటు.

సదరు తిమ్మయ్య నాలుగు నెలల కిందట
నా యింటిని నెలకు ౪ రూపాయల వంతున బా
డుగకు తీసుకునేటట్లు ఖరారు నామా వ్రాశి యిచ్చి
నాడు ఖరారు నామా షరతులు యేమనగా
ఆ యిల్లు తాను ఒక సంవత్సరము పెట్టుకొని
ప్రతి నెల మొదటి తేదిన క్రమంగా బాడుగ చె
ల్లిస్తా ననిన్ని యెప్పుడయినా వాయిదా ప్ర
కారం బాడుగ యివ్వక పోయినా సంవత్స
రము కాకమునుందు యిల్లు విడిచిపెట్టి పోయినా
తగిన చాట్లు చెప్పుకొని. నారూకలు వసూ

లు చేసుకోవచ్చునని వ్రాశి యిచ్చినారు.
అతడు తర్వాత నాలుగు నెలలకు బాడుగ చె
ల్లించినాడు గాని గడిచిన రెండు నెలలుగా యే
మిన్ని యివ్వలేదు యిప్పుడు అతడు యీవూ
రు విడిచి వెళ్లి తన వూరికి పోయి అక్కడ సా
గుబడి మూలంగా జీవనం చేయవలెనని వు
న్నాడు..

అతను అట్లా చేసే యడల వాలా సొమ్ము
ఖర్చున్ను శ్రమన్ను లేకుండా ఆరూకలు వసూ
లు చేయడం అసాధ్యముగా వుంటున్నది.

కాబట్టి తాము సదరవిం ఖరారు పక్కగా
విత్తగించి యీసంగతి తెలిసిన సాక్షులను దర్యా
ప్తు చేయించి నా బాడుగ పయికము నాకు ప్ర
తివాది వల్ల తీశి యివ్వవలెనని ప్రార్థిస్తున్నాను.
౧౮౬౦ సంవత్సరం ఏప్రలు ౫ తారీఖు

వేములుబుచ్చిరెడ్డి చేవ్రాలు...

FAC-SIMILES.

No. 91.

శ్రీకాకుళం ప్రింసిపాల్ సదర
మీన్ కోర్టువారి సముఖా
నకు—
సివిల్ కోర్టు తాలూకు సం ౧౮౬౮
సంవత్సరం ౧౫ దావా నెంబరు కేసు
లోని ప్రతివాది గంట్టు మెయినాదికం
టి వెంకటజగన్నాథరావు వగైరా
లూనాంఖ్యలు చేసిన మోసం కింద
మంటే— ....

అప్పిల్లాంటు వారైన
అయిన గద్దం తిమ్మిరెడ్డి కుమార
డు గొకర్ర అయిన గద్దం వెంకట
రెడ్డి పెట్టుకున్న దరఖాస్తు ప్రేమోదించుకొనేద
ర్కం ౧౮౬౮ దినానకే సుప్రీము కోర్టు కాగితాలు
రామిట్టి వారు కమలకు గాను వారి

వేయుంబనవారలకు బరువవస్తే
మిశ్రేయస్సు ప్రకారము నాకు చేరవ
లసిన తరిఫు లన్నీ గట్టియున్నా స్తే
ధీనము చేసేటం గలన వృత్తి రక్ష
చేయవలెనని కోరుతున్నాను-
౧౮౫౨ సంవత్సరం ఫిబ్రవరి ౧౦ తారీఖు-

మొకసవికం జగన్నాథరావు పంతులుగారి
వ్రాలు

No. 92.

కడపటి విల్ కార్తు సాహెబువారు

ఖాంసీకి-

అర్జీలు వాంది-

కడప జిల్లాలో చేరిన పల దట
పల్లెలో వుండే కేముటివారి

రావలెను-

అప్పలు ప్రతి వాంది లలు-
సదరు గ్రామములో వుండే
౧ - జనేవ్రి

౨ - ఫెబ్రవరి

౧౮౫౨ సంవత్సరం జనవరి నెల ౨౭
రీతారీఖున నాకు వ్రాసిన ఉత్తరం యిందు
టుకున్నట్టు అంటే-

నా ఆజ్ఞ ఉత్తరువుకు కింద ఉండే నా
పేరు పట్టి సిపాయీలు సాంతి మీద క
నాటు ప్రతి వారికి కిస్తీ బిక్షం
ముందుగా ప్రతి వారికి పత్తి తెచ్చి
పించుటకు నది ౧౮౫౨ తారీకు
డిప్టీ కలెక్టర్ కొలువులో వ్రా
జ్ఞ మీద తెప్పించి- డిప్టీ కలెక్టరు
నడిపించేట్టు గావించారలో చే
యుట ప్రతి వారికి లపక్షము నకే
ల్పి చేసినారు- కాబట్టి నలుగురు
శిక్ష రక్షణ లలలనే తానిచ్చేది
౩౦ సంవత్సరం కలలలగా నిచేరలే
లలు పిబ్బే పట్టాలు నమ్మి అంద

గాను నాపేరఁ జూడా దిశాఖలు
అయ్యుర్రం దేగ్రా ఫయిత్తలనున్ను
విమ్శ్యం మార్ప్ర ధ్యఖ కొర్యతీర్పును
రద్దుపరచి పొలమునున్న దావా
ఫయిలు నున్న నేటుసాప్పధీ నపరబికో
నేలవారిని నాపేక్రుమునా తీర్పు
దీనినిలెయిం. బాయిడినటిపోర్థిస్తు
న్నాను-

నారాయణస్వామినాయలు

No. 93.

తీర్పు

తెదేపసివిల్ కోర్టు

ఈదరఖాస్తుప్రకారం అప్పీలు నెం ౪౯లో
అప్పీలువాది. అప్పీలుప్రతివాది
తేసెలు నారాయణ- ౧ జనప్ప

సి.సోమన్న

యీకేసునందు వాదినాయలుగారు ఆఫేం
జ్రీకాందివీటు విన్నవించ్నుకొనుట దాఖలు చేశి
నాడు. యీనాడు వేరు జాబితాను వేరే
ఫిర్యాదిలు దాఖలు చేశేదిగాను నన్ను
యీవిన్నవించుట యొక్క పత్రమును
మనకోర్టువారు తీర్మానించబడెన
న్ని అడుగుకొంటున్నాడు- ప్రతి
వాది ఆయినటువంటి వాదికి దత్తుభా
లు నేడు యీదావావాదోపవాదము.
అతనిస్వాధీనము లోకి పుచ్చుకొని దిలఅ
న్ని నారాయణ దాఖలు చేశ్ను. దా
వాను గురించి మరియున్ను చెప్పవల
శినది వేదన్ని మరియు ప్రతివాది చెప్పి
నాడు- రెండో ప్రతివాది యీదా
వాదోపవాదములను తానే భరిత్తి పరచు
కొనుటకు శినది అన్నింగా హుద్దిసూచించిన
ది విధానాలను ఆమోదించును

దాటుతోన దత్తు తండ్రి సదరు పొలము
ను తన స్వాధీనము చేసినాడని నాతోన
స్వాధీనములో వుండే పొలము మేము పది
లిపెట్టి దమేము నాకే గోరాలను వేదనగ్గిర
చెప్పినాడు - యిది కింది కోర్టులలో
ప్రతివాదివద్దుముత్తైనది - నారాలు
గాలుండటకు నమోదానపడక యీ
కోర్టులో వ్యాజ్యెము దాఖలు
చేసినాడు
మేము యితని తరపున కోర్టునుపరి
శోధించి యింతలో ప్రతివాది యొక్క
స్వాధీనమును గురించిన పదుంబడి కన్న
దత్తున్న వాదివల్ల వొప్పుకోంబడని
ట్టు అగుపడుతున్నప్పటికి పంచాయి
తీవారి తీర్పు దత్తునుకా లుపరుస్తు
న్నది అయినను కింది కోర్టువారి తీ
ర్పును రద్దుపరచియిందాం పొలము

వాదివల్ల భుక్తపరచబడకోంబడవల
శినదిగాం తీర్పు చేసియుండవున్నది
౧౮౭౬ సంవత్సరం ఫిబ్రవరి
పదియారోతేది

ఔయల్. రామయ్య
సి. ఈ. జిల్లా

No. 94.

బళ్ళారి తాలూకాలో
చేరిన అండవనవిలు నా.సాఖ
కోడాలుపారసవల్లు గ్రామ
యీ దిగువ చేవ తాలూకు చేసిన
హం... తులము అయినవి
వేలు ౧౮౭౩ సంవత్సరం మా ౩తా
రీఖున చేసి...
వారి సొల్తుల్లో ప్రతివా
ది అంబ మల్ల వీరనేలవి వారిలు

నుగులరించుకొనవలశివాంగుపత్రాలవులల
నున్నదస్తావేజులనున్న పరిశో
ధించినంతట్లూబవాదుతేలవలు
గావాదిన్ని ఆతనితమ్ముడున్ను
కంబంగాత్రవలంలోనుంచిప్రతివా
దిప్పెలువలులోదెవతరాలుసాగు
బడిచేసుకున్నప్పట్టున్ను పంటలో
నాలుగోభాగమలుప్రతివాదికి
యిస్తూవున్నట్టున్ను అగుపడుతూ
న్నది పిర్యాదువాదిప్రతివాదిప్పె
లవులలోనివకెభాగమలులోత
నవశులవలనుసాలుబాకిగ
మేపిసాగుబడిపాలవులనకు
లుగాప్రత్తిపులవలుగాచేసి
నాడూ యిప్పటికల్లె దిగుఅ
స్వాస్థ్యసవలు ధాన్యవుప్పతెన్ని
సంవత్సరములువరకుసగాజరిగెను ఇ

వ్వడుప్రతివాదితనపాలవలులోకి
వాదిపశులవులనురానివృతకయుదిర
కుతనలకువమేవున్నదెల్లాంబని ప్రత్తి
పెలవలునకుతోరవాఅడుగులు
న్నాడుగునుకట్టువలువలులుప్రకార
ము జరగవలున్నది అన్నివాదులకు వి
రోధములుగాకుండదని తీర్పుచేసినాము

గ- సాంబయ్య చేవ్రాలు
గ- శేషయ్య చేవ్రాలు
తా- రామయ్య చేవ్రాలు
వ- వెంకటయ్య చేవ్రాలు
రా- సుబ్బయ్య చేవ్రాలు

No. 95.

గుంటూరుజిల్లా సివిల్ కోర్టు
శ్రీమాన్ నాల్ జడ్జిగారి సముఖం
నెం

గలదిగాను సబ్యురారు అప్పీలు నెంబరు:

అప్పీలువాది— అప్పీలుప్రతివాది

నాగన్న— నరసింహులు

గుంటూరు జిల్లాలో రెండవ పేరువారు
తాలూకానుండి గ్రామపాలుల శిస్తు
గులపట్టా భూములనిగలిగియున్న దావా
వాదితన భూమి కలుగుండి ప్రతివా
దిలాలుచేసి రెండు సంవత్సరముల
వున్నట్లున్న— ఆ భూములు పదిటులాం సరిగా
తాను ప్రతివాదిలు సుమారు వున్నట్లు
న్న: ఆయితే ఆ తరువాత అతనికి లనుతి
నవద్దనుంచి తనకు సంక్రమించిన తరువాత ప్రతి
తివాదికి పరదు యివ్వడములు చాలుల
తెలన్నట్టు న్యాయం చేయవలెను—
ప్రతివాదికోరం సబ్యురములుగా పంటలను
సమీపంతు వాదియును కట్టుకున్నట్లున్న—
అయితే సదరు పొలముల ప్రతివాది త

మన్న దిది— ఆయన పట్టు యిచ్చి యుప్ప
డల ప్రమాణములు అతని తరువాత
తీసుకొన్న పట్టు యిచ్చి అంది
నట్లు వాది ఆ తరువాత పంటలలో
భాగములు యివ్వడములేని నట్టు
చేసిన పట్టు యిచ్చి యుండి
ప్రతివాది ఆక్షేపించిన పట్టు యిచ్చి
ప్రతివాది చెప్పినాండు—

వాది ప్రతివాదికి పంటలలో భాగ
ము నియమ పూర్వముగా యిచ్చినది ఆ పట్టు
యునయిల దల ప్రతివాది తమ్ముడి మిం
ద వాదిదావా తేవలసినదని— ప్రతి
వును సమయుకేల వాదిగా తీర్మానం చేసినారు
శికొండ సంఖ్య మొదటి కోర్టు
తీర్పు) నిలుపుకొన బడదు వెలకున్నంతయు

బహుకాలముగా ఆ భూమి ప్రతివా
దికిన్ని ఆతనితమ్ముడికిన్ని సమష్టిగ వున్న
ట్టున్నట్టు యేమున్నది. ఇదిగాక ఆ దేశం
దిరిగా జరుగుతూ వుండవలసినది ఆ
నిన్నటేని యలడికలవాండ్లు తమవిండలవలు
లు ప్రతిక్రియగా బాధ్యత వహించుకొనవ
లసినది ఆనిన్ని వారికివిల్లు తీర్పు చేయబ
డ్డట్లు ఆ గ్రామకరణం తెలుపుతున్నది యీ తీర్పు
న్యాయమైనదిగానున్నందున తిరిగి కోర్
టు తీర్పు నే కాయం పరిమాణం వలె

౧౮౬౮ సంవత్సరం మేనెల ౩ తారీఖు

ఇట్లు, —

ఆర్. కృష్ణరావు —

No. 96.

రెవిన్యూవసూలీ ఛాయలో యీ దావాలు

రెడిసనపల్లి జిల్లా కోర్ట్ లో నరసయ్య వారి

టున్నది —

నెల్లూరు — సెం — గ్రాంలో వివాదనావా

యర్లం — తనపేరంటవున్న నిత్యపద్ధతి వలు

ఈ నెం వత్సరపు వసూలు ప్రతివాదివల్ల

తీసుకున్నాను వివాదము తనపుడు కొంత భాగాలుం

కొంగారి వాసులలో ప్రతివాది తేరసాం

ల పని చేయుచుండి ఆ పని లపటంలో ప్రతి

వాదిబసవప్ప మీద నెంబరు దావా

చేసినాడు —

ప్రతివాది తనసామ్ముకొనవలెనని

వాదిపేరు వాలు తేరసన్న ఆ పొలముపై

దిద తర్వాత వలసిన సంవత్సరంకు

న్నది ఆనిన్ని చెప్పినాడు — ఋజువు దస్తా

వేజు వాదివద్ద ఆ తడవ అప్పుచేసి

ని — తనయొక్క తనదత్తత పత్రం కలిగినవి

వాదిపేరున పట్టా మార్చుటకు పరిష్కా

రము చేసినప్పుడు దాన్ని వాదితనకు యిచ్చె

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]

No. 97.

[illegible]
[illegible]

[illegible] — [illegible] —

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] - 5. [illegible]
[illegible]

ద్దున్నారు - అయితే నేను తప్పనిసరిగా గిరవు పెట్టినారు. భూములు యున్నవంటే ఆ వాది సంతోషించి పెట్టినాండనన్ను ప్రతివాది చెప్పినాడు.

యిదివరకున్ను మిలాసొత్తుపడి యున్న వారికి యేమి హక్కు కలిగియున్నది దస్తావేజుల ప్రకారము నకలు తెలిసినది తండ్రిగారి యొక్క వారసులైన దస్తావేజులుగల వారికి రహితముగల దస్తావేజులు నకలు చేసినారు. తండ్రి కొంతకాలము వారి తరఫున తానులు పనులు - అందరూ తెలుసుకుని అప్పగించెను కొన్నిరోజుల తర్వాత యివ్వలేదని వ్రాసినట్లు తెలియజేసినారు.

గల్లాక్రింది సత్యనారాయణరావు గారి వ్రాత

No. 98.

చిత్తూరుజిల్లా డిస్ట్రిక్టు కోర్టు

మునసబు కోర్టులో జరిగిన సమయమందు నకలు చిత్తూరు తాలూకాలో చేరిన వేంకటగిరి రాజా పరస్పరములున్న సంపాదన లోనుంచి బహుమానము రులలో వుండె బాలయ్య మిరాందారీ బాకీ చేసిన కంట్రాక్టు -

మాంతాలో అయినా రాజా గారియొక్క వేంకటగిరి పూర్వం జమీందారీలవాయి. వల్ల వేంకటగిరి లాంటి కొన్ని భూములను సంపాదించి ఆయా గ్రామాలవారికి సత్రము వారికి కట్టిన జాగాలకు పయోగముగా యున్నటువంటి వసతిగా నుంచి వుండెను యిట్లా వుండగా ప్రతివాది బాపయ్య యనే మనుష్యుడు తన వాడ్రదేశములోనికి పోయి సత్రము వారికి పెద్దలసలహా నెరవేర్చిదానికి ఉపయోగపడే ఖాతాలు సమర్పించి వేగిర

లున్నవారిన్ని చెప్పి సదరహీ సత్రములనువిరా
యించినాడు అంత్యేటనాకు సంగతితెలిశి
గ్రామములనకున్ని యీండ్లావాశ సత్రముని
గురించి నీకు యేమి భాగ్యతమున్నది అనిన్ని
అందుకునీకు తెలిసేమలయునా వస్త్రవేజు
లున్నవా అనిన్ని కుంపిణీ అడిగితేలత
నునాకు సరియైనజవాబు చెప్పతేనా
మీందవారిం విన్నపించినదిగాకుండా అంత
ముకర్రరయినలోనా మిండడిరాన్నిటిల దాఖ
లుచేశినాడు - కామున్నిట్టి యీంసంగ
తినిచక్కగా విచారణచేశియీండ్లావా
సత్రములనుగురించిన సరియైనజవాం
దృతనాకు కాలనివున్నదినిపూర్తిగాతెలసు
కొనిశాస్తర్లుమలుగా తీరుపుచేశిప్రతిపాదిని శీఘ్రం
చేపోలేనని కోర్టువారినిమిక్కిలిప్రార్థిస్తున్నాను
౧౮౬౮ సంవత్సరం మార్చి ౨౮ తారీఖు-

సామినేని రాజన్న వ్రాలు-

No. 99.

బళ్లారిజిల్లా శెసిన్ కోర్టువారి
సముఖానకు —

సదరుజిల్లాలోచేరిన కాంట్లు మిట్ట
కాంపగస్తుదలయున అన్నార్శాస్త్రివ్రాసుకు
న్న అర్జీవిన్నపం —

నా గ్రామములు కందులమీండిమిం
ద్దఅగ్నిప్రవేశమైనది - అందువలనరపింథు
లుఆస్తులనువదిలిపెట్టుబడ్నిరాత్రి
సప్పాయలుగాదెలుయిబానున్నారు - అనే
కమాలున తమకులయీం సంగతితెలియ
చేసుకొన్నపుడు కియీంద సర్కారులచే
శీవారిపేరులుచెప్పి నప్పుటుకి-తాము యీ
సంగతినివిచారణచేశినాంకారు-యీందువ
లనయీపెద్దబుద్ధికారము యీం
పలుమారుచేయబడములకుఅనేకులకు
ప్రతాపహానులకలుగుతున్నది-యీలాగ్గు

జరుగుతూవున్న యిండ్లల జనులకు ఆచార్యకుసుముకే
లగేవేరము - యీమధురానగరకాంత్యవిటుల్లు అం
త్యవిటుసన్నపుండుదేనేరదిలు కాంచూర్లు
నాం అబ్బిలయూ పిప్రదిత్తా రాంచిన
దురన్నగర్విటు నుచ్చేవిలుటటుటాల
కుసహళ్ళనాలి బెడు యిబిలుటు సంగతి
లులు ందబుడ్డగాం విపత్ర్య బదిగించి వాం
త్రి చట్టుప్రకారం రంక్షికిం చెవలె నని ప్రార్థిసుత
న్నాను-

గుంటూరుసబుకోర్టు } ఆనరబుల్ జడ్జిగారు-
వర్ణాప్రజాశీము }

No. 100.

చిత్తూరుజిల్లాసివిల్కోర్టుజడ్జి
వారిసముఖానకు—
గుంటూరుసబుకోర్టు అర్జీలు నెంబరు ౧౨౮
వాది- ప్రతివాది-

కసబా ... రెడ్డి సదరు పేట ...
చేరిన సంతపేట ... శ్రీనివాసరావు ...
కృష్ణదైన రంగప్ప
శ్రీనివాస ... వద్ద వస్త్రాలు ... ఉన్న
లు ... తరిసాంటు ... లున్న ... ఇం ...
అతని అప్పు ... దరు ... రూపాయలు
మొత్తం ... యివ్వ ... నాకు
సుమారు ... ఉంచాడు అతని అప్పు
నలి ... అందువల్ల ... నను అతని
రోజుదు ... ప్రమాణ ... అలుల
ప్రతివాది సూరప్ప ... గట్టి
పట్టి ... గంటు ... లు అతని
దితవతిత్తు ... దివ్య ... నలుచి
నున్న ... దగ్గర ... ఉన్నాయి
చినప్పుడు తెల్పలేదు ... పంబ
తుల్లు ... పాలు ... నకు
నని ... దొర ... వారి ...

పోలీసులు నా తప్పు నాల్గవె
ప్పినాగడు తప్పులు వకసారి పరిష్కా
రము కాలేదు చెప్పి అయినప్పుడే వా
కు విధించబడ్డ శిక్ష బుద్ధిగా నిశ్చయమైనా
జాస్తిగా నా వల్లరాం వలెనని నడవ
సరిగాదు అని చెప్పుదును నేను అతని
తో చెప్పినా నను యిండ్లు అతడు
సంపత్తపడక పోలీసు సిబ్బంది వారి వల
లో నా విధించబడిన సంఘం కార్యక్రమం
లో విచారించి వినిపించినది వారిని
నాకు - నా స్థితి వారు నా తప్పులు
చక్కగా వినబడుటం చేసినప్పుడే వారి తప్పు
శ తీర్పు చేసినారు కాబట్టి యీ
సంగతి తెలుసుకొని వారిని నా
హక్కు తామి యుపకారము సుఖప
రచుకొని కొందరు అట్లు వారి తీర్పు
ను సవిస్తరముగా తెలియచేయుటచే

4

చదివి తెలిసిన తర్వాత నీ విద్యలు తీర్చుకొని సత్యమునకు
గురువుల సలహాలను విడిచి బాధలు పడకుండ శ్రద్ధగా చేయవలెను

ORIENTAL MANUSCRIPTS LIBRARY MADRAS
27 FEB 1929